ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, ఫిబ్రవరి 29, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 3 నంబరు 3

సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 8.

**FRIDAY, THE 29th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 3, NO.3**

**10 PHALGUN, 1929 SE**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### శుక్ర వారం, ఫిబ్రవరి 29, 2008
### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :

   విషయం: వాయిదా తీర్మానము అనుమతుల గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. ప్రకటన :

   విషయం: వైద్య విద్యా శాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి.

4. 2008 - 2009 సంవత్సరానికి బడ్జెట్ పై సాధారణ చర్చకుఆర్థిక శాఖమంత్రి ప్రత్యుత్తరం :

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**
**శుక్ర వారం తేది 29 ఫిబ్రవరి, 2008**
**నాలుగవ సమావేశపు 15 వ రోజు**
**( సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానం వహించారు.)**
**సభా కార్యమము**
**వాయిదా తీర్మానాల అనుమతుల గురించి**

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, 311 కింద కోస్టల్ కారిడార్ ప్రపోజల్సు సబ్మిట్ చేసాను దానిని త్వరలో చేస్తే బాగుంటుంది. అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇస్తే బాగుండదు , దానికి బదులు ఇక్కడే మెన్షన్ చేస్తే సరిపోతుంది కదాని అనుకున్నాము. అందుకే తమకు తెలియజేస్తున్నాము.

MR.CHAIRMAN: You should have told me in my chambers.

శ్రీ దాడి వీరభద్ర రావు: ఓకె . థాంక్యూ. అలాగేనండీ .

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, కల్లు గీత కార్మికుల సమస్యలు, గొర్రెలు మేకలు కాసే వారు, వృత్తి కారులకు సంబంధించి సమస్యలను గురించి చర్చించాలనే దాని మీద నేను ఒక వాయిదా తీర్మానం ఇచ్చాను అధ్యక్షా. దానికి చర్చకు అవకాశం ఇవ్వాలి వారు చాలా అన్యాయమైన బ్రతులు బ్రతుకుతున్నారు వారు. చాలా ఇబ్బందులలో ఉన్నారు. వారికి ప్రభుత్వం తగిన సహాయం చేయడం లేదు. తగిన నిధులు కేటాయించడం లేదు. ఆ విషయం చర్చించాలని నేను వాయిదా తీర్మానం ఇచ్చాను. ఆ చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను .

మిస్టర్ ఛైర్మన్: అడ్జోర్న్‌మెంట్ మోషన్‌కు కాదు కాని, I will allow under Rule 311.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, బడ్జెటులో కూడా దీనికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ఆ ఫెడరేషన్సుకు బోర్డులు మాత్రమే మిగిలాయి. చాలా లోపాలున్నాయి, అక్కడ వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

MR.CHAIRMAN: I have given you time. You come in a different form.

శ్రీ సిహెచ్ . సీతారాములు : లేదు సార్, అక్కడ చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గురించి చర్చించాలి.

MR.CHAIRMAN: I have disallowed your adjournment motion. I have allowed you to make your mention effectively when your turn comes.

శ్రీ సిహెచ్. సీతారాములు : నాకు వాకౌట్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN: I have already told you. తర్వాత నేను బయటకు పోతాను అంటే మరి ఎందుకు వచ్చినట్లు? నేను డిజలవ్ చేశాను. చేయకముందే చెప్పావు. డిజలవ్డ్ తర్వాత వాకౌట్ ఎక్కడ నుంచి వస్తుంది?

శ్రీ సిహెచ్. సీతారాములు : నిరశన తెలియజేస్తానండీ.

మిష్టర్ ఛైర్మన్: దేనికండీ నిరశన?

శ్రీ సిహెచ్. సీతారాములు : చర్చించడానికి అవకాశం ఇవ్వలేదు కాబట్టి .

మిష్టర్ ఛైర్మన్: నేను డిజలవ్ చెప్పక ముందే మీరు చెప్పారు. నేను తీసుకుందాము ఈ సబ్జెక్టును 311 కింద తీసుకుందామని చెప్పాను. ఏదో అకేషన్‌లో దీనిని రెయిజ్ చేద్దామన్నాను. లేదు ఇప్పుడే అన్నారు. ఇప్పుడే అంటే అడ్జోర్న్‌మెంట్ మోషన్ కింద వచ్చిన దానిని ఎలవ్ చేయను డిజలవ్ చేశాను అన్నాను. ఆ మాట అన్న తర్వాత మీరు వాకౌట్ అన్నారు. ఇక అర్థం చేసుకోండి.

శ్రీ సిహెచ్. సీతారాములు: అవకాశం రాకపోవడం మూలంగా అంటున్నాను.

(అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సీతారాములు గారూ ఒక్క నిమిషమండీ.

అధ్యక్షా, ఇప్పుడు వారు అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామన్నారు. మీరు దానిని పరిశీలిస్తాం వేరే రూపంలో రమ్మన్నారు. కాని వారు మీరు దానిని అనుమతించక పోయినందుకు వాకౌట్ చేసినట్లుగా కనపడుతున్నది. ప్రభుత్వం ఏదైనా స్టేట్‌మెంట్ ఇస్తే , అది వారికి తృప్తిగా లేకపోతే, లేదా ఇంకా ఏదైనా చేయలేదని అనుకుంటే అప్పుడు వాకౌట్ గాని, నిరశనగాని చేయడం ఫరవాలేదు గాని, మీరు రూలింగ్ ఇచ్చిన తర్వాత వాకౌట్ చేయడం అన్నది మంచి పద్ధతి కాదు.

మిష్టర్ ఛైర్మన్ : వెనుకటికి ఒక సామెత ఉంది. 'నెత్తి కొట్టడానికి ఏ రాయి అయితేనేమి' అని

శ్రీ పి. సుబ్బా రెడ్డి : అధ్యక్షా, తలకాయ పగలకొట్టడానికి ఏ రాయి అయితేనేమి ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మీ నిర్ణయానికి వారు వాకౌట్ చేస్తే అది కంటెమ్ట్ అవుతుంది అధ్యక్షా. అది మీరు చూడాలి.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు వాగ్రూప సమాధానాలు</u>

భావనపాడు రేవును నిర్వహణలోకి తెచ్చుట.

పశ్న నెం. 141 (1105)

శ్రీమతి రేవు రత్న కుమారి :

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడ రేవుల శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) చాలా కాలం నండి భావన పాడు ఓడ రేవు పని చేయని మాట వాస్తవమేనా?

ఆ) మత్స్యకారులకు లబ్ధిని చేకూర్చేందుకు ఓడ రేవును పునరుద్ధరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, ఎప్పటిలోగా ఓడ రేవును నిర్వహణలోకి తీసుకు రావడమవుతుంది?

ఈ) మత్స్యకారులకు షెడ్‌లను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌ. మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సహజ వాయువు శాఖ మంత్రి (శ్రీ ఎం . వెంకట రమణారావు )

అ . అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో భావన పాడు ఓడ రేవును అభివృద్ధి పరచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. భవిష్యత్తులో ఓడరేవు నిర్మించి దానికి ఏదైనా ప్రతిపాదన వస్తే, ఫిషింగ్ హార్బరు, ఓడరేవు నిర్మాణం రెండింటిని కలిపి ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది.

ఈ. లేదండీ.

శ్రీమతి రేవు రత్న కుమారి: అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు మన గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడినపుడు ఇటు నిజాంపట్నం, మచిలీపట్నం, కృష్ణపట్నం, భావన పాడు ఓడరేవులను అభివృద్ధి చేసే కార్యక్రమం చేపట్టినట్లుగా తెలియ చేశారు. ఈ భావనపాడు శ్రీకాకుళం జిల్లాలో ఉంది . కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం తీర ప్రాంతాలలో ఉండే మత్స్యకారులందరూ కూడా సముద్రంలో వేటకు వెళ్లాలంటే, ఒరిస్సా దాటి దిగువ తీరాల వరకూ వెళ్లి వేట చేస్తున్నారు. ఆ విధంగా వారు దిగువ ప్రాంతాలకు వెళ్లి వేట చేస్తున్నప్పుడు ప్రతికూల వాతావరణం యొక్క సిగ్నల్స్ అందినట్లైతే , సైక్లోన్ అని తెలిసినట్లైతే వారు దగ్గర ఉన్న తీరప్రాంతాలకు చేరాలని ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఆ విధంగా ఉన్న మత్స్యకారులను ఒరిస్సా వారు వారి తీర ప్రాంతానికి రానీయకపోవడం మూలంగా, అటు కాకినాడ, శ్రీకాకుళం, విశాఖపట్నం అన్ని ప్రాంతలకు చెందిన మత్స్యకారులు విశాఖ పట్నం తీర ప్రాంతానికి రావలసి వస్తున్నది. భావనపాడు రేవుప్రాంతం ఉండటం మూలంగా ఈ విధంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు అది దగ్గరలో ఉంది కబట్టి వారు ప్రాణనష్టం, ఆస్థినష్టం కాపాడుకునేందుకు అవకాశం ఉంది. వారు తొందరగా చేరడం మూలంగా డీజిల్ కంజమ్షన్ తగ్గుతుంది, సమయం కలిసి వస్తుంది. కాబట్టి ఆర్థికంగా కూడా బలపడుతున్నారు కాబట్టి ఈ భావన పాడు ఓడరేవును అభివృద్ధి చేయడం చాలా ఉపయోగకరయగా ఉంటుంది. దానిని దృష్టిలో

పెట్టుకుని ప్రభుత్వం త్వరగా ఈ భావన పాడు రేవును అభివృద్ధిపరచాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఆ భావనపాడు ఓడరేవు తీర ప్రాంత మత్స్యకారులంతా కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్నారు కాబట్టి , వారికి ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ , రేవు పనులు ప్రారంభించి అది పూర్తి చేసే లోపు, వారు వలలు దాచుకోవడానికి, సరుకు దాచుకోవడానికి, సామాను దాచుకోవడానికి కొంచెం షెల్టర్ కల్పించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మీ ద్వారా నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి. నారాయణ రావు : అధ్యక్షా, తీర ప్రాంతాలలో చాలా రేవులు అభివృద్ధి పరచాలన్న ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉన్నట్లుగా మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం.

ఉ.10.10

ఈ రేవుల అభివృద్ధి సందర్భంగా మత్స్యకారులు ఎవరైనా సహజంగా తాము వేటాడుకునే స్థలాలను కోల్పోతున్నారా? వారి జీవన బృతిని కోల్పోతున్నట్లు తెలుస్తుంది. దాని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? దీనికి సంబంధించే కాకినాడలో ఈ మధ్య పోర్టు బర్త్ ఎక్స్‌టెన్షన్ సందర్భంగా అక్కడ దాదాపు కాకినాడలో ఉన్న 34, 40 వేల మంది మత్స్య కార్మికులు జీవన బృతిని కోల్పోయినట్లు, దాని మీద వాళ్లు ఒక ఉద్యమం జరిపినట్లు, పత్రికలలో చూశాము.

సదరు విషయం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా రావడం. ముఖ్యమంత్రిగారు కలుగజేసుకొని, దీనిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తానని, సదురు మత్స్యకారులకు నిర్వాసితులకు హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మీరు ఎన్నాళ్ల లోపు అమలు జరుపుతారో దయచేసి సభముందు ఉరచవలసినదిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.వెంకటరమణారావుః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు రేవు రత్నకుమారి గారు అడిగినట్లు, ఈ భావనపాడు రేవు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి భావనపాడులో సరైనటువంటి సౌకర్యాలతోటి ఈ ఓడరేవు లేకపోవడం వలన. ఆ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారనే విషయం వాస్తవం.

కాకపోతే 1988లో, 1988కి ముందు అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆ ప్రాంతంలో ఒక సముచితమైన ఫిషింగ్ జట్టి నిర్మాణం చెపట్టాలని, ఆ నాడు రు.3 కోట్లతోటి ప్రభుత్వం మంజూరు తీసుకోవడం, పనుల నిర్మాణం చేపట్టడం జరిగింది. కాకపోతే అక్కడ ఉన్న ప్రధానమైన సమస్య కెనాల్ నుంచి ఆటుపోటుల వలన రాకపోకల వలన వచ్చేటువంటి డీసీ సీటింగ్ అనే ప్రధానమైన సమస్యను, సరిగా పరిగణనలోకి తీసుకోకుండా, ఆ రోజు కారణాలు పరిస్థితులు మనకైతే తెలియదు కాని, హడావుడిగా ఆ నిర్మాణం చేపట్టడం జరిగింది.

దాదాపు ఖర్చుపెట్టిన ప్రతి పైసా కూడా సముద్రములో పోసినట్లు అయ్యిందేగాని, దానివల్ల ఏవిధమైన ప్రయోజనం ఆ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు లభించలేదు. అక్కడ ఆ తీరప్రాంతంలో ఉన్న, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు ఉత్తరాంధ్రాలో ఉన్నటువంటి జిల్లాలలో అనుకోకుండా ప్రమాదవ

శాత్తు ఏదైనా సైక్లోన్స్ గాని, ప్రకృతి వైపరిత్యాలు గాని సంభవించినప్పుడు అందుబాటులో ఉండడానికి ఏకైక మార్గం భవనపాడు పోర్టు. లేనిపక్షంలో అటు ఒరిస్సా బోర్డర్‌లో ఉన్న సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ల వలసి వస్తుంది.

అది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉందనే ఆలోచనతోటి ఆ సమస్యను పరిష్కారం చేయడానికి, తరువాత ఆ పూడిక తీయడానికి ఏవిధమైన ప్రపోజల్ చేద్దామనే ఆలోచనతోటి రు.50 లక్షలతోటి ఒక చిన్న ప్రపోజల్ కూడా శాంక్షన్ చేసి, ఆ పూడిక తీసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాని ఒక పూడిక తీయడం మొదలు పెట్టిన 10, 15 రోజుల లోపలే, ఎంత మట్టైతే తీస్తున్నామో దానికి రెండితల మట్టివచ్చి మళ్లీ కెనాలంతా పూడిపోవడం, అది ఎంత ఖర్చు పెట్టినా ప్రయోజనం లేదనే ఆలోచనకి సంబంధిత ఇంజనీరింగ్ శాఖ వాళ్లు రావడం జరిగింది.

ఆ పరిస్థితులలో, దానికి మెరుగైన పరిస్థితులు కల్పించడానికి అక్కడున్న వాతావరణ పరిస్థితులు అనుకూలించడంలేదు కాబట్టి. దానిని ఫిషింగ్ ఆర్బర్ ప్లస్ మినీ పోర్టుగా డెవలప్‌చేయాలనే ఆలోచనతోటి ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం, హు ఆర్ అనే చెన్నై బేస్‌డ్ కంపెనీకి, ఈ భావనపాడు పోర్ట్‌ని ఫిషింగ్ ఆర్బర్ ప్లస్ పోర్ట్ యాక్టివిటీస్ సంబంధించి రెండు రకాలుగా అనుకూలంగా ఉండేదానికి ఫీజిబుల్ రిపోర్టును సబ్‌మిట్ చేయమని ఆ ప్రయివేటు కంపెనీ వారికి కన్సల్టెన్సీ ఇవ్వడం జరిగింది.

బహుశా వాళ్లు, మార్చి చివరివరకు వారు రిపోర్టు సబ్‌మిట్ చేస్తామన్నారు కాబట్టి. ఆ రిపోర్టు వచ్చినవెంటనే, అందులో ఉన్న పరిస్థితులన్నింటినీ ఒకసారి అధ్యయనం చేసి, సాధ్యాసాధ్యాలను చూసుకొని. ఫిషింగ్ ఆర్బర్ ప్లస్ పోర్టు నిర్మాణం రెండు కార్యక్రమాలు ఏకకాలంలో నిర్మాణం చేయడానికి ప్రభుత్వం తక్షణమే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుంది.

అలాగే, గౌరవ సభ్యురాలు రెండవ విషయంగా అక్కడ ఉన్న మత్స్యకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సంబంధించి, ఏవైనా కార్యక్రమాలు చేస్తున్నారా అని అడిగారు. ఈ రోజు వరకు అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదు. కాబట్టి, ఏదైనా ఆ పరిస్థితి వచ్చినప్పుడు తప్పనిసరిగా వారికి ఆల్టర్‌నేటీవ్‌గా ఏదోవకటి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు నారాయణరావుగారు అడిగినట్లు, కాకినాడ పోర్ట్‌కి సంబంధించి పోర్ట్ బెల్ట్ నిర్మాణం చేపట్టే దానిలో కొంతమంది మత్స్యకారులు దాదాపు 30 వేల మంది ఎఫెక్ట్ అవుతున్నారని తెలియజేశారు. బహుశా మాకు తెలిసి అంతమంది మత్స్యకారులు ఎఫెక్ట్ అవడం అనే పరిస్థితి అక్కడ లేదు. కాకపోతే పోర్ట్ బెల్ట్ ఎక్సెండ్ చేయడం వల్ల, ఆ ప్రాంతంలో వేటాడుకోవడానికి కొన్ని ఇబ్బందులున్నాయనే విషయం మా నోటీసుకు వచ్చింది. కాబట్టి, ఆ సమస్య ఏదైనా ఉంటే తప్పనిసరిగా సంబంధిత అధికారులతోగానివ్వండి, అక్కడ ఉన్న పోర్ట్ నిర్మాణం చేస్తున్నటువంటి ప్రయివేటు పోర్ట్ మేనేజ్‌మెంట్‌తో కానివ్వండి, మాట్లాడి పరిష్కారం చేయడానికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యలకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావుః అధ్యక్షా, ఆ సమస్య ఆల్‌రెడీ ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది. వారంతా ఒక మెమోరాండం ముఖ్యమంత్రిగారికి ఇచ్చారు. మీకు అన్యాయం జరిగింది, దీనిని పరిష్కరిస్తానని కూడా ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఆ హామీ అమలు పరిస్థితి ఏమిటీ అని అడుగుతున్నాను.

శ్రీ యం.వెంకటరమణారావుః అధ్యక్షా, హామీ ఇచ్చిన తరువాత దానికి సంబంధించి పోర్ట్ మేనేజ్‌మెంట్‌తోటి మేము మాట్లాడడం జరిగింది. కాని ఎవరైతే అక్కడ నిర్వాసితులు ఉన్నారో, వారు కోరుతున్నంత తీవ్రమైన పరిస్థితులు అక్కడ లేవని అంటున్నారు కాని, ఏదైనప్పటికీ మరో పర్యాయం దానికి సంబంధించి అక్కడున్నటువంటి సమస్యను పరిష్కారం చేయడానికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**ఉగ్రవాద కార్యకలాపాల క్రింద మైనారిటీ వర్గాలకు చెందిన యువత అక్రమ అరెస్టులు**

ప్రశ్న నెం. 142 (1006)

సర్వ శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచిమ్ రెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) తీవ్ర వాదులకు మద్దతునిస్తున్నారన్న సాకుతో అమాయకులైన ముస్లిమ్ యువకులను అక్రమంగా అరెస్టు చేస్తూ, వారిని కోర్టులో హాజరుపరచకుండా మానవ హక్కులకు విరుద్ధంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని ముస్లిమ్ మైనారిటీల కమీషను తమ నివేదికలో తెలియజేసిన విషయం వాస్తవమేనాః

ఆ) ఈ రకమైన చట్టవిరుద్ధమైన అరెస్టులు, చిత్రహింసలకు బాధ్యులైనట్టి పోలీసు అధికారుల పేర్లను మైనారిటీల కమీషను తమ నివేదికలో తెలియజేసిన విషయం కూడా వాస్తవమేనాః

ఇ) అయితే, అట్టి పోలీసు అధికారులపై తీసుకున్న చర్య ఏమిటిః

ఈ) మైనారిటీల కమీషను సమర్పించిన నివేదికను సభా సమక్షంలో ఉంచడం జరుగుతుందా?

హోంశాఖ మంత్రి (శ్రీ కె.జానారెడ్డి):

అ) పోలీసులు ముస్లిమ్ యువకులను వేధిస్తున్నారన్న విషయం పై దర్యాప్తు జరిపి, నివేదిక సమర్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల కమీషను అడ్వకేటు కమీషనరును నియమించింది. అడ్వకేటు కమీషనరు, కమీషన్‌కు తాత్కాలిక నివేదికను సమర్పించింది. తమను అక్రమంగా అరెస్టు చేసి, హింసించారని వివిధ కేసులలో పోలీసులు అరెస్టు చేసిన కొంతమంది ముస్లిమ్ యువకులు ఆరోపించారని ఈ నివేదికలో తెలియజేశారు. అట్టి ఆరోపణలను విచారించవలసిందిగా హైదరాబాదు నగర అదనపు పోలీసు కమీషనరు హోదా కలిగిన ఒక అధికారిని ఆదేశించడమయింది. విచారణ చురుకుగా జరుగుతున్నది.

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల కమీషను ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఆరోపించినట్లుగా చట్టవిరుద్ధమైన అరెస్టులు, చిత్రహింసలకు బాధ్యులను చేస్తూ ఏ పోలీసు అధికారుల పేర్లనూ నిర్దష్టంగా పేర్కొనలేదు.

ఇ) విచారణ చురుకుగా జరుగుతున్నది.

ఈ) జాతీయ మైనారిటీల కమీషను కూడా ఈ విషయంలో విచారణ జరుపుతున్నది. నివేదిక అందిన తరువాత, సభా సమక్షంలో ఉంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, గత సంవత్సరం మే నెలలో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు జరిగింది. ఆ సందర్భంగా అరెస్ట్లు జరిగినాయి. అరెస్ట్లు జరిగిన తరువాత మళ్లీ వారిని వదిలి వేయడానికి కారణమేమిటి?

అలాగే, ఆగస్టు 25వ తారీకునాడు లుంబినీ పార్క్, గోకుల్ చార్ట్ వద్ద మళ్లీ బాంబు పేలుళ్లు జరిగినాయి, మారణకాండ జరిగింది. కాని జరిగింది ఆగస్టులో, దాని విచారణలో ఒక జాతికి సంబంధించిన యువకులను తీసుకువెళ్లి కాన్సంట్రేషన్ క్యాంప్‌లు, నాజీలు, నియంతలు గనుక ఎలా చేస్తారో అలా చేసి, నవంబర్‌లో కేసు పెట్టారు.

ఎంతమందిని అరెస్ట్ చేశారు? ఎంతమందిని కోర్టుకు హాజరు పరిచారు? అలానే అన్ని నెలల తరువాత ఎప్పుడో మే నెలలో జరిగిన ఘటనకి, తరువాత ఆగస్టులో జరిగిన ఘటనకు ఆరు నెలల తరువాత ఈ కేసులను తిరగదోడడం జరిగింది. ఈ కేసులు కూడా రాజద్రోహం అని పెట్టారా? లేకపోతే బాంబు పేలుడు కేసులని పెట్టారా? ఈ బాంబు పేలుడు కేసని రుజువైందా? రుజువు కాలేదా? ఇప్పుడు జైళ్లలో ఎంతమంది మ్రగ్గుతున్నారు? అనేది తమరి ద్వారా మంత్రిగారిని తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాసులుః అధ్యక్షా, పోలీసు వ్యవస్థలో ఏమైనా స్పెసిఫిక్ కంప్లైంట్స్ ఉంటే మనం యాక్షన్ తీసుకోవచ్చు. ఇక్కడ ఇంతవరకు హోంమినిస్టర్‌గారు చెప్పినంతవరకు There is no specific complaint against anybody. ఈ డేటా ఎలాంటిదంటే, we should not send any kind of signals that may demoralizie the police. Since I am hailing from the Home Department, I know the problems being faced by the police. Therefore, I request the Government that stringent and stern action should be taken against the persons involved in the illegal activities. But, let us not just simply come to a conclusion that the police have not acted properly.

ఉ.10.20

They have some out side enemies. ఇలాంటప్పుడు we should not send a signal that we are dermoralizing the police. ఇది పెద్దల సభ. If there are specific complaints let us take action against the Police. But simply saying that the police have not acted properly or they have done illegal arrest, will not serve the purpose. This anti national activities deserve very very strong measures.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ జానీ: అధ్యక్షా, ప్రజలల్లో ఒక అపవాదు వుంది. పోలీసులు excess చేస్తున్నారని. దానిని మంత్రిగారు గ్రహించి ఆ తరువాత విచారణ చేపట్టాలి. అందులో అమాయకులు వున్నారు. వారిని వదిలిపెట్టాలి. ఉగ్రవాదులని మైనారిటీ యువతను తీసుకెళ్లి బాధలు పెట్టడం బావ్యం కాదు. అది విచారణ జరుగుతున్నది. ఈ విషయం National Minorities Commission దాకా పోయింది కాబట్టి serious issue కావున ప్రభుత్వం గ్రహించాలి. కేసును seriousగా తీసుకుని విచారించి అమాయకులను వదిలిపెట్టండి. పోలీసులు అరెస్టు చేసిన వారంత నేరస్థులు కారు. నేరస్థులు కాని వారినికూడా పోలీసులు విచారణ నిమిత్తం అరెస్టులు చేస్తుంటారు అప్పుడప్పుడు. తమరు విచారణ చేయించి అమాయకులైన మైనారిటీ యువతకు న్యాయం చేయండి.

శ్రీ పొచ్చింరెడ్డి సుబ్బా రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మొదటి దాంట్లో విచారణ చురుకుగా జరుగుతున్నది అన్నారు. రెండవ దాంట్లో ప్రాథమికంగా సమర్పించిన నివేదిక ఆధారంగా ఎవ్వరి పోలీసు అధికారుల పేర్లు లేవన్నారు. మూడవ దాంట్లో మళ్లీ విచారణ చురుకుగా జరుగుతున్నది. నాలుగవది జాతీయ మైనారిటి కమిటి కూడా విచారణ జరుపుతున్నది. ఎప్పటిలోపల విచారణను పూర్తి చేస్తారు. ఈ విధంగా అమాయకులలో నాకు తెలిసినంతవరకు పోలీసు అధికారులకు చాలా మంది వాళ్లు కావలనే third degreeని ప్రయోగిస్తేనే కొంత మంది నేరస్థులు బయటపడతారన్న ఉద్దేశంచేత అరెస్టు చేస్తున్నట్లు మా దగ్గర వున్నటువంటి సమాచారం. ఇది వాస్తవమా? అమాయకులను ఈ విధంగా అరెస్టు చేసి తీసుకుపోయి third degree ఉపయోగించి, అసలైన నేరస్థులను ఎవరినో పట్టుకోవడానికి చేయడమన్నది, న్యాయమా, చట్టబద్ధమా? ఈ విధమైనటువంటి పద్ధతి మంచిది కాదు. ఎంతలోపల మరి ఈ చర్యల మీద చర్య చేపడతారు? ఈ అమాయకులు ఎంత మందిని వదిలివేశారు? ఇప్పుడు, ఈ మధ్య కాలంలో అమాయకులను పట్టుకొని అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసి వదిలి వేసినటువంటి పోలీసు అధికారులు ఎవరెవరు, వాళ్ల మీ ద ఎలాంటి చర్యలు చేపట్టినారో మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు: సార్, ఈ విషయమ్మై మైనారిటీ కమీషన్ కూడా విచారణ జరిపించి వారు ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్టుగా ప్రభుత్వం అంగీకరించింది. అందులో ఆ కమీషను రిపోర్టులో చాలా దారుణంగా third degree ఉపయోగించి వీరు అమాయకులైనటువంటి వారిని చాలా harass చేస్తున్నట్లుగా, చాలా స్పష్టంగా వారు ఆరోపణలు చేసి వున్నారు. అది రిపోర్టులో వుంది. ఇటువంటి రిపోర్ట్సను సభలో కూడా సమర్పించివున్నట్లయితే, సభకు గూడా ఆ విషయములో కొంత knowledge వుండే అవకాశం కూడా కల్గివుండేది. అటువంటి excess గా behave చేసినటువంటి పోలీసు అధికారులపై చర్య తీసుకుంటారా, ఇప్పటి వరకు ఏ విధమైన చర్య ఇంతవరకు తీసుకున్నారు. భవిష్యత్తులో ఏ విధమైనటువంటి చర్య తీసుకుంటారు, అంతేగాకుండా అమాయకులైనటువంటి వారిమీద ఇటువంటి excess behavior చేయకుండా ఏ విధమైనటువంటి precautions చేపడతారు?

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఉగ్రవాదులు ఈ మధ్యన చెలరేగిపోతున్నారు. ముఖ్యంగా అమాయకులు చనిపోతున్నారు. ఇప్పుడు చురుకుగా ధర్యాప్తు జరుగుతుందని మంత్రి వర్యులు చె ప్పారు. ఈ సం ఘటనలు జరుగకుండ పసిగట్టడానికి నిఘా విభాగం ఏవిధంగా పనిచేస్తుంది. అదే

విధంగా ఈ ఉగ్రవాదం నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక special forceగా పెట్టి పనిచేయించడానికి ఆలోచన ఏమైనా వుందా అని చెప్పి మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆ పోలీసు ఫోర్స్‌స్ డీమారలైజ్ కాకపోవడమనేది ఎంత ముఖ్యమో, ప్రజలు కూడా డీమారలైజ్ కాకపోవడం కూడా అంతే ముఖ్యం . ఇవాళ old cityలో ముస్లిమ్ యూత్‌లో ఒక sense of insecurity, అభద్రతాబావం వుంది. ఈ అభద్రతాబావాన్ని తొలగించడానికి ప్రభుత్వం ఏమైనా నిర్థిష్టమైన చర్యలు తీసుకుంటుందా. ఎందుకంటే ఈ అభద్రతాబావాన్నే తీవ్రవాద శక్తులు ఉపయోగించుకుంటాయి. ఆ రకంగా తీవ్రవాద శక్తుల యొక్క కార్యకలాపాలు హైదరాబాదులో పెరుగకుండా వుండాలి. హైదరాబాదులో వాళ్లకు pockets of influence వుండకుండా వుండాలంటే ముస్లీం కమ్యూనిటీ మొత్తాన్ని తీవ్రవాదులుగా చూసేటువంటి ఆలోచన సమాజంలో రాకూడదు. ఈ sense of insecurityని తొలగించేందుకు ప్రభుత్వం నిర్థిష్టంగా ఏమి చర్యలు తీసుకుంటుంది?

MR. CHAIRMAN: Last supplementary by Mr. B.Changal Rayudu,

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్ రాయుడు: అధ్యక్షా, ఈ మన వ్యవస్థలో, Health Inspector, Revenue Inspector, Police Inspector, ముగ్గురు వున్నారు. చాలా ముఖ్యం . Health Inspector చాల తగ్గిపోయి, రెవిన్యూ ఇన్స్‌పెక్టరు వుండేవారు, రెవిన్యూ ఇన్స్‌పెక్టరు కూడా తగ్గిపోయి సబ్ ఇన్స్‌పెక్టరు వచ్చాడు రంగంలోకి. ఇప్పుడు ఈ సబ్ ఇన్స్‌పెక్టరు దెబ్బకు ఈ ఇద్దరు ఇన్స్‌పెక్టర్లు దెబ్బతినిపోయినారు. అంటే ఇక్కడ పోలీసు excess గురించి మాట్లాడాల్సిన అవసరం అయినప్పటికి కూడా దేశ భద్రత కోసం, ఈ దేశంలో పుట్టి, ఈ దేశంలో పెరిగి, ఈ దేశ భద్రతను కాపాడవల్సిన బాధ్యత మన అందరిమీద వున్నప్పుడు, ఈ టెర్రరిస్టు యాక్ట్ మీదా కొరడా విసిరేటప్పుడు వారికి, పోలీసులకుపూర్తి సహకారం అందించాల్సిన బాధ్యత మనమీద వుంది.

ఉ.10.30

శ్రీ కె.జానారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు చాలా క్లుప్తంగా మొదటి పాయింట్ అమాయకులను నిర్బందించడం కానీ లేదా చిత్ర హింసలకు గురి చేయడం కానీ జరగదు. ఈ విషయంలో కూడా జరగలేదని స్పష్టం చేస్తున్నాను. అదే విధంగా ఒక కమ్యూనిటీ వారినే కేంద్రీకృతంగా, కేంద్ర బింధువుగా చేసుకున్నారన్న అంశం కూడా సరైంది కాదు, సత్య దూరం అయినటువంటిది . ఇది కేవలం ఎవరైతే టెర్రరిస్ట్స్ విషయాలలో కొంత అనుమానం ఉన్నదో లేక సంబంధాలు ఉన్నయో అనేటటువంటి అంశం మీద అనుమానిం కొంత మందిని అరెస్ట్ చేయడం, కొంత మందిని విచారణకు తీసుకోవడం, విచారణకు తీసుకున్నటువంటి సందర్బంలో ఆ కేసుకు సంబంధించి ఆధారాలు లేనప్పుడు వారినందరిని వదిలేయడం, కానీ ఆ విచారణ పరంపరలో వివిధ రకాలైన ఇతర కేసులకు సంబంధించినఆధారాలు లేక వారి నుంచి వచ్చిన కన్‌ఫెషన్స్ వీటిని ఆధారంగా కొన్ని కేసులు పెట్టడం జరిగింది . ఆ తర్వాత ప్రధానంగా దానికి ముందు భాగాన కేవలం ఒక కమ్యూనిటీనే అనేటటువంటి విషయం మీరు ప్రధానంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది . మన భారత దేశంలోఅందులో మన రాజ్యాంగం ప్రకారం లౌకిక ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నటువంటి అంతే కాదు వేల సంవత్సరాలుగా

భారత సంస్కృతి వివిధ భాషల వివిధ మతాల కులాలను ఆహ్వానించి కలిసుండి కొనసాగుతున్నటువంటి దేశంగా మనందరికీ తెలుసు . అందుచేత అటువంటి ప్రమేయమే ఉండదని చెప్పడానికి మీకు ఒక ఉదాహరణ ఇస్తున్నాను. ఇప్పుడు నక్సలైట్ కేసులు ఉన్నాయి. ఈ నక్సలైట్ కేసులలో వేలాది మంది హిందువులను జైళ్లలో పెట్టినారు, వందలాది మందిని అరెస్ట్ చేస్తున్నారు. వీళ్లందరూ హిందువులనేటటువంటి విధానం కొరకు చేస్తున్నారా? ఒకసారి గమనించండి. ఎందుకంటే అందులో ఒకటి శాతం కూడా ముస్లింలు లేరే అంటే ఈ విషయం ఏమిటంటే ఆ ప్రాంతాలలో ఎవరైతే నక్సలైట్ లు సంచరిస్తున్నటువంటి ప్రాంతాలలో భోజనాలు పెట్టినటువంటి వాళ్లు కానీ లేక వార్తలు అందించినటువంటి వాళ్లు కానీ లేక వాటిలో షెల్టరు ఇచ్చినటువంటి వాళ్లు కానీ లేక వాళ్లకు ఆకర్షణీయులై కొంత మంది చేరినటువంటి వాళ్లు కానీ ఆ ప్రాంతాల, సరిహద్దుల మరియు ఆ పరిస్థితుల ప్రభావంలో ఆ గ్రామాలలో వాళ్లే ఎక్కువ మంది ఉన్నారు . అందుచేత వాళ్లనే అరెస్ట్ చేయడం, వాళ్లనే ఇంటరాగేషన్ చేయడం, వాళ్లనే జైళ్లలో పెట్టడం జరిగింది .అందుచేత ఒకవేళ అదే ప్రమేయం ప్రభుత్వాలకు ఉన్నట్టుంటే అది ఒకటే కమ్యూనిటీని వేలాది మంది జైళ్లలో ఉన్నటువంటి సంఘటనని ఒకసారి ఇది విశ్లేషణకు కూడా గుర్తు చేసుకోమంటున్నాను . అంటే అటువంటి అపోహ కానీ, భ్రమ కానీ వద్దు. ఇది ఒక కమ్యూనిటీని చేస్తాననే అంశం సరైంది కాదు లేదు అమాయకులు కూడా లేరు అనేటటువంటిది గుర్తు చేస్తూ అందులో ఒకటి రెండు విషయాలను గుర్తు చేస్తున్నాం . ఇక్కడ ఉన్నటువంటి అనేక ఆధారాలు వాటిని ఇప్పుడు డిబేట్ చేయలేను. కానీ ముఖ్యంగా చేసినటువంటి విధానాన్ని మీరు ఒకసారి ఆలోచిస్తే మక్కా మసీద్ బాంబ్ బ్లాస్ట్ కేసులో 72 మంది అనుమానితుల్ని తీసుకువచ్చి ఏదైనా ఆధారాలు దొరుకుతాయేమోనని వాళ్లను విచారించాము . 72 మందిని మొత్తం వదిలి వేశాం . కేవలం తొమ్మిది మందిని మాత్రమే అరెస్ట్ చేశాం . ఆ తొమ్మిది మందిని కూడా బాంబ్ బ్లాస్ట్ కేసులో కాదు, ఇది ఆ పరంపరలో వివిధ రకాలైనటువంటి కేసుల్లో ఉన్నారు. అది ఏంటిదని మీరు తెలుసుకోదల్చుకుంటే ఒకాయన ఫాల్స్ డాక్యుమెంట్స్ పెట్టి పాస్‌పోర్టు పొందినాడు . ఒకరు నక్సలైట్లకి పాస్‌పోర్టును అందించడానికి ప్రయత్నం చేసినారు . ఇంకొకాయన టైర్రరిస్టుల సమాచారం ఆయన దగ్గర పుస్తకాలు, సామాగ్రి దొరికినటువంటి విషయం. ఇటువంటి విషయాలను ఆధారం చేసుకొని కేవలం తొమ్మిది మందిని మాత్రమే అరెస్టు చేసినాం . మొత్తం మందిని రిలీజ్ చేశాం . దాని తర్వాత లుంబినీ పార్కు, గోకుల్‌ఛాట్ దగ్గర జరిగినటువంటి వాటిలో సుమారు 58 మందిని అరెస్ట్ చేశాం, సస్పెక్ట్ చేసి తీసుకొచ్చాం, అరెస్ట్ చేయలేదు. అందులో సుమారు 42 మందిని వదిలేశాం . కేవలం 19 మంది పైన మాత్రమే కేసులు పెట్టాం . అంటే మొత్తం 19 + 7 = 26 మంది పైన మాత్రమే కేసులు పెట్టడం జరిగింది . ఆ తర్వాత అదే పరంపరలో విచారణ జరుపుతూ ఉంటే బంగ్లాదేశీయులు అక్కడక్కడ వాళ్ల అడ్రసులను పట్టుకుని అనుమానించడం జరిగింది . ఆ బంగ్లాదేశీయులు వాళ్లందరినీ కూడా వీళ్లు విదేశీయులు అనేటటువంటి ఉద్దేశ్యంతో 39 మందిని సస్‌పెక్ట్ చేసి తీసుకొచ్చాం . అందులో 10 మంది even బంగ్లాదేశీయులైనా కరెక్ట్ అడ్రస్‌తోని, పాస్‌పోర్టుతోని ఉన్నారు . వాళ్లను రిలీజ్ చేశాం . 29 మంది ఫాల్స్ పాస్‌పోర్టు మీద ఉన్నారని చెప్పి బంగ్లాదేశీయులను లాప్స్ చేశాం . ఇది యదార్థం . ఇక మొత్తంగా వివిధ రకాలైన కేసులలో బాంబు బ్లాస్టుకి సంబంధించి పట్టుకొచ్చినటువంటి వాళ్లలో ఇతర కేసుల్లో 26 మందిని అరెస్ట్ చేశాం . 26 మందిలో 13 మంది ఇప్పుడు రిలీజ్ అయినారు . ఇంకా 13 మంది మాత్రమే జైల్లో ఉన్నారు . ఆ విషయాన్ని కూడా అడిగారు . ఆ తర్వాత గౌరవ సభ్యులు మక్కా మసీద్‌లో బాంబ్ బ్లాస్ట్

జరిగినప్పుడు వచ్చేటటువంటి వారిపైన ఫైరింగ్ జరిపినారు అన్నారు అది అసత్యం . అటువంటి ఫైరింగ్ మసీద్‌లో జరుగలేదు.

جناب ابراہیم بن عبداللہ مسقطی: چیرمین صاحب! میں اس مقام پر موجود تھا۔ میں دیکھ رہا تھا کہ پولیس نہتے مسلمانوں پر فائرنگ کر رہی تھی۔ مجھے حقیقت بیان کرنے سے روکنے کے لئے بیٹھ جانے کے لئے کہا جارہا ہے۔ کیا یہ کوئی مناسب بات ہے؟

MR.CHAIRMAN:- Masquatiji please sit down.

శ్రీ కె.జానారెడ్డి: మీకు కొంచెం ఓపిక లేదు . నేను చెబుతున్నది ఏమిటంటే మసీద్‌లో నుంచి బయటికి వచ్చే వారిపైన ఫైరింగ్ జరుగలేదు అని చెబుతున్నాను .

جناب ابراہیم بن عبداللہ مسقطی: مکہ مسجد سے نماز پڑھ کر باہر نکلنے والوں پر بھی پولیس کی جانب سے فائرنگ کی گئی۔

శ్రీ కె.జానారెడ్డి: - మక్కా మసీద్‌లో బాంబ్ బ్లాస్ట్ జరిగిన తర్వాత మసీద్‌లో నుంచి వచ్చిన వారు కొంత మంది, బజారులోనుంచి వచ్చిన వారు కొంత మంది ఊరేగింపుగా ఆ పక్కన్నే కొంత దూరంలో ఉన్నటువంటి పెట్రోల్ బంక్ వైపున పోయినారు . ఆ పెట్రోల్ బంకు వైపున పోయి పెట్రోల్ బంక్ తగులబెట్టడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో, పక్కనే ఉన్న షాప్ తగులబడింది. పెట్రోల్ బంక్‌కి నిప్పంటించే ప్రమాదం ఉన్నది. అప్పుడు పోలీసు సరౌండు చేసినారు. పెట్రోలు బంకులోనే ఇద్దరు ముగ్గుర పోలీసులు ఉన్నారు . వెంటనే వార్తను అందుకున్న ఇతర పోలీసులు ముగ్గురు, నలుగురు వచ్చి వాళ్లను కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేసినారు, లాటీచార్జ్ చేసినారు అయినా కంట్రోల్ కాలేదు. ఇక విధి లేని పరిస్థితిలో అక్కడ ఫైరింగ్ జరిగింది కానీ మసీదులో కాదు, మసీదు ముందు కాదు. నేను కూడా వెంటనే మసీదుకు వెళ్లి చూశాను . ఏది ఏమైనప్పటికీ ఆఖరిగా ఈ నివేదిక ఏదైతే ఉన్నదో ఈ యొక్క అడ్వకేట్ కమీషనర్ కొన్ని అంశాలను సూచించారు . పోలీస్ అఫీసర్స్ ఏదైనా ఎక్సెస్ చేస్తే ఎంక్వయిరీ చేయమన్నారు, యాక్షన్ తీసుకోమన్నారు. ఆ యాక్షన్ కొరకు నేను విచారణ ఆర్డర్ చేసినాను. విచారణ నివేదిక అందలేదు, అందుకని విచారణ చురుగ్గా జరుగుతుందని చెప్పినాను . ఆ తర్వాత ఈ లోపల జాతీయ కమీషన్ వారు కూడా ఎంక్వయిరీ చేస్తున్నారు. ఈ ఎంక్వయిరీ ఆ ఎంక్వయిరీ కూడా కంప్లీట్ అయిన తర్వాత ఆ రెండు కలిపి తగిన యాక్షన్ తీసుకుంటాం . ఫైనల్‌గా ఇందులో కమ్యూనిటీ అని గానీ, కులం అని గానీ, మతం అని గానీ లేదు.

భద్రత విషయం గురించి సభ్యులు అడిగారు. అప్పుడు పదిహేను రోజులలోనే పరిస్థితులను కంట్రోల్ చేయడంతోపాటు ప్రజలందరికీ అవగాహన కల్గించి ప్రజా సహకారంతోని పూర్తి శాంతి భద్రతలు కాపాడే విషయంలో గత ఆరు ఏడు మాసాల నుంచి ఉన్నటువంటి పరిస్థితి ప్రజలు గమనించాలి . దానికి సంకేతం లక్షలాది మంది నిన్న ఎగ్జిబిషన్ జరిగితే రోజుకు లక్ష మంది పాపులేషన్ ప్రదర్శనలో పాల్గొన్నా ఒక చిన్న సంఘటన జరుగలేదు . ఆ తర్వాత వారం పదిరోజులలోనే అబధ్రతా భావం పోగొట్టి ప్రజలందరికీ ఒక విశ్వాసాన్ని కల్గించింది ప్రభుత్వం, ఆ తర్వాత పోలీసు అని చెప్పి నేను గౌరవ సభ్యులకు చెబుతూఇది కేవలం పోలీసు పాత్ర ఒకటే కాదు, ప్రజల సహకారం మరియు ఇతర

పార్టీల సహకారం కూడా ఉంది . ఈ విధంగా మన మొత్తం శాంతి భద్రతలు కాపాడుకోవడంతోపాటు విదేశీ దుండగుల ఆగడాలను అరికట్టడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఆ ప్రయత్నంలో భాగంగా వివిధ రకాల వ్యూహం, ట్యాక్టిక్స్ ఉపయోగించేటటువంటి దాంట్లో కేవలం కమ్యూనిటీ అని గానీ లేక కులం అని గాని, కొంత మంది వ్యక్తులపైన గానీ కక్ష లేదు. ఇది కేవలం మన భారత జాతినందరినీ సమగ్రతగా ఉంచడానికి ప్రజాస్వామ్యం మన లౌకిక వాదం ముందుకు పోవడానికి, హైద్రాబాద్ ప్రశాంతంగా ఉండటానికి చేస్తున్నటువంటి చర్య మాత్రమేనని భావించి మీరందరు సహకరించవలసిందిగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను .

ఉ. 10.40

**మడకశిరలో పారిశ్రామిక ఆర్థిక మండలి**

ప్రశ్న నెం. 145 (1164)

శ్రీ జి. తిప్పేస్వామి

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. అనంతపూర్ జిల్లాలో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతమయిన మడకశిరలో స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

భారీ పరిశ్రమలు, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి ( డా.( శ్రీమతి) జె. గీతారెడ్డి ):

అ,ఆ ) అవునండీ. అనంతపూర్ జిల్లాలో పరిగి మండలంలోని 734.72 ఎకరాలలోను, మడకశిర మండలంలోని 304.45 ఎకరాలలోను – మొత్తం 1039.17 ఎకరాల విస్తీర్ణంలో మల్టీ సర్వీసుల కోసం స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను ఏర్పాటు చేసేందుకు, ముంబాయిలోని మెసర్స్ రసాయి ప్రాపర్టీస్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన బోర్డ్ ఆఫ్ అప్రూవల్స్, 4-2-2008 తేదీ గల తమ లేఖలో అధికారికంగా ఆమోదాన్ని తెలియజేసింది.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, అనంతపూర్ జిల్లా దేశంలోనే అత్యంత వెనకబడిన జిల్లా. సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారే అనం తపూర్ జిల్లా చాలా వెనకబడి ఉందని, ఇంకా చాలా చేయాల్సి ఉందని హౌసులో చెప్పడం జరిగింది అధ్యక్షా. అనంతపురం జిల్లాలో మడకసిర చాలా వెనకబడిన ప్రాంతం. ఈ ప్రాంతం నుంచి దాదాపు 15-20 వేల మంది బెంగళూరు, తూమ్కూరు, చెన్నయ్ వంటి ఇతర ప్రాంతాలకు వలసపోయిన మాట వాస్తవం. అదృష్టవశాత్తు బెంగళూరులో ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు రావడం జరిగింది. అది ఈ ప్రాంతానికి కేవలం 120-130 కిలోమీటర్ల దూరంలో మా త్రమే ఉంది. మరి మంత్రి గారు సమాధానం చెబుతూ రసాయి ప్రాపర్టీస్ ఇండస్ట్రీస్ వారు స్పెషల్ ఎకనా

మిక్ జోన్‌ను మడకసిర, పరిగి మండలాల్లో ఏర్పాటు చేస్తామంటున్నారు. అధ్యక్షా, మడకసిర మండ లంలో కోట్ల రూపాయల విలువ చేసే చింతపండు దొరుకుతుంది. అందువల్ల ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేయడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. దానిమ్మ తోటలు, బొప్పాయి తోటలు చాలా విరి విగా ఉన్నాయి. వాటి వల్ల పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. అదే విధంగా ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి, ప్రత్యేకమైన శ్రద్ధ ఇచ్చి, ప్రత్యేకమైన ఇన్సెంటివ్లు ప్రభుత్వం తరపున ఇచ్చి మడకసిర ప్రాంతంలో పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందా?

శ్రీ బి. కమలాకర్ రావు : అధ్యక్షా, కరీంనగర్ ఎస్ఇజడ్ గురించి ప్రపోజల్ ఇచ్చాను. అదే రోజు క్వశ్చన్ కూడా ఉంది. క్వశ్చన్ పూర్తి కాకుండానే అడ్జర్న్ అయింది. నా ప్రపోజల్ గురించి చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అనంతపురం మడకసిర గురించి. మీరు అడిగేది కరీంనగరు గురించి.

శ్రీమతి జె. గీతారెడ్డి : సార్. తిప్పేస్వామి గారి ఆవేదన మనం అర్థం చేసుకుంటాము. నిజంగానే అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా. సిఐఐ అనే సంస్థ ఉంది. Confederation of Indian Industries అని. ఆ సంస్థ ద్వారా ముఖ్యమంత్రి గారు సర్వే చేయించి, స్టడీ చేయించారు. దానిలో ఇది బ్యాక్‌వర్డు ఏరియా అని, ఇండస్ట్రీస్ తేవాలని తేలింది. వాళ్లు కూడా దీనిని డెవలప్ చేయా లని చెప్పడం జరిగింది. అదృష్టవశాత్తు బెంగళూరు ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు వీరికి దగ్గర్లో వచ్చింది. ఇవన్నీ వీరికి అట్రాక్టివ్‌గా తయారవుతున్నాయి. అందువల్ల మా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకి చెబుతు న్నాము, ఎస్ఇజడ్‌లు తెచ్చినా, ఎటువంటి ఇండస్ట్రీస్ పెట్టుకున్నా అనంతపూర్ వంటి ప్రాంతాన్ని ఎంక రేజ్ చేయాలని చెబుతున్నాం. అటువంటి బ్యాక్‌వర్డు ఏరియాలో పెద్దగా ఎస్ఇజడ్ ను రసాయి ప్రాప ర్టీస్ వారు పెట్టడం నిజంగా సంతోషించవలసిందే. మనం అభినందించుకోవలసిందే. చాలావరకు అక్కడ ఉపాధి కల్పన జరగబోతోంది. ఎస్ఇజడ్‌కి ఈ నెల 4 వ తేదీన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి అప్రూవల్ వచ్చింది. ఎస్ఇజడ్‌కి ప్రొసీజర్ ఎలా వుంటుందంటే, అప్రూవల్ వచ్చాక కొద్ది నెలల తర్వాత అన్నీ వెరిఫై చేసుకున్నాక నోటిఫికేషన్ వస్తుంది. ఆ నోటిఫికేషను వచ్చేకనే వారు కనస్ట్రక్షన్ యాక్టివిటీస్ తీసుకోగలుగుతారు. మన వద్ద ఏమనుకుంటారంటే, పుట్టగానే పెరిగి నడిచెయ్యాలను కుంటారు. కాని అక్కడ ప్రొసీజర్ ఉంటుంది. ఆ విధంగా..we are very serious about the whole thing. వీరు ఇంకొకటి ఏమన్నారంటే, తప్పకుండా ఈ బ్యాక్‌వర్డ్ రీజియన్‌ని డెవలప్ చేయాలి, ఎస్ఇజడ్ కాకుండా అని. అనంతపురాన్ని డెవలప్ చేయడానికి, మీకు తెలుసు, రెహజాస్ వారు పెద్ద గ్రోత్ సెంటర్ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎంప్లాయిమెంటు కూడా రావడం జరి గింది. మీరు చెప్పారు, అక్కడ చింతపండు ఉంటుందని. ఫ్రూట్స్ ఉంటాయి, వక్కలు ఉంటాయని. ముఖ్యమంత్రి గారు చాలా సీరియస్‌గా ఉన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ని సెపరేట్ డిపార్టు మెంటుగా పెట్టాలనుకుంటున్నాం. మినిస్టర్ ఫర్ మార్కెటింగ్‌కి అది అప్పజెప్పడం జరిగింది. మా వంతు కృషి కూడా మేము తప్పకుండా చేస్తాము. మీరు కూడా చెప్పండి, If any interested people are there, we are ready to respond positively. కమలాకర్ గారు అన్నారు, వారికి

మొన్న అవకాశం రాలేదు కరీంనగరు ఎస్ఇజడ్ గురించి అని. మడకసిరకి కరీంనగరుకు చాలా డిస్టెన్సు ఉంది. మొన్న అన్నాను వారితో, why dont you give a representation regarding SEZ అని. రెండు మూడు రోజుల క్రితమే ఇచ్చారు రిప్రజెంటేషన్. దానిని తప్పకుండా పరిశీలి స్తాము. గ్రనైట్స్ ఎస్ఇజడ్ కావాలని. గౌరవ సభ్యులు అడిగిన దానిపై గౌరవంగా జవాబు చెబుతు న్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : ఈ ప్రాంతంలో చేనేత కార్మికులు కూడా కొన్ని వేల మంది ఉన్నారు. ఆ విధంగా టెక్స్‌టైల్ పరంగా ఒక ఇండస్ట్రీ కూడా పెడితే బాగుంటుంది. ఆ విధంగా టెక్స్‌టైల్ ఇండస్ట్రీ రావ డానికి మంత్రి గారు కృషి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. గోపీనాథ్ : అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో చిత్తూరు నియోజకవర్గం చాలా బ్యాక్‌వర్డు ఏరియా. ఆల్‌రెడీ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ల్యాండ్ ఎక్వయిర్ చేసి, మళ్లీ తీసివేశారు అక్కడ నుంచి. వేరే ఎక్కడో పెట్టేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం చిత్తూరు నియోజకవర్గాన్ని ఏదైనా స్పెషల్ ఎకనామిక్ జోన్‌గా కన్సిడర్ చేస్తారా?

శ్రీమతి జె. గీతారెడ్డి : సెపరేట్ క్వశ్చన్ వేయమనండి అధ్యక్షా. వీరికి చెప్పేది, టెక్స్‌టైల్ గురించి ఇందాకా చెప్పాను. రెహెజాస్ టెక్స్‌టైల్ గురించి పెడుతున్నారు. అందులో డైరెక్టు ఎంప్లాయి మెంటు 50 వేలు. అందులో మహిళలు ఎక్కువ. So, we are in favour of it.

## బెలూమ్ గుహలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుట

ప్రశ్న నెం. 146 (1252)
శ్రీమతి మసాల పద్మజ:

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ, ఆర్కి యాలజీ, మ్యూజియంలు, అభిలేఖన మంత్రి దయచేసి ఈ క్రింది విషయం తెలిపెదరా:

అ. కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఆ. అయితే, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ, ఆర్కియాలజీ, మ్యూజిలయంలు, అభిలేఖన శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ) :

అ. అవునండీ. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, గుహల చుట్టు ప్రక్కల కాలిబాట, వెలుతురు, రెస్టారెంట్, కియోస్క్, పర్యాటక సౌకర్యాలు, వసతులతో పాటు బెలూం గ్రామంలోని భూగర్భ గుహలలో 2 కిలోమీటర్ల మేరకు ఇదివరకే అభివృద్ధి చేసింది.

ఇ. గుహలకు సమీపంలో పర్యాటకులకు అదనపు సౌకర్యాలు కూడ ఏర్పాటు చేయడం జరుగు తున్నది.

ఉ. 10.50

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, రాష్ట్రంలో విశాఖపట్టణంలోని బొర్రా గుహల తరువాత అంత ప్రాధాన్యం సంతరించుకొన్నవి ఈ బేలుం గుహలని తెలియజేస్తున్నాను. మంత్రి గారు చెప్పినట్లు, రెండు కి.మీ. లు ఏమీ డెవలప్‌చేయలేదు. జర్మనీ ఆర్కియాలజిస్ట్‌లు అక్కడ మూడున్నర కి.మీ. వరకు మ్యాప్ వేస్తే, ఒకటిన్నర కి.మీ.లు మత్రమే డెవలప్ చేశారు. ఈ డెవలప్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వచ్చాయి, మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చింది? ఈ గుహల చుట్టుప్రక్కల ప్రాంతాలైన బనగానపల్లి, కోయలకుంట లలో అమ్యూజ్‌మెంట్ పార్కులను, కళ్యాణ మండపాలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. అమ్యూజ్‌మెంట్ పార్కు, కళ్యాణమండపాలను నిర్మించడానికి ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? కర్నూలు నుండి బేలూం గుహలకు వెళ్లాలంటే బనగానపల్లి నుండి కోయలకుంట వరకు రోడ్డు చాలా దారుణంగా ఉంది. గుంటలు పడిపోయింది. ఆర్ అండ్ బి మంత్రి గారు సభలో లేరు. ఉండి ఉంటే బాగుండేది. మీ ద్వారా వారిని అడుగుతున్నాను. ఈ రోడ్డని రిపేర్ చేయించే ప్రతిపాదన ఉందా. కర్నూలు జిల్లాలో ఎ.పి. టూరిజం డెవలప్‌మెంట్ కారొపరేషన్ కి పది కోట్లు లాభాలు వచ్చాయి. దీంట్లో రెండు కోట్లు ఇన్‌కం ట్యాక్స్ కట్టారని తెలిసింది. దాదాపు 1200 మంది ఉద్యోగులు గత ఎనిమిది సంవత్సరాలుగా చాలా తక్కువ జీతానికి పనిచేస్తున్నారు. ఎలాగూ, ఈ టూరిజం కార్పోరేషన్ లాభాల్లో ఉంది కాబట్టి ఈ ఉద్యోగస్థులను పర్మనెంట్ చేసి వారి జీతాలను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా అని మీ ద్వారా అడుగు తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, బేలూం గుహల్లో రెండు కి.మీ.లు కాదు ఒకటిన్నర కి.మీ.లవరకే దీన్ని శుభ్రం చేసి పర్యాటకుల సందర్శనార్థం ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ సభ్యు రాలు చెప్పడం జరిగింది. . మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం రెండు కి.మీ.ల వరకు చేసినట్లు ఉంది. సభ్యురాలు చెప్పిన దానికి దీనికి ఒక అర కి.మీ. తేడా ఉంది. మాకు ఉన్న సమాచారంలో తప్పు అనేది జరగలేదు. ఉన్న ఇన్‌ఫర్మేషన్ కరెక్ట్. ఏదైనా తప్పు ఉంటే సరిచేయడానికి తప్పకుండా సభ్యు రాలి ద్వారా మిగతా వివరాలు తీసుకొని దానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. మన రాష్ట్రంలో రెండు చోట్ల ఇటువంటి గుహల ప్రాధాన్యత గుర్తించి, లైటింగ్ చేయడం, పర్యాటక ప్రాంతా లుగా గుర్తించడం జరిగింది. విశాఖపట్టణంలోని బొర్రా గుహలకు ఇప్పటికే కొంత వరకు ఏర్పాటు చేశాము. లైటింగ్ చేయడం, గుహలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు కావాల్సిన అవసరాలను తీర్చడానికి రెస్టారెంట్, టాయిలెట్ ఫెసిలిటీలు, డార్మెటరీలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే బేలూం గుహల దగ్గర కూడా ఈ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇంకా అభివృద్ధి చేయాలి. ఇక్కడ విజిటర్స్ కూర్చోడానికి కావాల్సిన సీట్‌అవుట్స్, సామాన్లు భద్రపరచుకొనే క్లోక్ రూమ్స్, విజిటర్ లాంజ్, వెహికిల్ పార్కింగ్, గుహల సందర్శనార్థం వచ్చే పిల్లలు కేవ్స్ చూడడమే కాకుండా మరి కొంత సమయం వెచ్చించడానికి కావాల్సిన చిల్డ్రన్ ప్లే ఏరియా తయారు చేయాలని, అక్కడున్న బుద్ధా స్ట్యాచూకి చెయిన్ ఫెన్సింగ్, అలాగే మల్టీ యుటిలిటీ షెడ్ నిర్మాణం చేయడానికి మాకు ఉన్న అంచ

నాల ప్రకారం, రూ.18 లక్షలు ఖర్చు అవుతాయని మా అధికారులు అంచనాకు రావడం జరిగింది. వాటిని మంజూరు చేయడం జరిగింది. పనులకు ఈ డబ్బు విడుదల చేయడం జరిగింది. గత వారం పది రోజుల నుండి పనులు ప్రారంభించడం జరిగిందన తెలియజేస్తున్నాను.

డెవలప్‌మెంట్‌కి సంబంధించి, దాదాపు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు రూపాయలు దీనికి ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా దీనిని మెయింటేన్ చేస్తున్నాము. రోడ్లు మిగతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయమై, ఆర్ అండ్ బి శాఖ అధికారులు మాట్లాడాల్సి ఉంది. తప్పకుండా ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు దృష్టికి తీసుకు వెళతాను. ముఖ్య మంత్రిగారు పెద్ద మేగా ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ, టూరిజం ప్రాజెక్టులు తీసుకురావాలని నూతన విధా నాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని పర్యాటక కేంద్రాలుగా రూపొందించడంలో ఇరి గేషన్ శాఖ, ఆర్ అండ్ బి. శాఖ, పర్యాటక శాఖ ఈ మూడింటిని కలిపి ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నాము. ఉద్యోగుల జీతాల గురించి సభ్యురాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో, దేశంలో కాంట్రాక్ట్ విధానం ఒకటి అమల్లో ఉంది. ఆ కాంట్రాక్ట్ విధానంలో టూరిజం కార్పొరే షన్‌లో చాలా మంది ఎంప్లాయిమెంట్‌లో ఉండడం వాస్తవం. పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఉన్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలా లేక ఉన్నా ఆనరోరియం కానీ వారి జీతాలు పెంచాలా అని ఇటీవల చర్చ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు సమీక్షలో ఎంప్లా యిస్‌కి సరైన విధానపరమైన జీతాలు ఇచ్చే విషయంలోఆలోచన చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఎంప్లాయిమెంట్ విషయంలో తప్పనిసరిగా అన్ని చర్యలుతీసుకొంటున్నాము. బేలూం గుహలకు ఒకలక్షా పది వేల మంది పర్యాటకులు రావడం జరిగిందని సభ్యురాలికి తెలియజేస్తు న్నాను. త్వరలోనే కర్నూలు జిల్లాకు పర్యటనకు వెళ్లినప్పుడు, ఈ బేలూం గుహలు వెళ్లే సందర్భంలో సోదరి సభ్యురాలికి కూడా తెలియజేసి,ఇప్పుడు చేసే అభివృదికి ఇంకేమైనా వారు తగు సూచనలు చేస్తే పర్యాటక రంగ అభివృద్ధి చేయడానికి అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు వివరంగా సమాధానం చెప్పారు. గుహల్లోకి వెళుతుంటే ఆక్సి జన్ తక్కువగా ఉందిట. దాని విషయం చెపుతారా?

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, రెండు కి.మీ.లే కేవ్స్ ఉన్నాయి. మీరు చెప్పిన విధంగా ఆక్సిజన్ తక్కువగా ఉంటే, తప్పకుండా అధికారులకు ఆదేశాలు ఇచ్చి, దానికి తగిన ఎక్స్‌ప ర్ట్స్‌ని పంపించి లోపల ఆక్సిజన్ ఉంచాల్సిన అవసరం ఉంటే, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ యొక్క ఒపీనియన్ తీసుకొని ఆక్సిజన్‌కి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN : Fix a programme and take the Minister over there, so that he will know the problems better.

శ్రీమతి మసాల పద్మజ: అక్కడ సమస్యలు ఉన్నాయి. నేను వెళ్లి చూసివచ్చాను. కాబట్టే, ఇక్కడ ప్రస్తావించాను. మంత్రి గారు పాజిటివ్‌గా స్పందించారు. సంతోషం. అక్కడ కళ్యాణ మండపం ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏమైనా ఉందా.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : ఈ బేలూం గుహలు పర్యాటక ప్రాంతాలుగా, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్న మాట వాస్తవం. అక్కడ కళ్యాణ మండపం కట్టాలన్న ప్రతిపాదన మా దగ్గర లేదు. ఒకవేళ అక్కడున్న పరిస్థితుల్లో దగ్గర దగ్గర గ్రామాలు, పట్టణాలు ఉంటే కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలి కానీ పర్యాటక ప్రాంతాలను కళ్యాణమండపాలుగా చేయడం పర్యాటక శాఖ కాన్సెప్ట్ కాదు.

Sri M.Manik Rao : Only one supplementary. Like Maharastra, in and around Ranga Reddy District and in Telangana area, tourists spots are there, which are to be developed.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ప్రశ్న ఏమి అడిగారు దీంట్లో.

శ్రీ ఎమ్. మానిక్‌రావు : కర్నూలు జిల్లా గురించి ఒక సజషన్ ఏమంటే....

(అంతరాయం)

కర్నూల్‌కి దామోదరం సంజీవయ్య గారి పేరుపెట్టండి. Does the Government entertain any proposal with regard to this? దామోదరం సంజీవయ్య గారి పేరు పెడతారా? అని అడుగుతున్నాను.

ఉ. 11.00

శ్రీ బి. రాధా కృష్ణయ్య : అధ్యక్షా, ఉద్యోగస్తుల విషయంలో మంత్రి గారు చెప్పారు. ఆల్‌రెడీ ఈ టూరిజం శాఖలో పని చేసే ఉద్యోగస్తులు మినిమం వేజెస్‌కంటే , గవర్నమెంటు ఎంప్లాయీస్ కంటే ఎక్కువ వేజెస్ కాంట్రాక్టర్సు వద్ద పని చేసే వారు పొందుతున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలన్న, అడిషినల్ కమిట్‌మెంట్ ఈ ప్రభుత్వానికి ఉండదు.

మిష్టర్ ఛైర్మన్ : ఇది బెలూన్ కేవ్స్‌కి సంబంధించింది. మీరు అన్నింటికీ ఉద్యోగస్తులు, లేబరు అంటారు. దటీజ్ నాట్ గుడ్.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, ప్రశ్నేమో బెలూన్ కేవ్‌లకు సంబంధించింది. కానీ వారు ఆ జిల్లానుంచి రంగా రెడ్డి జిల్లాకు పోయి మళ్లీ నెల్లూరు జిల్లాకు పోయారు. పెద్దలు మాణిక్ రావు గారు చెప్పిన దానికి గాని, దానికి ముందు జరిగినటువంటి ప్రశ్నకు కూడా నేను సమాధానం చెబుతాను. ఇప్పటికే ఈ బెలూన్ కేవ్స్‌లో తమరు సూచించిన ప్రకారం 8 పెద్ద ఏర్ సర్క్యులేటర్స్‌ను పెట్టడం జరిగింది. దాని వల్ల అక్కడ వెంటిలేషన్ బాగానే ఉందన్న సమాచారం ఇప్పుడే వచ్చింది. భవిష్యత్తులో అవసరమైన మేరకు దానిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటాము అధ్యక్షా.

అలాగే వికారాబాద్ రిసార్ట్స్ విషయం కూడా వారు అడిగారు. ఇప్పుడు ఇక్కడ ఉన్న ఈ అనంతగిరి రిసార్టుకు సంబంధించి చూస్తే, దాదాపు రూ. 6 కోట్లతో రిసార్టు చేయడానికి ఈ ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్సు కూడా ఆహ్వానించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులు మాణిక్య రావు గారికి తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు గురించి మా సహచర మంత్రులు, సోదరి శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారు చాలా సార్లు ముఖ్యమంత్రి గారితో చెప్పడం జరిగింది. వెంటనే దీనిని టేకప్ చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగిందని మంత్రి గారు సబితా ఇంద్రా రెడ్డి గారికి కూడా చెప్పడం జరిగింది.

అలాగే కర్నూలుకు సంబంధించి గౌరవ దామోదరం సంజీవయ్య గారి పేరు పెడతారా అని సభ్యులు అడిగారు అధ్యక్షా. పెద్దలు గౌరవనీయులు దామోదరం సంజీవయ్య గారి మీద మా అందరికీ చాలా గౌరవం ఉంది. అది ఉంది కాబట్టే ఈ రోజు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పవర్ ప్రాజెక్టుకు వారి పేరు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి గారు ఇటీవలే ప్రకటించడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భారత దేశంలో ఉన్న అతి పెద్ద 6 పవర్ ప్రాజెక్టులలో ఇది ఒక ప్రాజెక్టు అధ్యక్షా. దానికి గౌరవ పెద్దలు సంజీవయ్య గారి పేరిట "శ్రీ దామెదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్, క్రిష్ణ పట్టణం" అని ఏ.పి. జెన్‌కో నామకరణం ముఖ్యమంత్రి గారు చేయడం జరిగింది. దాదాపు 4 వేల మెగావాట్సు, రూ. 20 వేల కోట్లతో దీని నిర్మాణం చేసే ఆ ప్రాజెక్టుకు గౌరవనీయులు పెద్దలు దామోదరం సంజీవయ్య గారి పేరు పెట్టడం జరిగిందని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

అలాగే, పర్యాటక ప్రాంతాలకు ఇంతవరకూ ఎవరి పేరూ పెట్టడం జరగలేదు గాని, ఆయా ప్రాంతాలలో, కేంద్రాలలో, టూరిజం ప్రాంతాలలో హరితా రెస్టారెంట్సు , హరితా రిసార్ట్స్ అని రాష్ట్రప్రభుత్వం తరఫున హరిత అనే నామకరణం చేయడం మాత్రం జరిగింది. ఆ నామకరణంతో రాష్ట్రంలోని టూరిజం కేంద్రాలన్నింటిలో రిసార్ట్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జిల్లా వినియోగ ఫోరమ్‌లలో కేసులు

ప్రశ్న 147 (769)

శ్రీ కె.ఆర్.అమోస్:

గౌరవనీయులైన ఆహార , పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి,వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజెస్తారా?

అ) 2006, 2007 లో రాష్ట్రంలో పని చేస్తున్న జిల్లా వినియోగదారుల ఫోరాల సంఖ్య ఎంత?

ఆ) దాఖలైన వియోగదారుల కేసులెన్ని? ఎన్ని కేసులను పరిష్కరించడమయింది? ఎన్ని కేసులు పెండింగులో ఉన్నాయి?

ఇ) పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కేసులను పరిష్కరించడానికి సర్క్యూట్స్‌తో కూడిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌ. ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి(శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి) :

అ) మన రాష్ట్రంలో 29 జిల్లా ఫోరాలు పని చేస్తున్నాయి.

ఆ) 31-12-2007 వరకూ దాఖలైన 1,66,737 కేసులలో 1,66,565 కేసులను పరిష్కరించడమయింది. ఇంకనూ 5,172 కేసులను పరిష్కరించవలసి ఉంది.

ఇ) లేదండి.

శ్రీ కె.ఆర్. అమోస్ : అధ్యక్షా, వినియోగదారుల రైట్సు గురించి ఎక్కడెక్కడ ఫోరమ్సు పెట్టారు. అంటే జిల్లావైజ్ ఫోరమ్సు ఎన్ని పెట్టడం జరిగింది? వినియోగదారుల హక్కుల విషయంలో సరైన పద్ధతిలో ప్రజలకు అవగాహనా సదస్సులు కాని, కార్యక్రమాలు గానీ జిల్లా వారీగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. జిల్లా ఫోరమ్స్ అని మంత్రి గారు అన్నారు. అయితే, మండల లెవెల్‌లో , కింది లెవెల్‌లో కూడా ఈ విధమైన ఫోరమ్స్ పెట్టినట్లైతే ఫిర్యాదులు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఏర్పాటు చేయడం మూలంగా కింది లెవెల్‌లో కూడా వినియోగదారులు అక్కడకు రావడానికి అవకాశం ఉంటుంది. అసలు ఈ విధంగా కింది స్థాయిలో ఎన్ని అటువంటి వాలంటరీ ఆర్గనైజేషన్సు ఫంక్షన్ చేస్తున్నాయి? ఈ ఆర్గనైజేషనన్స్‌ను డిపార్ట్‌మెంటల్ ఎక్స్‌టెన్షన్ చేయకుండా వాలంటరీ పార్టిసిపేషన్ ద్వారా కన్స్యూమర్ రైట్స్ ఫోరమ్స్‌గా ఉన్నాయి. ఆ విధంగా ఫోరమ్స్ హెల్ప్‌ఫుల్‌గా ఉంటుందనే పద్ధతిలో పని చేస్తే బాగుంటుంది. కాని అలా కాకుండా నామమాత్రానికే సంవత్సరానికి ఒకసారి ఏదో ఫక్షన్ ఏర్పాటు చేసి, అంతటితో దానిని ఎండ్ చేస్తే బాగుండదు. మండల లెవెల్‌లో దానిని విస్తరింపజేసినట్లైతే బాగుంటుందన్నది నా సూచన.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి : అధ్యక్షా, భారత దేశంలో వినియోగ దారులను రక్షించడానికి నాటి ముఖ్యమంత్రి , మన రాష్ట్ర ముఖ్యమంత్రే కాకుండా, ఇతం రాష్ట్రాల ముఖ్య మంత్రులు, దేశంలో నలుమూలలో ఉన్నటువంటి వారు, ప్రధాని రాజీవ్‌గాంధీ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అలా వారి దృష్టికి తీసుకు వెళితే 1986 లో వినియోగదారుల రక్షణ చట్టం తీసుకు రావడం జరిగింది. గ్రామాలలో నివసించే రైతు, రైతు కూలీల గురించి మహాత్మా గాంధీ ఒక మాట చెప్పారు. వారు ఈ సమాజానికి రెండు కళ్లు. పగలు రేయి , ఎండా వానా వ్యత్యాసం లేకుండా ఈ భూమి నుంచి ఉత్పత్తి తీసుకు వచ్చి ఈ సమాజంలో ఉన్న ముఖ్యమంత్రులు అయినా, మంత్రులైనా, టాటా అయినా, బిర్లా అయినా , గాంధీ అయినా వారందరికీ ఇంత అన్నం పెడుతున్నటువంటి వాడు పేద రైతు. ఈ పేద రైతు, రైతు కూలీలు ఈ రోజు మోసపోతున్నారు. దగా చేయబడుతున్నారు. పురుగు మందులు, విత్తనాల విషయంలో మరీ మోసపోతున్నారు. పట్టణాలలో ఉన్నటువంటి రిక్షా కార్మికులు, చిన్న చిన్న కుటుంబాల వారికి రక్షణ కల్పించడం కోసం ఒక ప్రత్యేక చట్టం తీసుకు రావడం జరిగింది. ఈ రోజు జిల్లా సెషన్సు ప్రెసిడెంటును నియమిస్తూ పార్ట్ టైం జిల్లా ఫోరమ్సు ను 1987 లో ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా 1993 లో జిల్లా ఫోరమ్సును పూర్తి కాల జిల్లా ఫోరమ్సుగా మార్చడం జరిగింది. వినియోగదారుల సంఖ్య పెరిగిన కారణంగా 1990 లో 2 అదనపు జిల్లా ఫోరమ్సును

ఏర్పాటు చేయడం జరిగింది. అవి ఒకటి హైదరాబాదులో, మరొకటి కృష్ణా జిల్లా విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగింది. 2005 లో అదనంగా మరి 4 ఫోరమ్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఒకటి హైదరాబాదు –3 లో, చిత్తూరు జిల్లా, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి మరియు తిరుపతి మరియు విశాఖ పట్నం –2 లో ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో 29 జిల్లాలలో ఈ ఫోరమ్సు పని చేస్తున్నాయి. అంతేకాకుండా వినియోగదారుల క్లబ్సు ద్వారా ప్రజలను చైతన్యం చేయడం ద్వారా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా ఉన్న పద్ధతులలో వెళ్లడం మూలంగా గౌరవ ముఖ్యమంత్రి గారు దీని మీద పూర్తి క్షుణ్ణంగా పరిశీలన చేసి మరింత హెచ్చుగా విద్యార్థులను, విద్యార్థినులను చైతన్య పరచి చదువు లేని, విజ్ఞానం, పరిజ్ఞానం లేని పేద వర్గాల వారిని ఈ మోసం నుంచి బయటకు తేవాలని, చట్టాలు తెచ్చి వాటిని వారికి తెలియజేయాలని, అందించాలన సంకల్పించడం జరిగింది. ఈ రోజు 4,350 వినియోగదారుల ఫోరమ్సును ప్రభుత్వ పాఠశాలలు, క్లబ్‌లను కలిపి 23 జిల్లాలలో ఫోరమ్సును ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. అంతేకాకుండా రూ. 11 లక్షలు ఖర్చు పెట్టి యూత్ ద్వారా వినియోగదారుల చట్టాల గురించి అందరికీ ఈ అవగాహన కల్పించే ప్రక్రియ జరుగుతోందని కూడా తెలియజేస్తున్నాను.

అందుకే భారత దేశంలో ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలచింది. రాష్ట్రం మొత్తంలో 88 శాతం పూర్తి చేయడం జరిగింది. కనీసం జిల్లాలో 97 శాతం పూర్తి చేయడం జరిగింది. భారత దేశంలో మన ఆంధ్ర దేశం నెంబర్ వన్‌గా వచ్చింది.

ఇంకా గౌరవ సభ్యులు మాణిక్య రావు గారు , నాగేశ్వర రావు గారు, రామయ్య గారు, వారు ఇచ్చిన సూచనలు అన్నింటినీ వారి అనుభవాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము. ఆ విధంగా వారు చెప్పిన విధంగా న్యాయం చేసే ప్రక్రియ పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వం చేపట్టాలనే కృత నిశ్చయంతో ఉందని తెలియజేస్తున్నాను.

ఉ.11.10

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, 1,66,737 కేసులలో 1,66,565 కేసులు పరిష్కారమైనాయని వ్రాసారు. క్రింద మాత్రం 5,172 కేసులు పరిష్కరించవలసి వుంది అని ఉంది. అంటే ఆ లెక్కన 172 రావాలి, 5000 తేడా ఉంది. అంటే మంత్రిగారు చెప్పినవన్నీ ఈ రకంగా అబద్ధలు ఉన్నాయని మా ఉద్దేశం.

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డిః అధ్యక్షా, అబద్దాలు చెప్పడం మాకు అలవాటు లేదు. అందులో నాకు అసలు లేదు, అందరికీ తెలుసు అధ్యక్షా.

శ్రీ కె.ఆర్.ఆమోస్ః అధ్యక్షా, ఇక్కడ మన ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయి. వారికి నిజమైన అవగాహన మనము కలిగించాలి. వినియోగదారుల చట్టాల గురించి

కానివ్వండి. వినియోగదారులను రక్షించడానికి కానివ్వండి మనం చేయవలసి ఉంది కాబట్టి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా వీటినన్నింటినీ ఇంకా విస్తృతంగా వారికి తీసుకుపోతే బాగుంటుంది.

మిష్టర్ ఛైర్మన్: సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా ఏమైనా చేస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డి: అధ్యక్షా, తప్పకుండా దీనిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాం.

**విజయవాడలో ఇంజనీరింగ్ విధ్యార్థి హత్య**

ప్రశ్న నెం. 148 (1324)

సర్వ శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ పల్లె రఘునాథరెడ్డి, శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కాటి, శ్రీమతి మసాల పద్మజ, శ్రీ పొగాకు యాదగిరి:

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విద్యార్థినులపై హత్యలు, దాడులు, వేధింపుల వంటి కేసుల సంఖ్య బాగా పెరిగిన విషయం వాస్తవమేనా:

ఆ) అయితే, రాష్ట్రంలో గత 4 సంవత్సరాలలో రిజిష్టరు అయిన హత్య కేసుల సంఖ్య ఎంత:

ఇ) ఈ విషయంలో ఎన్ని కేసుల పై చర్య తీసుకోవడమయింది:

ఈ) విజయవాడ నిమ్రా ఇంజనీరింగు కళాశాల విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో దర్యాప్తు జరగవలసినంత వేగంగా జరగటం లేదన్న మాట వాస్తవమేనా:

ఉ) అయితే, అందుకుగల కారణాలు ఏమిటి: ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు (శ్రీ కె.జానారెడ్డి )

అ) అవునండి.

ఆ) గత 4 సంవత్సరాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రిజిష్టరు అయిన బాలిక విద్యార్థినులకు సంబంధించిన హత్య కేసులు మొత్తం 13 ఈ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| 2004 | 2005 | 2006 | 2007 |
|---|---|---|---|
| 4 | 2 | 5 | 2 |

ఇ) 2004 సంవత్సరం నుండి 2007 సంవత్సరం వరకు 13 కేసులు నమోదు కాగా. 3 కేసులలో శిక్ష విధించడమైనది మరియు 6 కేసులు కోర్టు విచారణలో ఉన్నవి. 2 కేసులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. ఒక్క కేసు మాత్రం అన్–డిటెక్ట్‌గా నిర్ణయించడం జరిగింది. ఆధారాలు దొరికితే తిరిగి రీ–ఓపెన్ చేయడానికి ప్రయత్నంలో ఉన్నాం.

ఈ) దర్యాప్తును తీవ్రంగా వేగవంతం చేయడానికి అన్ని కోణాలలో పరిశీలించడం కొనసాగించడం జరుగుతుంది.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. ఆచూకీ కోసం ఈ కేసు దర్యాప్తులో వుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి ముఖ్యంగా కాలేజస్‌లో, ఈవ్ టీజింగ్ కేసులు తరువాత ఫోర్స్‌డ్ లౌవ్ స్టోరీస్. అమ్మాయిలను నేను ప్రేమిస్తున్నానని చెప్పి, ఫోర్డ్స్‌గా తిరిగి ప్రేమించడం లేదని వారిమీద కక్ష సాధింపు చర్యలు చేయడం. హత్యకు పూనుకోవడం ఇటువంటి కేసులన్నీ చాలా రిపోర్ట్ అవుతున్నాయి. కొన్ని కళాశాలలో అయితే ప్రిన్సిపాల్సే అమ్మాయిలను వేదించే పరిస్థితి రావడం జరుగుతుంది. వీటన్నింటిలో మనకు కనిపించేది ఏమిటంటే, వారిలో పోలీసులకు మేము ఫిర్యాదు చేస్తున్నాం, ఫిర్యాదు చేసినప్పటికీ, వారు సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల, మేము ఈ రకంగా ఆత్మహత్యకు పూనుకుంటున్నామనో, లేకపోతే ఇంకోరకంగానో వాళ్ల స్టేట్‌మెంట్ ఇస్తున్నట్లు వస్తున్నాయి.

కాబట్టి, అటువంటి కేసులన్నింటిని కూడా మీరు ఎగ్జామిన్ చేసి వారు కంప్లైంట్ ఎప్పుడు ఇచ్చారు, పోలీసులు ఎందుకు యాక్షన్ తీసుకోలేదు, అలా తీసుకోకపోవడం వల్ల వాళ్ల ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులు లేదా హత్యకు దారి తీసే పరిస్థితులు ఎందుకు వస్తున్నాయి. అనేటువంటి దానిమీద దర్యాప్తు జరిపించి సంబంధిత పోలీసు అధికారులపైన చర్యతీసుకునేటువంటి యాక్షన్ మీరు తీసుకుంటారా?

రెండు, ఆయేషా హత్య కేసు ఏదైతే ఉందో, అది కూడా ఇటువంటిదే. అక్కడ ఫింగర్ ప్రింట్స్‌గాని, ఫుట్ ప్రింట్స్‌గాని ఏమాత్రం కూడా కనబడలేదని ఏ.సి.బి స్టేట్‌మెంట్ ఇచ్చింది. అంటే ఫుట్ ప్రింట్స్ గాని సాక్ష్యంగాని లేకుండా చేసిన హాస్టల్ మేనేజ్‌మెంట్ మీద ఏవిధమైన కేసులు నమోదు చేశారు. ఆ ఏరియాను సీజ్ చేయకుండా ఉన్నటువంటి పోలీసులపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? తరువాత అక్కడ రెండు సెల్ ఫోన్స్, ఒక చెప్పుల జత ఉన్నట్లు రిపోర్టు అయ్యింది. అవి తరువాత కనబడడం లేదు.

తరువాత మేన మామ చేతి వ్రాత ఉందని, దానిని మేము సస్పెక్ట్ చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ మేన మామ అసలు లేనేలేడు చనిపోయాడని వాళ్లు చెపుతున్నారు. దాని విషయమై క్లారిఫికేషన్ ఇంతవరకూ రాలేదు. నిజంగా మేనమామ ఉన్నాడా? ఒకవేళ చనిపోయినట్లయితే ఆ రకంగా మేనమామదే చేతి వ్రాత అనే అనుమానం ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది. ఆ విధంగా మీకు అనుమానాలు క్రియేట్ చేసిన పోలీసు అధికారులపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారో తెలియపరచాలి.

తరువాత, లై డిటెక్టర్ పరీక్షలలో మంత్రిగారి మనవడు తప్పుడు సమాచారం ఇస్తున్నట్లుగా పనిగ్రాం టెస్ట్‌లో తేలినట్లుగా పేపర్లో రిపోర్ట్ అయ్యింది. ఆ విధంగా తప్పుడు సమాచారం ఇస్తునట్లుగా ఆ టెస్ట్‌లో వచ్చింది కాబట్టి. అది నిజమైనట్లయితే, నిజమో, అబద్దమో, అది నిజమైనట్లయితే తిరిగి వారిని పర్టికులర్ టెస్ట్‌కి తిరిగి పంపిచే చర్యలు తీసుకుంటారా? అన్నిటికీమించి చివరిగా ఇది పోలీసు దర్యాప్తు చేస్తుందా? సి.బి.ఐ దర్యాప్తు చేస్తుందా? సి.బి.ఐకి మీరు ఇచ్చేశామన్నారు. పోలీసులు వదిలేశారు, సి.బి.ఐ వాళ్లు టెకప్ చేయడం లేదు. యట్ లీస్ట్ సి.బి.ఐ టేకప్ చేసిందా లేదా అన్నది ప్రక్కన పెడితే. అంతవరకు ఒక స్పెషల్ టీంని హైదరాబాద్ నుంచి

సీనియర్ ఆఫీసర్స్‌ని పంపించి, ఆ యాంబిక్వీటీని తొలగించడానికి సీరియస్‌గా దీనిని ట్రై చేసే అవకాశం ఏమైనా ఉందా?

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ఇటువంటి సంఘటనలు జరిగిన వెంటనే కేసులు రిజిష్టర్ చేయడంలో, ఎక్కడ పోలీసుల జాప్యం లేదు. అటువంటి జాప్యం ఎక్కడైనా ఉన్నట్లుగా కనుగొంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటున్నాం. అదేవిధంగా ఈ మహిళలపైన, విద్యార్థునులపైన జరుగుతున్న అత్యాచారాల విషయంలో, ప్రభుత్వం చాలా తీవ్రంగా భావించి, ఈ కేసులు పరిశోధించి, వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ కేసు విషయంలో, గౌరవ సభ్యులు అడిగినట్లుగా వారి మేన మామ అనేటువంటిది అనేది కాదు. ఒక ఆయన వాళ్ల బంధువులతో సంబంధం ఉన్న వ్యక్తి వరుసకు మేనమామ అవుతాడని. ఆయన హ్యాండ్ రైటింగ్‌తో పోలి వుందని చెప్పి సమాచారం వచ్చింది అన్నారు. ఆ సమాచారం మాత్రమే ఉటంకించినారు. దానిపైన కూడా విచారణ జరిపినారు. ఆ అనుమానితుడిని కూడా తీసుకురావడం, ఆ తరువాత డి.ఎన్.ఎ పరీక్షచేయడం, హ్యాండ్ రైటింగ్ పరీక్షచేయడం, ఆ తరువాత ఆధారాలు సరిగా లేవని వదిలివేయడం జరిగింది.

అదేవిధంగా గౌరవసభ్యులు చెప్పినట్లుగా మీరు ఎవరైతే పొలిటికల్ సంబంధం ఉన్న వాళ్ల బంధువులు ఉన్నారన్నారో ఇక ఒపెన్‌గానే మీరు ఎప్పుడైతే ఆరోపిస్తున్న కోనేరు రంగారావుగారి మనవుడు ఉన్నాడని చెప్పిన విషయాన్ని. చాలా తీవ్రంగా భావించి. వాస్తవ, అవాస్తవాలను తెలుసుకోవడానికి అందరితోబాటు అన్నీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. అతనికి కూడా హ్యాండ్ రైటింగ్ టెస్ట్, లై-డిటెక్టర్ టెస్ట్, డి.ఎన్.ఎ పరీక్ష అన్ని చేయడం జరిగింది. ఇంటరాగేషన్ కూడా చేయడం జరిగింది. ఈ విధంగా సుమారు ఈ కేసులో 500 మంది సస్పెక్ట్స్‌లో 44 మంది హ్యాండ్ రైటింగ్ పరీక్షలకోసం పంపినాము. 30 మంది డి.ఎన్.ఏ పరీక్షలు తీసుకున్నారు. 27 మందికి లై-డిటెక్టర్ కూడా చేసినారు.

వీటి పైన ప్రత్యేకంగా, ఈ కేసు విషయంలో ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా, చాలా సవాలుగా తీసుకొని కృషి చేయాలని ప్రయత్నం చేస్తోంది. దురదృష్టవశాత్తు, ఈ కేసు చాలా మిస్టరీగా తయారయ్యింది. ఇటువంటి కేసులు గతములో రాష్ట్రంలో రెండు, మూడు కేసులను కొంత ఆలస్యంగానైనా, వెలికి తీయడం జరిగింది. ఈ ఆలస్యం కొరకు మేము మీ అందరితోబాటు ఆవేదనచెందడమేకాదు, మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, మీకు తెలియజేస్తున్నాను. ఇందుకొరకు కేసు ఎవరు దర్యాప్తు చేస్తున్నారనే విషయం. ఈ కేసువిషయంలో ఇప్పటివరకు పోలీసు కమీషనర్ విజయవాడగారి ఆధ్వర్యంలోనే కేసు దర్యాప్తు జరుగుతూఉన్నది.

ఆ తరువాత వారికి అసిస్ట్‌గా సి.ఐ.డి నుంచి ఉన్న ఎక్స్‌పర్ట్స్ కొంత సూపర్‌వైజింగ్ చేయడం, సలహాలు, సూచనలు ఇవ్వడానికి, అప్పుడప్పుడు వారితో కలిసి అసోసియేట్ అవుతున్న విషయం మీకు తెలియపరుస్తూ. ఈ క్రమంలోనే అనేకమంది అపోహలు, అనుమానాలకు ఈ కేసుని వక్రీకరిస్తున్నామని లేక ఏదో దానిని ప్రక్కదారి పట్టిస్తున్నామని, అనేకం వ్యక్తం చేయడంతోబాటు కొంతమంది వ్యక్తులు, పార్టీలు ఇది ఇతర సంస్థలనుంచి ఇన్‌వెస్టిగేషన్ చేయాలని కూడా కోరినారు.

ప్రభుత్వం యొక్క పారదర్శకతను ఆ తరువాత వాస్తవాన్ని వెలికితీయాలనే మా యాంగ్జైటీకి సాంకేతంగా, సి.బి.ఐకి దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఆమోదించి, వారి ఆమోదం కొరకు పంపినాం. ఇంకా వారి ఆమోదం మాకు చేరలేదు. అయినప్పటికీ ఇప్పుడు కేసు ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. ఇందుకు ఎక్స్‌పర్టిజమ్ ఉన్న వాళ్లందరినీ ఇందులో ప్రతీ వారం రోజులకొకసారి రెవ్యూచేస్తూ దర్యాప్తు జరుపుతున్నాం. ఇందుకొరకు సుమారు 60 నుంచి 65 మంది పోలీసులు 6 టీములుగా ఏర్పడి అన్వేషణ కొనసాగిస్తుందని మీకు తెలియపరుస్తూ, ఆ తరువాత అక్కడ ఎటువంటి ఆనవాలు చెదరగొట్టడానికిగాని, లేకపోతే వెంటనే అక్కడ ఉన్న పోలీసులు ఆ మొత్తం ఆస్తులను హ్యాండ్ ఓవర్ చేసుకొని, వాటిని వస్తువులను భద్రపరచే విషయంలో గాని ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదు.

ఉ.11.20

వెంటనే లాక్ చేసి పోలీసు 133 ఇనిషియేటివ్ తీసుకుని మా స్వాధీనంలోకి తీసుకుని ఎంక్వయిరీ జరిపినటువంటి విషయాన్ని గుర్తు చేస్తున్నాను . ఆ తర్వాత అక్కడ సెల్‌ఫోన్‌లు గానీ ఇతర విషయాలు ఏదైతే ఉన్నదో అది అపోహ మాత్రమే గాని మా దర్యాప్తులో తేలలేదు . ఫుట్ ప్రింట్స్, ఇతర విషయాలలో కూడా ప్రభుత్వం ఎక్కడా జాప్యం చేయకుండా సమాచారం అందరి నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నాం అనేటటువంటి విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావు:- స్థానికంగా పోలీసు అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు కాబట్టి వాళ్లు కూడా డైల్యూట్ అయిపోతున్నారు అంటే సిబిఐ కి వెళ్లిపోయింది కదా ఇక మేం చేసేది ఏముంది అనేటువంటి పరిస్థితిలో. ఎట్‌లీస్ట్ సిబిఐ ఆక్సెప్ట్ చేసే వరకు ఇక్కడనుంచి ఒక సీనియర్ ఆఫీసర్‌నే ఇన్వెస్టిగేషన్‌కి పంపిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :- ఆల్‌రెడీ మీరిచ్చినటువంటి ఈ సూచనను దానికి ముందే దృష్టిలో ఉంచుకొని ఇక్కడి నుంచి సిఐడి అధికారిని ఒకరిని పర్యవేక్షణలో ఉంచి ఈ కేసు దర్యాప్తు సిబిఐ నుంచి వచ్చేంత వరకు కొనసాగించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు:-సర్ ఏ ర్యాంకు ఆఫీసరు?

శ్రీ కె. జానారెడ్డి :- ఐ.జి ర్యాంకు ఆఫీసరు. ఇంకా అవసరమైనటువంటి ఎక్స్‌పర్ట్స్‌ని వారు కోరినా లేక సిఐడి ని ఉద్దేశించినా గూడా వెంటనే వాళ్లతో సమన్వయంగా వాళ్లతో ఆలోచించవలసిందిగా మేం తెలియచేసినాం. ఇప్పుడు డే టుడే మోనెటరింగ్ చేస్తున్నాం . మీరు సూచించినటువంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సిబిఐ ఆమోదం వచ్చేవరకు వేచి ఉండవలసిన అవసరం లేదు . రేపు ప్రొద్దున అవసరమైతే ఆధారాలు, క్లూసు వాళ్లకు అందజేయాలి . రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమన్వయం, సహకారం కూడా కావాలి . కాబట్టి కేసు అన్వేషణ కొనసాగుతూనే ఉంటుంది . అందుకు అవసరమైన ఎక్స్‌పర్ట్స్‌ని ఆడ్ చేసి కేసును కొనసాగిస్తామని హామీ ఇస్తున్నాను .

మిస్టర్ ఛైర్మన్:- ఇంతవరకు రెండు సప్లిమెంటరీలు ఇచ్చాను . వీరభద్రరావు I have to give only one supplementary

శ్రీ దాడి వీరభద్రరావు:-మైనారిటీ కాబట్టి ఒక అవకాశం ఇవ్వండి సర్?

جناب ابراہیم بن عبداللہ مسقطی: عالی جناب چیر مین صاحب! جب ہمارا معاملہ آرہا ہے تو آپ کہہ رہے ہیں کہ صرف ایک supplementary ہونا چاہئے۔ ایک سوال کے لئے تین تین گھنٹے برباد ہوتے ہیں، اس میں کچھ بھی نہیں ہوتا۔ سب سے پہلی بات تو یہ ہے کہ عائشہ میراں کے قتل کا واقعہ 27.12.2007 کو رات میں تین بجے ہوا۔ میں نے اس کے ماں باپ کو لاکر آپ سے بھی ملایا، دوسروں سے بھی ملایا۔ میں supplement ڈال رہا ہوں۔ مجھے واقعہ ذرا brief تو بنا لینے دو۔ Brief کے بغیر کیسے ہوگا؟ سامنے والے کو سمجھ میں بھی تو آنا چاہئے۔ میرے بولنے کا مقصد یہ ہے کہ جب یہ کیس ہوا، اس وقت وہ بچی ہاسٹل میں رہتی تھی۔ وہاں ہاسٹل میں وارڈن موجود تھا، ہاسٹل کے اطراف گارڈ موجود تھے، اس کے باوجود رات کے وقت اس بچی کا ریپ بھی ہوا، اور آپ نے صرف سیکشن 302 ہی بک کیا۔ پوسٹ مارٹم کی رپورٹ آئی، آپ نے اس کو کب شامل کیا؟ کتنے دن کے بعد اس میں سیکشن 376 کا اضافہ کیا؟ آخر یہ جو چیزیں ہیں، کہ قتل ہونے کے تین گھنٹے کے بعد پولیس کے پہنچنے سے پہلے میڈیا وہاں موجود رہتا ہے، پولیس نے عمداً جانتے بوجھتے تاخیر کی تاکہ تمام ثبوت مٹا دئے جائیں، کوئی ثبوت باقی نہ رہے۔ پولیس کو خود معلوم تھا کہ یہ واقعہ ہونے والا ہے، اور اس کے پیچھے کون ہیں۔ کوئی غیر نہیں ہے، کوئی نہ کوئی سیاسی لیڈر اس کے پیچھے ہے۔ اس بچی کے قتل کے پیچھے کوئی غیر نہیں ہے، وہیں کے لوگ ہیں۔

جناب چیر مین : مسقطی صاحب! میں پوچھ رہا ہوں کہ آپ کا supplementary question کیا ہے؟ ابھی تک آپ کا supplementary question نہیں آیا۔ It is not justified.

جناب ابراہیم بن عبداللہ مسقطی: چیر مین صاحب! میں آپ سے یہی سوال کرنا چاہتا ہوں کہ آخر پولیس جائے واردات پر کیوں اتنی دیر سے تین گھنٹے کے بعد پہنچی؟ دوسرے یہ کہ ریپ ہونے کے باوجود آپ نے کیوں اس کو FIR میں درج نہیں کیا؟ تیسری بات یہ کہ آج تک آپ یہ بول رہے ہیں کہ آپ نے چالیس، پچاس، سو لوگوں کو پکڑا۔ آپ کے پاس اتنا اسٹاف ہے، CID ہے، سب موجود ہے، اس کے باوجود اصل خاطی کو آپ نے آخر کیوں نہیں پکڑا؟

جناب چیر مین: مسقطی صاحب! آپ تشریف رکھئے، please take your seat.

MR. CHAIRMAN :-You put your supplementary?

శ్రీ కె. జానారెడ్డి : - అధ్యక్షా, మీరు అడ్వకేటు గారు కూడా .

మిస్టర్ ఛైర్మన్ :- I know very well.

శ్రీ కె. జానారెడ్డి : -మాకు వచ్చినటువంటి కంప్లైంట్ మేరకు అది హత్యానేరం క్రింద 302 రిజిష్టరు చేయడం జరిగింది . కానీ దాని తర్వాత ఆధారాలతోని ఇది రేప్ కూడా జరిగినట్టుగా ఆధారం వచ్చింది కాబట్టి వెంటనే దాన్ని 376 కూడా ఆడ్ చేయడం జరిగింది . ఇంకా ఇతర ఆధారాలు ఉంటే కూడా ఎక్కువ శిక్షను ఆడ్ చేయడం జరుగుతుంది . ఇది సహజమైనటువంటిది . కానీ కావాలని చేసినటువంటిది ఏమీ ఉండదు, లేదు అనే విషయం అడ్వకేటుగా మీకు తెలుసు. అందుకని ఇప్పుడు 302, 376 రెండూ రిజిష్టర్ అయ్యాయి, ఆ కేసుపైన విచారణ సాగుతుంది . ఆ తర్వాత అక్కడ రాజకీయ నాయకుల కుట్ర గాని లేక వెనకాల ఎవరూ ఉన్నట్టుగా మా సమాచారంలో లేదు . కానీ ఇది

పత్రికలలో లేకపోతే కొంత మంది అపోహాలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ కోణాన్ని కూడా ప్రభుత్వానికి వదలాలని లేదు. ఆ కోణంలో కూడా చాలా తీవ్రంగా విచారిస్తున్నాం . అందుకు తగినటువంటి ఆధారాలు ఇప్పటి వరకు సేకరించలేకపోయాం. ఒకవేళ మీ అందరికీ ఎవరికైనా తగిన ఆధారాలు ఉంటే వాటిని మాకు నివేదిస్తే తప్పకుండా చేస్తాను, దీనిపైన ఒక ప్రకటన కూడా ఇచ్చాం . 5 లక్షల రూపాయలు పారితోషికం ఇవ్వడానికి ఎప్పై ఉద్యోగంలో ఉండటానికి కూడా.

శ్రీ మస్కటీ : - ఇది డ్రామా చేస్తున్నారు. 5 లక్షలు పారితోషికం ఇస్తామని, ఇది ఏమిటి సర్?

MR.CHAIRMAN:- Nothing will go on record.

శ్రీ కె. జానారెడ్డి : -అధ్యక్షా, ఈ విషయంలో వార్డెన్‌ను, ఆమె భర్తను కూడా విచారించడం జరిగింది . మళ్లీ మళ్లీ విచారించడం జరిగింది . ఇప్పుడు నార్కో ఎనాలిసిస్ టెస్ట్‌కు కూడా పంపించడానికి ఏర్పాటు చేశాం . ఈ విధంగా అన్ని కోణాల దృష్టిలో చేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్నటువంటి మీరు ఏం చెప్పినా కూడా దాన్ని మేం పరిశీలించి ప్రజలకు నివేదించడం ధర్మం , కానీ డ్రామా చేస్తున్నది ఎవరనేటటువంటి విషయం, ఏ విధంగా డ్రామాలు చేస్తుందనే విషయం ప్రజలు తెలుసుకుంటారు . ఒక విషయం సభకు గుర్తు చేస్తున్నాను అంటే నేను విమర్శకు ప్రతి విమర్శ అని కాదు . గత ప్రభుత్వంలో ఒక కేసు ప్రత్యూష కేసు కనీసం 302లో కూడా చేయలేదు, 174 ఆత్మహత్య అంటే అక్కడ ఇచ్చిన ఆధారంగా ఆత్మహత్య క్రింద రిజిష్టరు చేసినారు . కాని తర్వాత 376 కి మార్చినారు. చట్ట ప్రకారం వచ్చేటటువంటి ప్రక్రియలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే ఆక్షన్ తీసుకుంటాం . ఇంకొక కేసు విషయం చెబుతున్నాను 1999 లో ఆనాటి ప్రభుత్వంలో కందుకూరు పోలీస్ స్టేషన్ ప్రకాశం జిల్లాలో ఉంది . ఒక కాలేజీ విద్యార్థిని హత్య జరుపబడ్డది . 302, 376 రేప్ అండ్ హత్య ఈ రెండు జరిగి ఈ రోజు వరకు అసలు ఆధారం లేదు, డిటెక్ట్ అవడం లేదు. కానీ దీనికి మేం ఎవరినైనా ఆరోపించినామా లేక ఏమైనా చెప్పినామా అయినా ఇవి ప్రభుత్వాల యొక్క చర్య అయినా కూడా ఈ కేసు విషయలో కూడా ఆధారాల కొరకు ఇంకా సత్వర ప్రయత్నం చేస్తూనే ఉంది. నాలుగు సంవత్సరాలు అయినా కూడా ప్రయత్నాలు చేస్తున్నాం . ఇందులో ఒకటి, అర కేసు చాలెంజ్ కేసు ఉంటుంది, ఇది చాలెంజి గా తీసుకోవలసిన అవసరం ఉంది, తప్పకుండా ఇది వెలికి తీసి ప్రజల ముందు పెట్టి మీ అందరి మన్ననలు పొందటానికి ప్రభుత్వం కృషి చేస్తుంది . దీని వెనకాల నిర్లక్ష్యం లేదు, లేక వేరే లేదు . లేక ఒకవేళ అధికారులు ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లుగా మా పరిశీలనలో వెల్లడైతే దానికి కూడా విచారణ జరుపడానికి ఏర్పాటు చేసినారు. అటువంటి విషయంలో తగినటువంటి ఆక్షన్ తీసుకుంటాం, ఈ కేసు వెలికి తీయడానికి మీరు అందరూ సహకరించమని, ఇందులో ఎటువంటి కుట్రలు, కుతంత్రాలు లేవు, డ్రామాలు అసలు లేవు.

ఉ.11.30

ప్రశ్న నెం. 149 (746)

MR. CHAIRMAN**:** I am proceeding to next question no. 149. It is postponed at the request of the member.

## భోధనేతర సిబ్బందికి ఏకీకృత సర్వీసు నియమావళి

ప్రశ్న నెం . 150 (1082)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, బాల సుబ్రమణ్యం విటపు, చుక్కా రామయ్య, డాక్టర్ కె. నాగేశ్వర్, కె.ఎస్. లక్ష్మణ రావు:

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న బోధనేతర సిబ్బందికి సంబందించిన ఉమ్మడి సర్వీసు నియమావళిని పర్యవేక్షించేందుకు 1993వ సంవత్సరంలో ప్రో. ఎన్. బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు కమిటీ సమర్పించిన నివేదిక వివరాలు ఏమిటి; ఆ నివేదిక పై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

ఇ) శ్రీ బాల కృష్ణారెడ్డి నివేదికను అధ్యయనం చేసి, ఆ నివేదిక అమలుకు సంబంధించిన సాధ్యాసాధ్యతలను సిఫార్సు చేసేందుకు ప్రభుత్వం, 2004లో శ్రీ రంగాచారి కమిటీని నియమించిన విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, శ్రీ రంగాచారి కమిటీ ప్రభుత్వానికి ఏవేని సిఫార్సులు చేసిందా; ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీనివాస్)

అ) అవునండి.

ఆ) కమిటీ సిఫార్సుల ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

1. బోధనేతర సిబ్బంది పదవుల హోదాలను హేతుబద్ధం చేసి, 1800 నుండి 340కు తగ్గించడమయింది.

2. వివిధ పదవుల స్వభావం, విధుల ఆధారంగా ఒకే విధమైన కేడరు నియమావళిని రూపొందించడమయింది.

3. వివిధ కేడరులకు ప్రొమోషను అవకాశాలను సూచించడమయింది.

4. ఉన్నత అర్హతలు పొందినందుకు గాను ప్రోత్సాహకాలను సిఫార్సు చేయడమయింది.

5. పరిపాలక పదవులకోసం నేరు నియామకాలు, ప్రొమోటీల మధ్య దామాషాను 50 : 50 గా సూచించడమయింది.

పదవుల రీడిజిగ్నేషను, కేడర్ల సంఖ్యను 340కు తగ్గించడానికి సంబంధించిన సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించింది. అట్టి రీడిజిగ్నేటు చేసిన పదవులకు సంబంధించి సవరించిన వేతనపు స్కేళ్లను అమలు చేసే విషయాన్ని వేతన సవరణ సంఘానికి నిర్దేశించడమయింది.

ఇ) అవునండీ.

ఈ) శ్రీ రంగాచారి కమిటీ తమ సిఫార్సులను సమర్పించింది. ఈ సిఫార్సులు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

శ్రీ చుక్కా రామయ్య: 15, 16 యూనివర్శిటీలు వున్నాయి. ఈ సంఖ్య దిన,దినం పెరుగుతూ వున్నది. ఇప్పటివరకు గత పది సంవత్సరముల నుంచి అన్యాయం జరుగుతూ వున్నది. ఎప్పటి నుంచి దీన్ని అమలుపరుస్తారని నేను మంత్రిగారిని అడుగుతూ వున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, శ్రీ రంగాచారి కమిటీ వారు ఆగష్టు 2007లో గత ఐదారు మాసాల క్రితం ఈ రిపోర్టును సమర్పించడం జరిగింది. బాలకృష్ణారెడ్డి గారి కమిటిని 1.10.1993లో ఆనాడు వున్న కాంగ్రెసు ప్రభుత్వం వేయడం జరిగింది. ఆ తరువాత 21.2.1994వ తేదిన వారు రిపోర్టును సమర్పించారు. రిపోర్టు సమర్పించిన తరువాత కొద్ది మాసాల్లో ఎన్నికలు వచ్చాయి. ఆ తరువాత గత పది సంవత్సరాల పాటు ఏమి కూడా జరుగలేదు. తరువాత రంగాచారి కమిటీకి ఇది refer చేయడం 20.12.2005లో refer చేయడం జరిగింది. వారు ఆగష్టు 2007లో రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. రామయ్య గారితో నేను ఏకీభవిస్తున్నాను. ఈరోజు రాష్ట్రములో యూనివర్శిటీల సంఖ్య పెరుగుతూ పోతున్నాయి. ఏదున్నా కూడా కమిటీలోని సిఫార్సులు ఏమైతే వున్నాయో, ఖచ్చితముగా ఆ సిఫార్సులను అమలుచేయాలని ప్రభుత్వం ఉద్దేశము. కనుక కేవలం విద్యా శాఖకే సంబంధించిన అంశం కాదు ఇది. ఇందులో ఫైనాన్స్ డిపార్టుమెంటు కూడా involve అయి వున్నది. కనుక ప్రభుత్వ పరిశీలన పూర్తి అయిన తరువాత ఇవి అన్ని యూనివర్శిటీలకు వర్తింపజేసే విధంగా దీన్ని అమలు చేయడం జరుగుతుందిని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ఈ రెండు రిపోర్టులను సభ ముందుంచడానికి మంత్రి గారు అంగీకరిస్తారా, ఎందుకంటే మాకు నివేదికలు లేనందు వల్ల దాన్ని సమగ్రంగా అధ్యయనం చేయడానికి వీలుగాకుండా వుంది. సోమవారం నాడు సభ ముందు రెండు నివేదికలను సభలో అందరి సభ్యుల ముందు పెట్టినా సరే. లేకుంటే కనీసం ఈ ప్రశ్న వేసిన సభ్యుల ముందైనా వుంచగలరా అని మనవి చెస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : నేను ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని శంకిస్తులేను. కానీ ఎప్పుడు దీన్ని అమలుపరుస్తారు. ఆలస్యమైనదని ఇప్పటికే మీరు అంగీకరించారు. కాబట్టి priorityగా దీన్ని ఎప్పుడు అమలుపరుస్తారని నేను అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నేను చాలా వివరంగా చెప్పాను. ఆనాడు బాలకృష్ణారెడ్డి కమిటీని నియమించింది కాంగ్రేసు ప్రభుత్వమే. పది సంవత్సరాల తరువాత మళ్లీ రంగాచారి కమిటికి సిఫార్సు చేసింది కూడా కాంగ్రేసు ప్రభుత్వమే. ఆ సిఫార్సులను ఆగ ష్టులో ఇవ్వడం జరిగింది. అవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఇందులో విద్యా శాఖతో పాటుగా, ఆర్థిక శాఖ మరియు సాధారణ పరిపాలన శాఖలు కూడా involve అయి వున్నాయి. కనుక ప్రభుత్వ పరిశీలన ఎంత త్వరగా పూర్తిచేయుటకు మేము ప్రయత్నం చేస్తాం . ప్రభుత్వ పరిశీలనలో వున్న అంశాన్ని సభ ముందు పెట్టడం అనేది బాగుండదు. ఒక finalityకి వచ్చిన తరువాతనే సభ ముందు వుంచుతాం లేదా ఎవరికైనా చూపడం జరుగుతుంది గనుక ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుంటే మేము ఏమాత్రం take up చేసే వాళ్లం కాదు. Because, ఈయొక్క అనామిలీస్ వున్నాయి అన్న బావనతోటి, ఈ కమిటీలను వేయడం, ఆ తరువాత కమిటీస్ యొక్క సిఫార్సులను పట్టించుకోవడం లేదనే భావనలోకి పోకుండా చిత్త శుద్ధితోటి దీనిని అమలు చేయాలనే ఉద్దేశంతో చాల తీవ్రమైన కృషి ప్రభుత్వం చేస్తుంది. ఖచ్చితంగా తొందరలోనే దీని పరిశీలన పూర్తి అవుతుంది అన్న విశ్వాసం నాకు వున్నది. ఒకసారి ఫైనల్‌గా ప్రభుత్వం accept చేసిన తరువాత సభ ముందుంచడానికి మాకేలాంటి అభ్యంతరం లేదు అధ్యక్షా.

**S.N.Q. and matter u/r 311**

MR. CHAIRMAN: Now, we will go for tea break for 10 minutes, because one short notice question and one 311 are postponed.

Mr. Ponguleti Sudhakara Reddy, the Finance Minister is waiting. Let us give sufficient time for discussion on Budget. I will take up next day your 311 and short notice question. Now tea break for 10 minutes.

(The House adjourned for Tea break for 10 minutes at 11.35 A.M.)

ఉ.11.50

( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి గం.11.53 కు ప్రారంభమైంది. గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

**ప్రకటన**

**వైద్య నిద్యా శాఖామంత్రి కి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి**

MR. CHAIMAN ; I am to announce to the House that I have received a communication from the Hon'ble Chief Minister informing that Smt. Galla Aruna Kumari, Minister for Medical Education is hospitalized and her subjects are assigned to Sri Sambani Chandrasekhar, Minister for Health and Family Welfare for the purpose of Business in the Council up to 5.3.2008.

**2008 - 2009 సంవత్సరానికి బడ్జెట్ పై సాధారణ చర్చకు ఆర్థిక శాఖామంత్రి ప్రత్యురం**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమకు, గౌరవనీయులైన శాసన మండలి సభ్యులందరకూ ధన్యవాదాలు. 2008-09 కి సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలపై ...

మిస్టర్ ఛైర్మన్ : అందరూ ఒకటి అడుగుతున్నారు. దేశంలో ఎక్కువ బడ్జెట్స్ ప్రజెంట్ చేసిన ఆర్థిక శాఖా మంత్రుల్లో మీరు నెంబర్ వన్ అని కొందరు, నెంబర్ టూ అని కొందరూ అంటున్నారు. Kindly clarify.

శ్రీ కె. రోశయ్య : నా కంటే ఇంకా పెద్దవాళ్లుంటే ఉండవచ్చు.

డా. పి.వి. రంగారావు : వారికి అభినందనలు చెబుతున్నాం అధ్యక్షా.

( సభలో చప్పట్లు)

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మేము నిన్ననే అభినందించాం.

శ్రీ కె. రోశయ్య : థేంక్యూ. గౌరవనీయులైన వీరభద్రరావు గారు ప్రసంగం ప్రారంభించేట ప్పుడు ఒక మంచి మాట అన్నారు. సభ్యులు గౌరవ భావం చూపించారు. నేను అందరికంటే వయ సులో పెద్దవాడిని. రామయ్య గారు నా కంటే కూడా పెద్ద అయినా ఎత్తు నేనే ఎక్కువ ఉంటాను. నా పట్ల చూపించిన ఆవ్యాజమైన ప్రేమకు అందరికీ ప్రప్రథమంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : రోశయ్య గారు కౌన్సిల్ లో కూడా బాధ్యత గల పదవులు నిర్వ హించారు.

మిస్టర్ ఛైర్మన్ : అపారమైన అనుభవంతో మాట్లాడతారు వారు. వారి సూచనలు అందరికీ శిరోధార్యం.

శ్రీ బి. మోహనరెడ్డి : బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో వారు సిల్వర్ జూబ్లీ కొట్టాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : మా పార్టీలోకి వస్తే తప్పకుండా అది సాధ్యం అవుతుంది అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : చాలా పెద్ద ఆశతో ఉన్నారు మీరు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మొత్తం 26 మంది గౌరవ సభ్యులు మాట్లాడేరు. రజ్వీగారు మాట్లాడటానికి సమయం ఇవ్వలేకపోయినందున వారి ఆలోచనలను రెండు మూడు రాసి ఇచ్చారు. వారితో కలుపుకుంటె 27 మంది మాట్లాడినట్లు అవుతుంది. పెద్దలు దాడి వీరభద్ర రావు గారు 1గంట 32 నిమిషాలు, శ్రీ బి. మోహన రెడ్డి గారు 16 నిమిషాలు, శ్రీ జల్లి విల్సన్ గారు 18 నిమిషాలు, పెద్దలు చుక్కా రామయ్య గారు 14 నిమిషాలు, టి. శ్రీనివాసులు గారు 14 నిమిషాలు, చేరుపల్లి సీతా రాములు గారు 23 నిమిషాలు, జి. వెంకటరామ రెడ్డి గారు 11 నిమిషాలు, శ్రీమతి పుల్లా పద్మావతి గారు 8 నిమిషాలు, జి. తిప్పేస్వామి గారు 9 నిమిషాలు, శ్రీమతి మసాల పద్మజ గారు 7 నిమిషాలు, బి. చెంగలరాయుడు గారు 9 నిమిషాలు, డా. కె. నాగేశ్వర్ గారు 8 నిమిషాలు, పై. శివరామిరెడ్డి గారు 8 నిమిషాలు, కె. లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్‌గారు 7 నిమిషాలు, బి. రాధాకృష్ణయ్య గారు 11 నిమిషాలు, ఎన్.

రాజలింగం గారు 8 నిమిషాలు, పి. సుధాకర రెడ్డి గారు 8 నిమిషాలు, రుద్రరాజు పద్మరాజు గారు 21 నిమిషాలు, బి. కమలాకర రావు గారు 10 నిమిషాలు, శ్రీమతి సిహెచ్. గంగా భవాని గారు 8 నిమిషాలు, శ్రీమతి మజ్జి శారద గారు 10 నిమిషాలు, పి. యాదగిరి గారు 11 నిమిషాలు, ఎం. భట్టి విక్రమార్క గారు 14 నిమిషాలు, బాలసుబ్రహ్మణ్యం విటపు గారు 9 నిమిషాలు, జి. శ్రీనివాసులు నాయుడు గారు 6 నిమిషాలు, ఎ. రేవంత్ రెడ్డి గారు 29 నిమిషాలు మాట్లాడేరు. రజ్వీ గారికి అవకాశం రాలేదు. ఇంకొకసారి వారికి మొదటి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. సుబ్బారెడ్డి గారికి అవకాశం రాలేదట.

శ్రీ బి. మోహన రెడ్డి : రోశయ్య గారు పి.ఆర్.సి. గురించి చెప్పాలి. దాని వల్ల ప్రభుత్వం మళ్లీ అధికారం లోకి రావడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : ఎజెండాలో బడ్జెట్ మీద చర్చ పూర్తి అయినట్లు లేదు. చర్చ కొనసాగుతుందనుకుని నేను ప్రిపేర్ అయి వచ్చాను. కాబట్టి నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : సుబ్బారెడ్డి గారూ, మరీ అక్షరం అక్షరం టెక్నికల్‌గా పోవద్దు. సాంప్రదాయం ఏమిటంటే, చర్చ చేసుకున్నాక ఫైనల్‌గా ప్రధాన ప్రతిపక్షంగా ముగింపు ఉంటుంది. తర్వాత చర్చ ముగిసిందని సంబంధిత మంత్రి గారు జవాబు చెప్పడం అనేది సాంప్రదాయకంగా వస్తున్న మాట. టైపింగులో గాని, ప్రింటింగులో గాని ఏదైనా పొరబాటు వుంటే దయచేసి అపార్థం చేసుకోవద్దు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అవకాశం లేకపోతే రిప్లయిలో అడగవచ్చు.

శ్రీ కె. రోశయ్య : తప్పకుండా అడగండి. రజ్వీ గారు మాట్లాడలేకపోయినా వారిచ్చిన సలహాలు నా వద్ద ఉన్నాయని నేను చెప్పాను.

మ.12.00

సంతోషమేమంటే, ప్రధాన ప్రతిపక్ష నాయకులు గంటన్నర సమయం తీసుకొన్నారు. మిగిలిన వారందరూ మాట్లాడడానికి ఎంతో సమర్థత ఉన్నప్పటికి, ఎన్నో విషయాలపై గంటల తరబడి మాట్లడ గల శక్తి కలిగిన వారు కూడా, ఎంత కుదించుకొని మాట్లాడి కౌన్సిల్‌కి ఉన్న ప్రత్యేకతను, ప్రతిష్టను పెంచారు. సమయపాలనలో బహుశా మనమే అందరికంటే సమాయాన్ని జాగ్రత్తగా పాలించామన్న భావన కల్గుతోంది. ఆరు నిమిషాల నుండి పదకొండు నిమిషాల్లోపు అందరూ ముగించారు. ఛైర్మన్ గారు సభా నిర్వాహకులు. ఆయన ఆధ్వర్యంలో ఇంత సమర్థవంతంగా సభను నిర్వహించినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం సజావుగా నడవడానికి, ఎందరికి ఎంత సమయం ఇస్తే అంత సమయంలోనే ముగించేట్లుగా, అవసరమైతే, కొన్ని సందర్భాల్లో మీరు సర్ది చెప్పి చాలా చక్కగా నిర్వహించారు. అందరూ నా కంటే మేధావులు. ఇక్కడ పెద్దగా నేను సమాధానం చెప్పక్కరలేదు. ఒక మాట అంటె, అందరూ అర్థం చేసుకోగలరు. సాధ్యమైనంత వరకు క్లుప్తంగా మాట్లాడడానికి ప్రయత్నం చెస్తాను.

మాట్లాడిన సభ్యులు ఏవైతే అంశాలు రెయిజ్ చేశారో, ఆ మాటలకి జవాబు చెప్పడానికి ఆస్కారం లేకుండా పోతోంది. ఎందుకంటే, రాత్రి ఆరు గంటల వరకు సమావేశం జరుగుతోంది. మాట్లాడిన వారి పేర్లు, ఏమి మాట్లాడారన్నది మా ఆఫీసర్స్ నోట్ చేసుకోవడం జరుగుతోంది. కానీ, రిప్లై రావడానికి, సమయాభావం వల్ల రాలేదు. ఏమైనా, సమావేశాలు ముగిసిన తరువాతైనా, లేక సమావేశాలు ముగిసేలోపే, ఆయా డిపార్ట్‌మెంట్స్ నుండి ఇన్ రైటింగ్ మీరుచెప్పిన అంశాలకు సమాధానం పంపించడాని ప్రయత్నం చేస్తాను. ఇది ఒక పద్ధతిగా పెట్టుకొని, ఏదైనా విషయం సభలో ప్రస్తావనకు వస్తే, అక్కడే వదిలిపెట్టారన్న భావన లేకుండా సమాధానాలు ప్రభుత్వం వైపు నుండి పంపించాలి.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : పది లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఉన్నారు. వారు రాష్ట్రంలోని వారందరూ అడుగుతున్నారు.

శ్రీ కె. రోశయ్య : మోహన్ రెడ్డి గారు, ఇది వరకు మిమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన మోహన్ రెడ్డి గా అనుకొనేవారు. మీరు కౌన్సిల్‌కి వచ్చిన తరువాత ప్రజా సమస్యలన్నింటిపైన కాన్‌సన్‌ట్రేషన్ చేస్తారని అనుకొంటున్నారు. మళ్లా నీవు ఆ పాత దానికే వెళ్లకు.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : మేము రాగానే వాతలు పెడతారు.

శ్రీ కె. రోశయ్య : అదేంలేదు. కొంచెం సర్దుకొని, ప్రశాంతంగా విందామనే భావనతో సర్దుకొమంటున్నాను. 2008-09 సంవత్సరానికి బడ్జెటు ప్రతిపాదనలు, శాసన సభ ముందు, శాసన పరిషత్‌లో బడ్జెటు ప్రసంగం ద్వారా పెట్టడం జరిగింది. జనరల్‌గా అసెంబ్లీలో చర్చలు డిమాండ్ వైజ్‌గా జరుగుతాయి. కౌన్సిల్‌లో అటువంటి అవకాశం లేదు. కాబట్టి, దేశంలో రాజ్యసభలో ఏట్లా అయితే, ఈ సందర్భాల్లో చేస్తూ ఉంటారో దానిని మనం అనుసరిస్తుంటాం. కాబట్టి, ఇక్కడ కూడా జనరల్ డిస్కషన్ జరుగుతుంది. డిమాండ్స్ జరగవు. డిమాండ్స్‌కి సంబంధించినంతవరకు, మనం కొన్ని ప్రధానమైన విషయాలని టేకప్ చేద్దామని అనుకొన్నాము. అది పెద్దలందరి సలహామేరకే... నేను మొదటి రోజు మీ ఆధ్వర్యంలో సమావేశమై కూర్చొన్నప్పుడు, గవర్నమెంట్ విషయంలో, మా ప్రయారిటీలు అక్కర లేదు. ఫలాన సమస్య వద్దు అని చెప్పను. ఫలానా సమస్య మాత్రమే పెట్టాలని చెప్పను. ఇది ముందని చెప్పను, అది వెనకని చెప్పను. మీ నలుగురు కూర్చొని సరిపోయే ప్రోగ్రాం ఇస్తే, అవసరమైతే సర్దుకోవాల్సి వస్తే, మీరే సర్దండి. గవర్నమెంట్‌కి ఏ అభ్యంతరం లేదు. ఏ సమస్య లేదు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అందరూ ఏకాభిప్రాయానికి రావడం సంతోషకరమైన మాట.

ఈ బడ్జెటులో రెండు ప్రధానమైన అంశాలు చెప్పాలి. ఇది అభివృద్ధికి దోహదపడే బడ్జెట్. అభివృద్ది అంటే, ఈ సంవత్సరానికి అయిపోయేది కాదు. దీర్ఘకాలికి అభివృద్ధికి తోడ్పడే బడ్జెట్. రెండు, ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత విలువ ఇచ్చి, సంక్షేమానికి ఇతోదికమైన సహాయం చేసేటటువంటిది రెండవ భాగం. అటువంటి రెండు భాగాలుగా తీసుకొంటే, ప్రజా సంక్షేమంలోనే, విద్యా, వైద్యం రెండు కలిసి ఉంటుందనే భావనతో చెపుతున్నాను. ఈ రెండు కళ్ల చూపు బాగుండాలని, మా ముఖ్యమంత్రిగారు, వారి నాయకత్వంలో మేము భావిస్తున్నాము. ఎవరు పరిపాలన చేసినా, మనం ఏమి చేశామనేది ప్రజలకు తెలుసు. అధ్యక్షా, అశోకుడు చెట్టు నాటించాడు అని నేను మూడవ

తరగతి ఎలిమెంటరీ పాఠశాలో చదువుకొనేప్పుడు విన్నాను. ఇప్పటికి కూడా అదే వింటున్నాను. మంచి పనులు ఎవరైనా చేస్తే, ఆ పనులు ఎల్లకాలం గుర్తు పెట్టుకొంటాము. ఇక్కడ అనుభవం ఉన్న పెద్దలు అనేకులు ఉన్నారు. నా కంటే ఎక్కువగా చదువుకొన్న వారు ఉన్నారు. కాటన్ మహా ప్రభువు పరాయి దేశస్థుడు. బిట్రీష్ వారు, ఈ దేశాన్ని పరిపాలించిన రోజుల్లో భారతీయులందరూ కూడా గగ్గోలు పెడుతూ ఉండేవారు. మమ్మల్ని సెకండ్ గ్రేడ్ పౌరులుగా చూస్తున్నారని. మేమంతా ఇక్కడే పుట్టి శక్తివంతులమై తెలివితేటలు కలవారమై ఉండి, చిన్న ఉద్యోగానికి కూడా ఒక ఆర్.ఐ. కావాలంటే కూడా విదేశాల నుండి తీసుకువచ్చి ఇక్కడ నియమిస్తున్నారు.. జిల్లా కలక్టర్సని కూడా విదేశాల వారినే నియమిస్తున్నారు. ఆర్.డి.ఓ. లను, న్యాయస్థానాల్లో న్యాయమూర్తులను విదేశాలనుండె తెచ్చి పెడుతున్నారు. ఇది పనికి రాదు. మాకు శక్తి ఉంది, మమ్మల్ని ఉపయోగించుకోండని అంటే వారు ఉప యోగించుకోలేదు. కానీ, బ్రిటీష్‌వారి కాలంలో కాటన్ అనే మహాశయుడు వస్తే, వారు గోదావరిలోని నీరు సముద్రంలో వృధాగా పోతుంటే, విదేశీయుడైనా, ఈ దేశంపై వారు సవతి తల్లి ప్రేమ చూపు తున్నా కూడా, ఎప్పుడో కాటన్ మహా ప్రభువు, గోదావరి, కృష్ణ నదులపై ప్రాజెక్టులు కడితే, అవి డెల్టా లుగా మారి, ఎన్నో దశాబ్దాలుగా అవి సస్యశ్యామలమైన పంట భూములుగా మారిపోయి ఉపయోగప డుతున్నాయి. ఇతర రాష్ట్రాల వారు ఇక్కడకువచ్చి చూసి, అబ్బా ఏమిటిది, ఈ ఏరియా ఇంత బాగుందని కన్నుకుట్టే ప్రమాదం కూడా ఉంది. అటువంటి ప్రాజెక్టులు కట్టిన వారు... వారిని చూసిన వారు ఇక్కడ లేరు. విన్నవారు మాత్రం ఉన్నారు. అసలు కాటన్ అంటే ఎవరో కూడా తెలియని సామాన్య రైతు కుటుంబాల వారు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలవారిని ఎప్పుడైనా అడిగి తెలుసు కోండి. మాకు కాటన్ మహా ప్రభువు పెట్టిన భిక్ష. అందువల్ల లక్షల ఎకరాల భూమి సస్యశ్యామల మైందని వారు అంటారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలలో, నీరు లేకుండాక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను చూసి వారు మేము ఎంత అదృష్ట వంతులం అని అనుకొంటారు. నదులు ప్రవహిస్తు న్నాయి. కాబట్టి అదృష్టం కాదు. అది ప్రకృతి ఇచ్చిన సంపద. ఆ నీటిని ఉపయోగించుకోడానికి ఆనక ట్టలు కట్టింది కాటన్ మహాశయుడు. ఆయనను మనం చూడలేదు. ఆయన గురించి విన్నాము. చరిత్రలో ఉంది. ఇటీవల కాలంలో చాలామంది కంటితో చూసినటువంటి నాగార్జున సాగర్ ప్రాజెక్టుని తీసుకొందాము. ఇక్కడ నైజాం పరిపాలిస్తున్న రోజులు. అవతల జాయింట్ మద్రాస్ స్టేట్‌లో బ్రిటిష్ కాలంలో కానీయండి, ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత కానీయండి, కృష్ణా నదిపైన, నందికొండపై ప్రాజెక్టు కట్టాలని నంది కొండ ప్రాజెక్టుని ప్రారంభించారు. చివరకు దానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పేరు వచ్చింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్ణయాల్లో ప్రధాన భూమిక వహించింది బ్రహ్మానందరెడ్డి గారు. ఆయన మన మధ్య లేకపోయినా, నాగార్జున సాగర్‌కి ఇటువైపువారు, అటువైపు వారు, 23లక్షల 45 వేలఎకరాలు, ఎందుకూ పనికి రాని భూములుగా ఉండి, వర్షాధారమైన పంటలు తప్ప, మరో ఆధారం లేని భూములను, గ్రౌండ్ వాటర్ కూడా చాలా లోతుకు వెళితేకానీ నీరు రాని పరిస్థితుల్లో, సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేయడం వల్ల 23 లక్షల 45 వేల ఎకరాలు సాగులోకి వచ్చింది. మాచర్ల, విను కొండ, సత్తెనపల్లి, దర్శి వంటి ప్రాంతాల్లో చాలా వెనుకబడి ఉండేవి. వారికి స్థాయి ఉండేది కాదు. ఎకరం ఖరీదు పది వేల రూపాయలు కూడా ఉండేది కాదు. అధ్యక్షా, ఎవరికి కోపం రాకూడదు. నేను కొంత అదృష్టమైన ప్రాంతం తెనాలి తాలూకాలోని వేమూరు లో పుట్టాను. మా చిన్న తనంలో ఏమనే వారంటే, మా వైపున ఎవరైనా పిల్లని పల్నాడు ప్రాంతానికి ఇవ్వాలంటే, ఎంత సంపద కలిగిన వారికైనా, మా తాలుకాలో ఉండే ఎంత పేదవాడైనా, ఏమయ్యా మీ అమ్మాయిని ఫలానా పల్నాడు ఏరియాలో వారికి ఇస్తావా అంటే, అమ్మమమ్మా!

మ. 12.10

మా అమ్మాయి బ్రతకాలి పదికాలాల పాటు. అక్కడికెళ్లి మా అమ్మాయి నీరు ఎక్కడ తోడుతుంది. అది పాతాళ గంగ అంత లోతుకు వెళ్లాలి అని. అధ్యక్షా, నేను గుంటూరులో చదువుకున్నాను. 1952 లో ఇంటర్మీడియట్, 1954 సంవత్సరంలో బికాం చదివాను. అప్పుడు కూడా గుంటూరులో వాటర్ చాలా స్కేర్‌సిటీ ఉండేది అప్పుడు నీరు లాగీ, లాగీ , లాగీ చేతులు ఒరిసిపోతూ ఉండేవి. అప్పట్లో గుంటూరుకి పిల్లను ఇవ్వాలన్నా కూడా తెనాలి తాలూకా వారు హేసిటేట్ చేసేవారు. దేనికి నీటి కోసం . అలాంటిది ఈ రోజు సంపద ఎలా పెరిగిందో చూడండి. ఈ రోజు మిరియాల గుడా , నల్గొండ ప్రాంతాలు తిరిగిన వారు, పెరిగిన వారు చూసిన వారు ఉన్నారు కదా? సాగర్ ప్రాజెక్టు రాకముందు మిర్యాల గుడా ప్రాంతంలో సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత ఏ రోడ్డు సైడు బడ్డీ దుకాణంలో అయినా టీ దొరికేదండీ? అగ్గిపెట్టె దొరికేదా? బీడీ కట్ట దొరికేదా? ఈ రోజు మిర్యాల గూడా ఎంత సంపన్నమైన ప్రాంతంగా మారిపోయిందో?

అధ్యక్షా, మిరియాల గుడాలో ఈ మధ్య ఒక విషయం తెలుసుకున్నాను. ల్యాండు అమ్మకం అయితే, మెయిన్ రోడ్డు మీద మనం ఇక్కడ హైదరాబాదులో ల్యాండు అమ్మకానికుంటే గజం ఎంత అని అడుగుతాం . రూ. 40 వేలు, రూ. 50 వేలు అంటాం . అంతేగానీ గ్రౌండు ఫ్లోర్ వేరు, ఫస్ట్‌ఫ్లోర్ వేరు, సెకండ్ ఫ్లోర్, థర్డ్‌ఫ్లోర్ వేరు అని అనడం తెలియదు. కానీ మిర్యాలగుడాలో పేట్రన్ మారిపోయింది. గజం రూ. 50 వేలు అమ్ముతారు. ఓన్లీ గ్రౌండ్ ఫ్లోర్. వాడికి ఏ రైటూ ఫస్ట్ ఫ్లోర్‌కు లేదు. ఉండదు. గ్రౌండు ఫ్లోరుకు రూ. 50 వేలు, ఫస్ట్ ఫ్లోరుకు 40 వేలు, సెకండ్ ఫ్లోరుకు 30 వేలు అంటున్నారు. అంతేకాకుండా ఇక్కడ వారు రేట్సు కూడా గ్రౌండు ఫ్లోరు వేరు, ఫస్ట్ ఫ్లోరు వేరు, సెకండ్ ఫ్లోర్ వేరు, థర్డ్ ఫ్లోర్ వేరు ఎక్కడా చూడలేదు. ఇదేమిటయ్యా, ఎక్కడా మేం ఇలాంటిది చూడలేదు, వినలేదు అంటే. ఇది బాంబే పద్ధతి అని చెబుతున్నారు. అంటే మనం తెలుసుకోవలసింది, ఒక ప్రాజెక్టుకడితే ఒక ప్రాంతానికి ఎంత బ్రహ్మాండమైన సంపద వచ్చిందో, విలువ పెరిగిందో తెలుసుకోవాలి. దానిని చెప్పడానికే నేను కొంచెం ఒక 5 నిమిషాలు ఎక్కువ తీసుకుని వివరించడానికి ప్రయత్నం చేశాను. దీనిని దృష్టిలో పెట్టుకుని రాజశేఖర రెడ్డి గారు ప్రభుత్వంలోకి రావడంతోనే, మన రాష్ట్రంలో నదులలో ప్రవహిస్తున్న నీరు ప్రాజెక్టలకు అందిస్తే, కాటన్ కట్టినవిగాని, బ్రహ్మానంద రెడ్డిగాని, సంజీవరెడ్డి గారు ఆలోచన చేసి కట్టిన ప్రాజెక్టులు గానీ అవి పోగా ఇంకా కొన్ని వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి పోయి కలుస్తోంది.

ప్రపంచం మొత్తం మీద నిపుణులైన శాస్త్రవేత్తలు చెబుతున్నారు భవిష్యత్తులో నీటికి ఇబ్బంది ఏర్పడుతుంది అన్నారు. రాబోయే కాలంలో నీటి కోసం దేశాలు దేశాలు పోట్లాడుకుంటాయని. దేశాలు దేశాలూ సంగతి దేవుడెరుగు? ఎప్పుడు వస్తుందో ఆ జ్యోతిష్యులు చెప్పింది మనకు తెలియదు కాని, ఇప్పుడు నీటి పంపిణీలో ఒక గ్రామానికి మరొక గ్రామానికి నాకు రానీయడం లేదంటూ పోట్లాడుకునే పరిస్థితులున్నాయి. ఎగువ గ్రామాల వారు అడ్డు కట్ట వేసి దిగువ గ్రామాలకు నీరు రానీయడం లేదని, దిగువ వున్న వాడిని నేను సఫర్ అవుతున్నానని , నాకు కూడా సకాలంలో నీరు పొందే హక్కు ఉంది అని పోట్లాడుకుంటున్నారు.

నాకు తెలుసు గుంటూరు జిల్లాలోని ఒక ప్రాంతంలో ఒక ఊర్లో ఉన్న అమ్మాయిని రెండవ ఊర్లోని ఒక అబ్బాయికి ఇచ్చారు. రెండు గ్రామాలూ ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. జస్ట్ నీటి కోసం అధ్యక్షా. పై ఊరి వారు కట్టవేసి కింది ఊరి వారికి నీరు వెళ్లకుండా చేశారు వారే నీరు వాడుకుంటున్నారు. కింద ఉన్న గ్రామం వారు వియ్యంకుడూ మరో పది మంది కలిసి పెద్దరికంగా నచ్చ చెబుతామని పై గ్రామానికి పోయారు. కాని మాటా మాటా పెరిగి, చేతులు పట్టుకుని చివరకు ఆగ్రహం కట్టలు తెగి ప్రక్కనే ఉన్న పలుగు తీసుకుని తన వియ్యంకుణ్ణి పొడిచి వేస్తే , అది ఎంత దారుణమో చూండండి? అంటే నీటికి ఎంత పతనం ఉంటుందో చూడండి. ప్రత్యేకంగా నీటితో సాగు చేసుకునే వారికి ఎంత అర్థం అవుతుందో చూడమని నేను మనవి చేస్తున్నాను. అందువల్ల ఇవన్నీ మనసులో పెట్టుకుని , మొన్న పాదయాత్ర చేసినప్పుడు చూసిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని , మనం హైయ్యెస్ట్ ప్రయారిటీ రైతాంగానికి ఇచ్చాం . అంటే గ్రామీణ ప్రాంతాలతో కూడుకున్న రాష్ట్రం మనది . మన ఎకానమి అంతా కూడా గ్రామీణ ప్రాంతాలపై, వ్యవసాయం మీద ఆధారపడి ఉంటుంది. దీనికి మంచి బూస్ట్ రావాలంటే గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగానికి బాగా నీరివ్వాలి. వాటర్ రిక్వైర్డ్. ఒక చరిత్రకారుడు అంటారు ' నీరు బంగారు ద్రావకం లాంటిది ' అని. అంటే అంత ప్రాధాన్యత ఉన్నదని. నీరు అంటే ' లిక్విడ్ గోల్డు ' . ఆ విధంగా నీరు ఇవ్వాలనే ధ్యేయంతో నీటికి పెద్ద పీట వేయడానికి తొలుదొల్త నిశ్చయం చేసుకున్నది ఈ ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. దాని అర్థం మిగిలిన రంగాలను విస్మరిస్తామని కాదు.

మొట్టమొదటి సంవత్సరం ఇరిగేషన్‌కు పట్టుదలతో, మేము వచ్చి 4 సంవత్సరాలు అయింది. అంతకు ముందు నాలుగు సంవత్సరాలవి అన్నీ లేదూ 1990 నుంచీ కూడా కావాలంటే డేటా అంతా కూడా నేను ఇక్కడకు తీసుకు రావడం జరిగింది. ఏదీ కూడా మళ్లా తీసుకు వస్తాను అనే మాట లేకుండా పట్టుకు వచ్చాను. కానీ, అవన్నీ ివివరించవలసిన అవసరం ఉంటుందని నేను అనుకోవడం లేదు.

ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం . 2008-09 సంవత్సరం బడ్జెటులో రూ. 16 వేల 500 కోట్లు ప్రొవైడ్ చేశాం . ఇంకా ఎక్కువవ కావాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసినా, డబ్బు ఒక్కటే కాదు పని చేయడానికి యంత్రాంగం ఉండాలి. యంత్రాంగం ఉన్నా , డబ్బు ఉన్నా పని చేయడానికి ఒక ప్రోగ్రాం కావాలి ఒక శ్లాబ్ వేసిన తర్వాత ోజనరల్‌గా క్యూరింగ్ కోసం 21 రోజులో ఎంతో ఉంచాలి. అది లేకుండా రాత్రి శ్లాబ్ పోసి, పొద్దున్నే గోడ కట్టేసి , ప్రాజెక్టులు కడదాం అంటే అది సాధ్యమయ్యేది కాదు. అది గంగపాలు అవుతుంది. అందువల్ల నిర్మాణంలో ఏ మాత్రం లోపం లేకుండా, గట్టి నిర్మాణం జరగాలి. ఎక్కడా కన్‌స్ట్రక్షన్‌లో కాంప్రమైజ్ అనేది ఉండకూడదనే ఉద్దేశ్యంతో షెడ్యూలు ప్రకారం పోతే , ఇంతకంటే మనకు సాధ్యం కాదనే భావంతో పెట్టాం. లాస్ట్ ఇయర్ రూ. 13 వేల కోట్లు, అంతకు ముందు రూ. 10 వేల కోట్లు , అంతకు ముందు సంవత్సరం రూ. 6,351 కోటి పెట్టాము. ఫస్ట్ ఇయర్ రూ. 3, 351 కోటి పెట్టాం . అంటే 2004-05 లో. ఈ రకంగా ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాం .

దీనికే కాకుండా ఇటీవల హౌసింగ్‌కు చాలా పెద్ద ప్రాధాన్యత ఇచ్చాము. ఎన్నడూ లేని ప్రాధాన్యత. ఈ సంవత్సరం రూ. 5,800 కోట్లు పైచిలుకు పెట్టాము. లాస్ట్ ఇయర్ రూ. 5 వేల కోట్ల

వరకూ పెట్టాం . ఈ రకంగా ప్రాధాన్యత ఇస్తూ కూడా వెల్ఫేర్ యాక్టివిటీస్‌ను మరచిపోలేదు. వెల్ఫేర్ యాక్టివిటీస్ అంటే నా దృష్టిలో, మా ప్రభుత్వం దృష్టిలో విద్యా, వైద్యాలను కలిపి ఎస్‌సి, ఎస్‌టి ,బిసి వెల్ఫేర్ కానివ్వండి వీటన్నింటికీ కూడా తగిన మోతాదులో ఎప్పటికప్పుడు పెంచుతూ , వాటిని చిన్న చూపు చూచారనే భావన కలిగి ఎవరైనా మాట్లాడవచ్చేమో గాని, అది యథార్థం కాదు. మనకు ఉన్న ఆర్థిక వనరులలో ఎప్పటికప్పుడు ఒకటి తర్వాత ఒకటి పెంచుతూ పోతున్నాము. వీటన్నిటికీ డబ్బు కావాలి. ఈ ఆర్థిక వనరులను నిర్వహించుకోవడం ఎలా? మే 14 వ తేదీ 2004 లో రాజశేఖర రెడ్డి గారికి పగ్గాలు ఇస్తే ఆయనతోబాటుగా ఏ బంగారు గనో, వజ్రాల గనో ఎవరూ ఇవ్వరు. మామూలుగా ఉన్నటువంటి తాళాలు అందుకున్నాం . రూ. 2,961 కోటి అనుకుంటా రెవిన్యూ డెఫిసిట్. ఆ రకంగా ఉన్న పరిస్థితులలో ప్రభుత్వానికి వచ్చాం . రెవిన్యూ డెఫిసిట్‌ను క్రమక్రమంగా తగ్గించి, లాస్ట్ ఇయర్ రెవిన్యూ మిగులు దశకు తీసుకువచ్చాం . ఈ సంవత్సరం రెవిన్యూ మిగులు తీసుకు వచ్చాం. దీనికి కారణం ఒక్కటే అధ్యక్షా, సమర్థవంతమైన ఆర్థిక వ్యవహారాల నిర్వహణే తప్ప , మా వద్ద సృష్టించే విధంగా మంత్రం గాని, తంత్రం గాని లేదు. లేదూ ఓ మిషను ఉంటే, ఏదో ఓ గంట కొడదామంటే అదీ లేదు.

(అంతరాయం )

నారాయణ రావు గారూ సాఫీగా మాట్లాడుకుందాం . మీకు కొంచెం ఉత్సాహం ఎక్కువ ఉంది. ఎందుకంటే భూముల విషయం కూడా ఇప్పుడు మొదలు పెడితే మీరు ఇక్కడ కూర్చోరు, గందరగోళం చేస్తారు బయటకు వెడతారు. నేను సమయం వచ్చినప్పుడు చెబుతాను. భూములు ఎవరమ్మారు? ఎవరి తాతగారి ముల్లె అనుకుని అమ్మారు? ఏ రకంగా అమ్మారు? కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఎకరం రూ. 25 వేలకు ఇస్తారా?

శ్రీ దాడి వీరభద్ర రావు : మీరు పావలాకు ఇచ్చారు అన్నీ తెలుసు.

(అంతరాయం )

శ్రీ బి. నారాయణ రావు : సంస్కారం విడచి తాత ముల్లె అదీ అనడం భావ్యం కాదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : నారాయణ రావు గారూ , మీరు చిన్న వయసులోనే మంచి పెద్ద పట్టణానికి ఛైర్మన్‌గా చేసినటువంటి వారు. అనుభవం కలిగినటువంటి వారు. విషయ పరిజ్ఞానం కలిగినటువంటి వారు. మిమ్మల్ని తప్పుగా అంచనా వేయలేను.

మ.12.20

నేను ఏమంటున్నానంటే, మేము పోజిటీవ్‌గా ఏమి చేశాం, ఏమి చేస్తున్నాం అనే ఆలోచనలు చెపుతూ ఉన్నప్పుడు. మీరు టక్‌మని లేచి, మీకు భూములున్నాయి కదా అమ్ముకోవడానికి అని అంటే. న్యాయమేనా, ఇలా మధ్యలో లేచి మాట్లాడడం ఇది సంస్కారమా చెప్పండి. నేను ఛైర్మన్ గారి పర్మిషన్ తీసుకుంటే, నన్ను కుర్చోమని ఛైర్మన్‌గారు ఆర్డర్ వేస్తే కూర్చుంటా, మీరు మాట్లాడవచ్చు.

మిస్టర్ ఛైర్మన్ః నారాయణరావు గారు వారు సమాధానం చెపుతూ ఉంటే, మీరు సప్లిమెంట్ చేసుకుంటూ పోవాలి కాని, ఇలాంటివి అవసరమా. ఇట్లాగైతే సభ జరుగుతుందా?

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, అర్థికంగా రెవెన్యూ లోటు కూడా పెద్దఎత్తున ఉన్న తరుణంలో. ఈ బాధ్యతలు స్వీకరించి ఈ 4 సంవత్సరాల కాలంలో క్రమక్రమంగా, కేంద్ర ప్రభుత్వం 12వ ఆర్థిక సంఘం సూచించిన మేరకు. మన రాష్ట్రంలో ఎఫ్.ఆర్.బి.యం 2005లో తీసుకువచ్చాం. అంతకుముందే ఆదేశాలు ఉన్నాయి. రాష్ట్రాలు ఆర్థికంగా దిగజారిపోతున్నాయని, రెవెన్యూ లోటు ఎక్కువ ఏర్పడుతుంది. ఈ డెఫిసిట్ ఫైనాన్సింగ్ అనర్థదాయకం. మీరు యఫ్.ఆర్.బి.యం పెట్టుకొని. అంటే ఫిస్కల్ రెస్పాన్సిబులిటీ బడ్జెట్ మేనేజ్‌మెంట్ చట్టం తె చ్చుకొని, మీరు నడుచుకోండి, జాగ్రత్తగా మీకు మీరే హద్దులు పెట్టుకోండని చెబితే. మన రాష్ట్రంలో 2005వరకు రాలేదు. మేము అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆలోచించి మేధావులతో సంప్రదించి. మనకు కూడా కొంత క్రమశిక్షణ ఉండాలని. ఎఫ్.ఆర్.బి.యం చట్టం పెట్టుకున్నాం. ఆ చట్టంలో స్పష్టంగా మనం ఏమి చేయవచ్చు, ఋణం చేస్తే ఏ మేరకు చేయాలి, కేంద్ర ప్రభుత్వం ఆలోచన ఏమిటి, 12వ ఆర్థిక సంఘం ఏమి చెప్పింది. ఇలా అన్నీ దృష్టిలో పెట్టుకొని నేను క్లుప్తంగా మనవిచేస్తున్నాను. 12వ ఆర్థిక సంఘం ఏమి చెప్పారంటే. క్రమశిక్షణ పాటిస్తే మీకు 5 ఏళ్లలో కలిపి సుమారుగా 6 వేల కోట్లు ఉచితంగా మీకు డబ్బిస్తాము. ఎప్పుడూ, రెవెన్యూ డెఫిసిట్‌ను తగ్గించుకోవాలి. 2009 మార్చి 31 నాటికి మిగులు చూపమనలా వాళ్లు, రెవెన్యూ లోటు లేకుండా చేయండని అన్నారు. అంటే, 2006-07లోనే మేము రెవెన్యూ మిగలు సాధించగలిగాం. 2007-08లో కొద్దిగా ఉన్నది. 2008-09లో 700 పైచిలుకు రెవెన్యూ మిగులుని అంచనా వేసి సభముందు ఉంచాం. మీరు జీరోకి తీసుకొని రమ్మంటే, మేము ఇంకా కొంచెం జాగ్రత పడి మా డిపార్ట్‌మెంట్ వాళ్ల గురించి జనరల్‌గా అందరూ ఏమంటారంటే మా స్నేహితులందరితో సహ కూడా. మీ డిపార్ట్‌మెంట్ అన్నింటికీ పేచీలు పెటుందయ్యా. ఏ కాగితం వచ్చినా అడ్డు తగులుతుంది అంటారు. జనరల్‌గా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అంటే, వచ్చే డబ్బు ఎంత, పోయే డబ్బు ఎంత, బ్యాలెన్స్ ఎంత ఉంది. మీరు చెక్కు ఇస్తే బౌన్స్ అయ్యే చెక్కులు ఇవ్వవద్దు అని ముఖ్యమంత్రిగారి అదేశాలు, పెద్దలందరి అదేశాలు ఉన్నాయి. గనుక వాళ్లు, చెక్కులు ఇచ్చేటప్పుడు బ్యాంకులో డబ్బు ఉందా లేదా. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి వేరే ఉద్దేశం ఏదిలేదండి. అభ్యంతర పెట్టడం కాదు. వారి కార్యక్రమం, వారి కర్తవ్యం ఏమిటంటే, ఇన్-ఫ్లో ఎంత వస్తుంది. ఎన్ని అంగుళాల పైపుతో వస్తుంది. ఏ రోజు ఎంత వస్తుంది వాటర్ లెవెల్. అలాగే, అవుట్ ఫ్లో ఎంత ఉండాలి. ఇన్-ఫ్లోకి మించిన అవుట్ ఫ్లో ఉంటే, కొంప మునుగుద్ది. అందువల్ల అలాలేకుండా జాగ్రత్తపడడం. అలాగే, ద్రవ్యోల్బణం అంటే ఫిజికల్ డెఫిసిట్ కూడా గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ మీద, జి.యస్.డి.పి మీద 3 శాతం మించకుండా ఉండాలని చెప్పారు. మేము, ఇప్పటికే 3 శాతానికి లోబడి గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం కూడా మేము సాధించగలిగాము. ఈ క్రమశిక్షణ ఉండి ఒక్క రోజు కూడా మా 4 సంవత్సరాల కాలంలో రిజర్వ్ బ్యాంక్ దగ్గరకు వెళ్లి ఓవర్ డ్రాఫ్ట్‌గా ఒక రూపాయి కూడా తీసుకురాలేదు. ఓవర్ డ్రాఫ్ట్ మర్చిపోండి అది సెకెండ్ ఫేజ్. ఫస్ట్ ఫేజ్, వేస్ అండ్ మీన్స్ ఉంటుంది. సుమారు మన రాష్ట్రానికి రు.800 కోట్లు సుమారుగా ఉంటుంది. ఆ సొమ్మును మనకు ఎప్పుడు కావాలన్నా, ఒక సంవత్సరమో, రెండు సంవత్సరాలో వాడుకోవచ్చు దానికి రిస్ట్రిక్షన్ ఉండదు. కాని వడ్డీ మాత్రం కట్టాలి, అది ఒక వెసులు బాటు మాత్రమే. ఆ వెసుబాటును కలిగించినా కూడా మేము ఒక

క్రమశిక్షణను పెట్టుకొని. ముఖ్యమంత్రిగారు మేము, మా మంత్రివర్గం ఆలోచించుకొని. మనం ఆ ఫెసిలిటీని వాడుకోకుండా మన వ్యవహారాలను మనం నిర్వహిద్దాం. ఫెసిలిటీ ఉన్నదికదా అని మనం వ్యవహరించవద్దనే మాటతో. కట్టుబాటుగా ఈ 4 సంవత్సరాలలో వేస్ అండ్ మీన్స్ క్రింద ఒక్క రూపాయి గాని, ఓవర్ డ్రాఫ్ట్ అనే ప్రశ్నే లేకుండా నిర్వహించగలిగాము కాబట్టే. సుమారుగా రు.6 వేల కోట్లు మనకు వస్తుంది. దీంట్లో, రెండు రకాలు ఇంట్రస్ట్ మార్జిన్ కొంత, కంప్లీట్‌గా మనకు క్యాష్‌గా ఇచ్చే గ్రాంటు. ఇది కాకుండా, కేంద్రం నుంచి వచ్చే డబ్బును కూడా కొందరు మాట్లాడుతున్నారు. మీరు ఇంకా గట్టిగా పట్టు పట్టడంలేదు. మీరు కేంద్రం నుంచి ఇంకా ఎక్కువ గ్రాంటు పట్టుకు రావాలి. 35 మంది మన రాష్ట్రం నుంచి పార్లమెంట్ సభ్యులు ఉంటే. ఈ 35 మందిని బేస్ చేసుకొని అక్కడ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీగా తయారైయింది. ఆ పెద్ద పార్టీ సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తుంది. మీరు గట్టిగా ఉంటే, ఇంకా డబ్బు వస్తుంది అంటారు. మేము మెతకగా ఉండము కాని, ఈ 35మందిని అడ్డంపెట్టి, డిల్లీలో ఉన్న నాయకత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయడం గాని, అనుచితంగా వత్తిడి చేయడం గాని, ఎప్పుడూ చెయ్యం. రాష్ట్రానికి కేంద్రానికి ఉండాల్సిన సంబంధబాంధవ్యాల విషయంలో, ఇప్పుడు దేశం అదృష్టం, మా అధృష్టం కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో సంకీర్ణం ఉంది. వి.పి.సింగ్‌గారు ప్రధాన మంత్రిగా ఉన్నరోజుల్లో నేను మంత్రిగా ఉన్నాను. మురార్జిదేశాయి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడూ నేను మంత్రిగా ఉన్నాను. అప్పుడూ కూడా వారికి మాకు ఏ వివాదం ఉండేది కాదు. కేంద్ర రాష్ట్ర సంబంధాలను చాలా గౌరవించే వాళ్లం. ఆలాంటి సంస్కృతి కలిగిన పార్టీ కాబట్టే ఇంతకాలం నడుస్తోంది. ఇప్పటికి 122 ఏళ్లు అయ్యింది. ఇంకా భగవంతుడు నాలాంటి వాళ్లను ఎంతమందిని చూడాలో. ఎన్నేళ్లు జరుగుతుందో తెలియదు. అంత చరిత్రకలిగిన పార్టీ కాబట్టి. మనకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కూడా తగు రీతిలో సహాయం చేస్తూవుంది. నేను ఇందాక చెప్పానే రు.6 వేలని, కేంద్ర నుంచి రూ.1574 కోట్లు వడ్డీ రాయితీ, రు.1889 కోట్లు రుణ మాఫీ పొందాం. 2007-08 సంవత్సరంలో కూడా రెవెన్యూ నిధులు కొనసాగడం ద్రవ్య లోటు అదుపులో ఉండడం వల్ల మరో రు.700 కోట్లు ఋణ మాఫీ, రు.550 కోట్లు వడ్డీ రాయితీ సదుపాయం రాబోయే ఆర్థిక సంవత్సరానికి పొందుతాము. వీటి డీటెయిల్స్ లేవు సుమారుగా చెప్పాను. తెస్తునటువంటి అప్పులను గురించి చాలా మంది మాట్లాడుతూ ఉంటారు. మీ అప్పులు చాలా పెరిగిపోయాయి. అప్పులు తెచ్చి పప్పుకూడు తింటున్నారని. మేము చెపుతున్నాము అది పాత కథ. ఇప్పుడు క్రొత్త అధ్యాయంలో రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత. తెచ్చే ప్రతి రూపాయి కూడా సంపద సృష్టించడానికి, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టి, క్యాపిటల్ ఎసెట్స్ క్రియేట్ చేయడానికి వాడుతున్నాం తప్పా. తెచ్చే లోన్‌ని, పాత లోన్ల మీద ఇంట్రస్టు కట్టడానికి లేకపోతే సరదా కార్యక్రమాలకోసం ఎన్నడూ మేము వాడలేదు. మీకు కావలసిన సఫిషియంట్ డేటా నా దగ్గర ఉంది. ఈ డేటా ప్రకారంగా మేము ఏనాడూ కూడా అతిక్రమించకుండా వ్యవహారం చేస్తున్నాం. ఈ సందర్భంలో మన మిత్రులందరికీ ఆసక్తిదాయకంగా ఉంటుంది కాబట్టి చెప్పాను. మన సంగతి సరేనయ్యా మన ప్రక్క రాష్ట్రాలు ఎట్లా ఉన్నాయి ఏమిటనేది. ప్లానింగ్ కమీషన్ దేశం మొత్తం మీద ప్లాన్ సైజ్‌ని అప్రూవ్ చేసినటువంటి వాళ్లు. వాళ్లకు రాజకీయాలతో సంబంధం లేదు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. కేంద్రంలో క్రొత్తవారు వస్తూ ఉంటారు, పాతవాళ్లు పోతూవుంటారు. ఈ పార్టీ ఆపార్టీ అనికాదు. ప్లానింగ్ కమీషన్‌కి ఒక విశిష్టమైన స్థానం ఉంది. రాష్ట్రాల ప్రణాళికలను చాలా స్క్రుటినైజ్ చేసి. రాష్ట్రాలు చూపించే వనరులను నమ్మరు వారు, జల్లెడపట్టి నిర్ధారణ చేసి ప్లాన్ సైజ్‌ని అప్రూవ్

చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 2004-05లో రు.12,790 కోట్లుతో ప్రణాళికను ఆమోదించిడం జరిగింది. 2005-06లో రు.17,651 కోట్లతో, 2006-07లో రు.20,000 కోట్లతో, 2007-08లో రు.30,500 కోట్లతో మేము ప్రపోజ్ చేశాము. సారీ ఇది అయిపోయింది. వచ్చే సంవత్సరం అంటే 2008-09కి మేము ప్రణాళిక ఇంకా వారి దగ్గర ఆమోదం పొందలేదు. బడ్జెట్‌లో మాత్రం రు.43,000 కోట్లు కేంద్ర స్కీమ్స్ క్రింద వచ్చేది రు.5000 కలిపితే మొత్తం రు.48,000 కోట్లు అవుతుంది. ఉత్తర ప్రదేశ్ చాలా పెద్ద రాష్ట్రం. ఈ 4 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ మొదటి రాష్ట్రంగా ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్తాన్, బీహార్, వెస్ట్ బెంగాల్, అన్ని రాష్ట్రాల కంటే కూడా ప్లానింగ్ సైజ్‌లో మన రాష్ట్రం అగ్రస్థానాన ఉంది. అలాగే వాటిని ఇంప్లిమెంట్ చేయడంలో కూడా మనము ఎవరికంటే తీసిపోము.

మ.12.30

మిత్రులు నిన్న ఎవరో మాట్లాడుతూ ఒక మాట అన్నారు ఏదో ముంతలో నెయ్యి పెట్టుకుని అది ఉన్నది అనుకుని రోశయ్యగారు తపన పడుతుంటారు అని . ఇయర్‌వైజ్ కంపారిజన్ ఊర్కే కంజక్షన్ కోసం చెబుతున్నాను. 1999-2000లో బడ్జెట్ మొత్తం కూడా 25,264 కోట్లు, అలాగే ఎక్స్‌పెండీచర్ ఎక్స్‌క్లూడింగ్ వేస్ అండ్ మీన్స్ 22 వేల766 కోట్లు, 2000-2001లో మొత్తం స్టేట్ ఎక్స్‌పెండీచర్ 33,476 కోట్లు, ఖర్చు పెట్టింది 28 వేల 119 కోట్లు అంటే 84 శాతం అవుతుంది. 2001-2002 లో బడ్జెట్ 35 వేల 824 కోట్లు కాని ఎక్స్‌పెండీచర్ 31 వేల74 కోట్లు. 2002-2003 లో మొత్తం బడ్జెట్ 39 వేల 420 కోట్లు కాని ఎక్స్‌పెండీచర్ 34 వేల 373. 2003-2004లో 43,480 కోట్లు బడ్జెట్ కాని ఎక్స్‌పెండిచర్ 41వేల 500 కోట్లు, షార్టు కమింగ్స్ ఉంటాయి, పర్సెంటేజ్ లెక్కవేస్తే 84 is the lowest 87 రెండు సంవత్సరాలు, 1990 ఒక సంవత్సరం, 1995 ఒక సంవత్సరం . అంటే బడ్జెట్‌లో ఉండే ప్రకారంగా మీరు ఖర్చు పెడతారా? మేం ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తాం . అలాగే గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు కూడా పని చేయలేదని నేను అనను. అన్నా చేసినా కూడా కొంత షార్ట్ కమింగ్స్ ఉన్నాయి, ఊర్కే కంపారిజన్ కోసం చెబుతున్నాను. అలాగే మేం వచ్చిన తర్వాత 2004-2005లో రూ.51వేల 142 కోట్లు, ఖర్చు రూ.45 వేల 747 కోట్లు. 2005-2006 లో రూ.55,331కోటి, ఖర్చు రూ.48,628 కోట్లు. 2006-2007లో రూ.63,528 కోట్లు, ఖర్చు రూ. 56,502 కోట్లు. 2007-2008 లో బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారంగా ఎందుకంటే ఇంకా మార్చి దాకా రాలేదు కాబట్టి రూ . 80,997 కోట్లు, ఎక్స్‌పెండిచర్ మార్చి 31వతేదీ అయిన తర్వాత కరెక్టు లెక్కలు వస్తాయి, ఆ ఎక్స్‌పెండీచర్‌ని చూపించగల్గుతాం . 2008-2009లో బడ్జెట్ ప్రపోజల్స్‌లో మేం ఎస్టిమేట్ చేసింది 1,00,437 కోట్లు . దీన్ని బట్టి ఎలా క్రమ క్రమంగా రాష్ట్రంలో ఆదాయం అభివృద్ధి అవుతుంది, అలాగే ఖర్చు పెట్టేటప్పుడు కూడా ఎవరికంటే కూడా మా తప్పు కూడా లేకుండా ఖర్చులను కూడా సాధ్యమైనంత వరకు మేం జాగ్రత్తగా ఖర్చు పెట్టేదానికి ప్రయత్నం చేస్తూ వస్తున్నాం . అంతే కాకుండా చాలా అప్పులు తెచ్చాం అంటున్నారు? వీరభద్రరావుగారు కూడా వినాలి చాలా అప్పులు తెచ్చారు అని మీరు కూడా ఒక మాట అన్నట్టుంది . 1999-2000లో నెట్ బారోయింగ్స్ అంటే ఇంట్రస్ట్ ఆ సంవత్సరం కట్టవలసింది పోను తెచ్చిన వాటిలో నెట్ బారోయింగ్స్ ఎంత అంటే రూ . 5 వేల 209 కోట్ల 2 లక్షలు, దాంట్లో నుంచి క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంత పెట్టారు అది ప్రధానం 19 వందల 92 కోట్ల 22 లక్షలు. నెట్ బారోయింగ్స్ తెచ్చిన అప్పేమో 5 వేల 209 కోట్లు దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద పెట్టింది 19 వందల 92 అంటే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద పర్సెంటేజ్ లెక్కేస్తే 38.25 .

అలాగే 2000-2001లో వారు తీసుకు వచ్చినటువంటి ఋణం నెట్‌లోనూ 6 వేల 5 వందల 36 కోట్ల 92 లక్షలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 2 వేల 7 వందల 23 కోట్ల 53 లక్షలు. 2001-2002లో 6 వేల 841 కోటి 26 లక్షలు, ఖర్చు పెట్టింది 3 వేల 90 కోట్ల 96 లక్షలు . 2002-2003 లో 7 వేల 590 కోట్ల 98 లక్షలు అప్పు తెచ్చారు, అందులో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద 3 వేల 796 కోట్ల 7 లక్షలు మాత్రమే పెట్టారు . 2003-2004 లో 8 వేల 686 కోట్ల 93 లక్షలు నెట్ బారోయింగ్స్, దాంట్లో ఖర్చు పెట్టింది 15 వేల 853 కోట్ల 65 లక్షలు. పర్సెంటేజ్ లెక్క వేసుకుంటే మొదటి సంవత్సరం 38.25 క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్, రెండవ సంవత్సరం 41.66 , మూడవ సంవత్సరం 45.18. 2002-2003 లో 50 శాతం తర్వాత వళ్లా 48 , 45 ఎప్పుడు కూడా తెచ్చినటువంటి నెట్ బారోయింగ్స్‌ని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ కోసం ఖర్చు పెట్టలేదు . అందువల్ల జరిగిందేమిటంటే అంతకు ముందు రూపాయి విలువున్నటువంటి ఆస్తులు మనకున్నట్లయితే ఈ నిర్వహణ వల్ల తెచ్చిన అప్పుని మన రెవిన్యూ ఖర్చుల కోసం, సరదాల కోసం, ఇతరత్రా కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టుకున్నందు వల్ల వడ్డీ కట్టడం కోసం కానివ్వండి, ఎందుకైనా కానివ్వండి ఖర్చు పెట్టుకున్నందు వల్ల రూపాయికి ఉండవలసినటువంటి ఆస్తిని ఎప్పుడు కూడా రాష్ట్రం కానీ దేశం కానీ ప్రపంచంలోని ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పేది అప్పు ఆస్తి అభివృద్ధి చెందే దేశాలలో అప్పు తేకూడదని కాదు, తెచ్చుకోండి కానీ మీ ఆస్తుల విలువలు జాగ్రత్తగా చూసుకోండి, ఏ పరిస్థితులలో కూడా ఆస్తి విలువ కొంచెం ఒక పైస ఎక్కువ ఉండాలి , ఒక పైస అప్పు తక్కువ ఉండాలి . కానీ ఆ పీరియడ్‌లో దురదృష్టం ఏమిటంటే అప్పేమో పెరిగింది, ఆస్తి విలువ పడిపోయింది, ఒక స్టేజిలో 46 పైసలకు పడిపోయింది, మళ్లీ సరిదిద్దుకొని 63 పైసలతో ఎండ్ అయింది . ఇప్పుడు మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 2004-2005లో 7 వేల 622 కోట్ల 93 లక్షలు తెచ్చాం, దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 5 వేల 414 కోట్ల 23 లక్షలు అంటే పర్సెంటేజ్ వైజ్‌గా 71.03 అది మొదటి సంవత్సరం, మొదటి సంవత్సరంలో కూడా రెండు మాసాలు అయిపోయిన తర్వాతది . 2005-2006 లో 4 వేల 14 కోట్ల 34 లక్షలు మాత్రమే తీసుకు వచ్చాం . నేను ఒక మాట మనవి చేస్తున్నాను ముఖ్యంగా వీరభద్రరావుగారికి ప్రత్యేకంగా మేము అప్పు తెచ్చేదానికి ఒక ఎలిజిబిలిటీ ఉంటుంది . ఏ సంవత్సరానికి ఆ సంవత్సరంలో FRB చట్టం ప్రకారంగా ప్లానింగ్ కమిషన్ కూడా ప్లాన్ అప్రూవ్ చేసేటప్పుడు ఈ సంవత్సరం మీరు 8 వేల కోట్లు తెచ్చుకోవచ్చు, 9 వేల కోట్లు తెచ్చుకోవచ్చు అని ఒక సీలింగ్ పెడతారు. అయితే అంతవరకూ అవసరం ఉంటే తప్ప అప్పు తేకూడదనేది మా ఉద్దేశ్యం . సాధ్యమైనంత వరకు మన వనరులతోనే బాగు చేసుకుందాం . అందుకనే 2005-2006లో 4 వేల 14 కోట్ల 34 లక్షలు మాత్రమే తీసుకువచ్చాం . ఆ సంవత్సరం మాకు 8 వేల కోట్ల వరకు వెళ్లి అప్పు తెచ్చుకునేందుకు మాకు ఆస్కారం ఉంది . దాంట్లో ఖర్చు పెట్టిన క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ తెచ్చిన అప్పే కాకుండా రాష్ట్ర ఆదాయం నుంచి కూడా కలిపి 7 వేల 661 కోటి 68 లక్షలు ఖర్చు పెట్టాం . అంటే క్యాపిటల్‌లో వస్తుంది కదా రాష్ట్రంలో ఖర్చు పెట్టింది 190.86 శాతం . ఎక్కడ 48 , 47, 41, ఎక్కడ 190.86 దయచేసి ఆలోచించమని కోరుతున్నాను . 2006-2007లో 5 వేల 13 కోట్లు మాత్రమే తీసుకు వచ్చాం . ఆ సంవత్సరం కూడా మాకు 8 వేలు, 9 వేల కోట్ల వరకు లిమిట్ ఉంది . కానీ లిమిట్ ఉంది కదా అని వాడుకోవడానికి ప్రయత్నం చేయలేదు . కానీ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 9 వేల 904 కోట్లు . పర్సెంటేజ్ వైజ్‌గా 197. 53 శాతం . 2007-2008లో రెవైజ్డ్ ఎస్టిమేట్స్ 8 వేల 466 కోట్ల 54 లక్షలు తెచ్చాం . ఖర్చు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 12 వేల 912 కోట్ల 33 లక్షలు, పర్సెంటేజ్ వైజ్‌గా 152.51 ఇంకా ఒక రెండు మూడు నెలల లెక్క కలవాలి దీంట్లో, కలిస్తే డెఫినిట్‌గా పర్సెంటేజ్ మరియు ఎక్స్‌పెండిచర్ పెరుగుతుంది .

అలాగే 2008-2009 బడ్జెట్ ఎస్టిమేట్స్ మేం తెచ్చుకునే దానికి అవకాశం ఉన్నటువంటిది 9 వేల 705 కోట్ల 14 లక్షలు, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బడ్జెట్‌లో ప్రపోజ్ చేసింది 17 వేల 851 కోటి 84 లక్షలు, ఇది పర్సెంటేజ్‌గా వర్క్ చేస్తే 183.94. ఈ రకంగా కంపారిటివ్‌గా గతంలో ఎలా జరుగుతుండేది అది దృష్టిలో పెట్టుకుని మనం మెరుగు పరచాలి, నిన్నటికంటే ఈ రోజు బాగుండాలి, ఈ రోజు కంటే రేపు బాగుండాలి అనేదే మా తపన తప్ప మరొక్క మాట కాని మరొక్క ధోరణి కూడా కాదు . మీకు సోషల్ వెల్ఫేర్ కాని , బి.సి వెల్ఫేర్ కాని, ఎడ్యుకేషన్ కాని ఒక అపప్రధ ఉంది . చట్టరికంలో చాలా ఎక్కు వ ప్రచారం వస్తుంది ఈ ప్రభుత్వం బి.సి వెల్ఫర్‌ను విస్మరించింది, ఎస్.సి వెల్ఫేర్‌ను విస్మరించింది, అసలు సంక్షేమ రంగాన్నే విస్మరించింది. వెనక మేం ఇచ్చినట్లుగా రూ. 75 /- పెన్షన్ ఇవ్వకుండా వీళ్ల రూ.200/- చేశారు తగ్గించారు, రూ. 75/-ని రూ.200/- గా తగ్గించామని, చాలా అన్యాయం చేస్తున్నారు, మేం 15 లక్షలు 16 వేలకి ఇచ్చే వాళ్లం, రాజశేఖర్ రెడ్డి వచ్చి 49 లక్షల 87 వేలకి ఎంత తగ్గించాడో చూడండి అని విచారణ చేసే వాళ్లు, విమరించేవాళ్లు ఉన్నారు . కాని వాస్తవాలు ఆ విమర్శలకు సమాధానంగా, అర్ధరహితమైనటువంటి, ఆధార రహితమైనటువంటి విమర్శలు . బి.సి వెల్ఫేర్ తీసుకుంటే 2000-2001లో బహుశా బోరింగ్‌గా ఉంటుందేమో ఒక పని చేస్తాను మీ అనుమతితో వాళ్ల నాలుగు ఏళ్ల అకౌంట్సు, మా నాలుగు ఏళ్ల అకౌంట్సు చెప్పేస్తాను . బి.సి వెల్ఫేర్ 988 కోట్లు, వాళ్లని మ రి నాలుగు ఏళ్లు ఇచ్చారు బాగా పెరిగిన తర్వాత బాగా అనుభవ ం వచ్చిన తర్వాత 988 కోట్లు. మేం ఈ నాలుగు ఏళ్లలో అంటే మా తొలి ప్రయత్నం, వారిదేమో బాగా అనుభవం గడించిన తర్వాత చివరి నాలుగేళ్లు .

శ్రీ బొమ్మిడి నారాయణరావు:- మీది తొలి ప్రయత్నం ఎలా అవుతుంది . మీది 13 సంవత్సరాల అనుభవం .

మిస్టర్ ఛైర్మన్:- నారాయణరావు గారు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగు ఏళ్లు .

శ్రీ కె.రోశయ్య:- నారాయణరావుగారు నేను కొత్తగా మంత్రిని అయ్యాను అని చెప్పడం లేదు . మీ దయవల్ల ఆంధ్ర దేశం ప్రజల దయవల్ల 1979 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో ఏదో చిన్నదో *పెద్దదో మంత్రిగానే ఉంటున్నాను . నాకు కొత్త అని చెప్పలేదు . నేను చెప్పిందల్లా ఒకటే రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి నాలుగేళ్లకి, ఇంకా నాలుగేళ్లు అయిన తర్వాత మొదటి నాలుగేళ్లు అనను కదా?* నారాయణరావుగారు అంటే వాస్తవాలు మీరు వినడానికి ఇష్టపడరు. నారాయణరావుగారికి ఒక మాట చెప్పదల్చుకున్నాను. గురువుగారికి అవసరమైనప్పుడు స్నేహితుడిగా మీరు నాకు సమాధానం చెప్పడం కాదు, సవరించే హక్కు కూడా వుంటుంది . అమెరికన్ ఎలక్షన్స్ తమరికి తెలుసు కదా, మనలాగా నాలుగు జెండాలు, ఎనిమిది జెండాలు, పదహారు జెండాలు వుండవు, టూ పార్టీ సిస్టం వుంటుంది .

మ.12.40

డెమాక్రటిసు, రిపబ్లికన్ అని. ఇప్పుడు ఇంకా ఎలెక్షన్ ప్రారంభం కాలేదు. ఇప్పుడేదో ఏపార్టి తరుపున ఎవరు అభ్యర్థి కావాలంటే హిల్లరీ, ఒబామా. మనవాళ్లు అంటే ఇక్కడి నుంచి వెళ్లినటువంటి

మన తెలుగు వారు కొందరు మీరు హిల్లరీని సపోర్టు చేయాలని బాహాటంగా, అక్కడ వున్నటువంటి వారికి విజ్ఞప్తి చేశారు. నేను చెప్పింది చాలా జాగ్రత్తగా చెబుతున్నాను. మనవాళ్లు అక్కడ వున్నటువంటి తెలుగు **NRIs**ను కూడగట్టారు. సాధారణంగా మా సిద్ధాంతమేమిటంటే ఏ దేశానికి వెళ్లితే ఆ దేశంలో పౌరులుగా వుండాలి తప్ప మనకు ఓటు వుంటే వేస్తాం లేకుంటే లేదు. కాని ఆ దేశంలో వున్నటువంటి విభేదాల్లో మనం కూడా కుమ్మేసుకోవడం మంచి పద్ధతి కాదు. ఏమైనా అది మా ఆలోచన. కొందరి ఆలోచన మరొకరకంగా వుండొచ్చు. మనం హిల్లరీని గెలిపిస్తే, బిల్ క్లింటన్‌ను మనమే గెలిపించాం . హిల్లరిని కూడా మనమే గెలిపిస్తాం అనుకుని హిల్లరీ, హిల్లరీ, హిల్లరీ అన్నాం . పాపం ఆవిడ అసలు పార్టీ నామినేషన్ వచ్చేట్టులేదు. మనవాళ్లు ఎప్పుడైతే హిల్లరీ అన్నారో, అక్కడ ప్రజలందరూ కూడా ఒబామా, ఒబామా అన్నారు.

(నవ్వులు)

శ్రీ కె.రోశయ్య : అందువల్ల అధ్యక్షా ...

(అంతరాయం, నవ్వులు)

శ్రీ దాడి వీరాభద్రారావు: మన వాళ్లే కాదు, అందరూ సపోర్టు చేశారు.

శ్రీ కె.రోశయ్య : వీరభద్రరావు గారు, మీ పార్టీ ఆలోచనతో విభేదించి మీరు ఒబామాకు సపోర్టు ఇస్తే, సంతోషం . అధ్యక్షా, మొదటి నాలుగేళ్లు మేము 1512 కోట్లు పెట్టాం . సోషల్ వెల్ఫేర్‌కు వారి చివరి నాలుగేళ్లు 244 కోట్లు, మా రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వంలో మొదటి నాలుగేళ్లకు 4151 కోటి. గిరిజన సంక్షేమము గతములో 1267 కోట్లు, మా పిరియడ్‌లో 2181 కోటి. మైనారిటి వెల్ఫేర్ 151 కోటి వారి పిరియడ్‌లో, మా పిరియడ్‌లో మైనారిటి వెల్ఫేర్‌కు 277 కోట్లు. మహిళా, స్త్రీ సంక్షేమము 1246 కోట్లు వారి పిరియడ్‌లో, మా పిరియడ్‌లో 2451 కోటి. మొత్తం వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌కు 6,096 కోట్లు వారి పెడితే పైన చెప్పినట్లు వివిధ కార్యక్రమాలకోసం, మేము 10572 కోట్లు పెట్టాం .

(చప్పట్లు)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఒక చిన్న సబ్‌మిషన్, మొత్తం బడ్జెటులో దేనికి ఎంత పర్సంటేజి కేటాయించారో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: చూడండి నాదగ్గర వున్నటువంటి data మొత్తం ఇస్తున్నా. దీంట్లో పర్సంటేజి ఇవ్వలేదు. నా దగ్గర calculator లేదు. మీరు, you are a learned man, మీ దగ్గర calculator వుంటే calculation వేసుకొండి. నేను అంకెలు చెప్పినపుడు తప్పు చెబితే ప్రమాదం . పొరపాటు. కాని అట్లాంటి పని చేయను. నాకు, మా డిపార్టుమెంటు వారు పర్సంటేజి ఇచ్చిన వాటిలో చెప్పాను. ఇందులో లేదు. కనుక నెక్స్ట్ అవసరమైనప్పుడు తప్పకుండా ఇస్తాను. దానికేముంది.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అంత, అంటే మీలాగ ఏకసంధాగ్రాహులు ఎవరూలేరు. మీలాగ మావాళ్లు కూర్చొన్న చోట పర్సంటేజిలు చెప్పమంటే చెప్పలేరు. మీరు ఆ రకమైనటువంటి సామర్థ్యం కల్గినోళ్లు.

(అంతరాయం)

యాదగిరికి exemption వుంది. అధ్యక్షా, ప్రధానమైనటువంటి కార్యక్రమాలకోసం ముఖ్యంగా ఇరిగేషన్, ప్లాన్‌వైజ్ చెబుతున్నాను. వాళ్లు ఆ నాలుగేళ్ల లోపల అంటే 2000-01 నుండి 2003-04 వరకు కూడా 5,984 కోట్ల పెట్టుబడి వారిది. మా పెట్టుబడి ఈ నాలుగు సంవత్సరాలల్లో రూ. 32,387 కోట్లు. ఇంకా 2008-09 కలపలేదు. 2007-08 వరకే ఇది. హౌసింగ్ విషయానికి వస్తే ప్లాన్ క్రింద 743 కోట్లు వారిది, మాది 6,328 కోట్లు. అగ్రికల్చర్ అండ్ అలైడ్ సర్వీసెస్ వారి నాలుగేళ్లల్లో 3,791 కోట్లు, మా నాలుగేళ్ల పిరియడ్‌లో 6,818 కోట్లు.

ఎడ్యుకేషన్ ఇప్పటివరకు చాలా మంది రామిరెడ్డిగారు, మోహన్‌రెడ్డిగారు, సుబ్బారెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, సుధాకర్ రెడ్డి గారు, చాలామంది విద్యాధికులైనటువంటి వారు వున్నారు.అంటే ఉపాధ్యాయ నియోజకవర్గంనుంచి వచ్చిన వారికి గాని, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుంచి వచ్చిన వారికిగాని, వారందరికి, పెద్దలు చుక్కారామయ్య గారు, వారందరికి ఎడ్యుకేషన్ బాగా పెరగాలి. స్టాండర్డ్స్ బాగా పెరగాలి. ఈ దేశము విద్యా వంతుల దేశముగా మారాలనే తపన ఎప్పుడు వుంటుంది. ఆ తపనలో మేము ఏకీభవిస్తూ, మేముకూడా ఆ దిశలోనే ఆలోచిస్తున్నాం . కానీ మనం ఆశించిన రీతిలో ఫలితాలు ఇంకా రావడం లేదు. It will take some time. ఎడ్యుకేషన్‌కు వారు నాలుగేళ్లల్లో రూ. 16,068 కోట్లు పెట్టారు. మేము ఈ నాలుగేళ్లలో రూ. 23,734 కోట్లు పెట్టాం . హెల్త్‌కు ముఖ్యంగా నాలుగేళ్లల్లో రూ . 5,582కోట్లు పెట్టారు. మేము నాలుగేళ్లల్లో రూ. 7,713 కోట్లు పెట్టాం.

ఇంతే కాకుండా హెల్త్‌కు సంబంధించి బహుశా appropriate అనుకుంటున్నాను. రాజశేఖరరెడ్డి గారు ఈ సంవత్సర కాలంలో, ఎగ్జాక్టుగా ఈ ఫైనాన్సియల్ ఇయర్‌కు కాదు. అంటే 2007-08, 2008-09కూడా కలిసి వస్తాయి. నాలుగు యూనివర్సిటీలు క్రొత్తగా ఇవ్వడం జరిగింది. మెడికల్ కాలేజిలు వంద సంవత్సరాలకాలము నాటి చరిత్రను తిరిగవేసి చూస్తే, నైజాం హయాంలో గాని, ఆంధ్ర ప్రాంతములో బ్రిటీష్ వారు కాని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గాని, ఆంధ్ర ప్రదేశ్ గా ఏర్పడిన తరువాత గాని లెక్కవేస్తే, గవర్నమెంటు సెక్టారులో వున్నవి 11 మెడికల్ కాలేజిలు మాత్రమే. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా అయిన తరువాత ఇప్పుడు ఐదు గవర్నమెంటు సెక్టారులో మెడికల్ కాలేజిలు వచ్చినాయి. నాకు పంజాబ్‌లో సం ఫ్లీ అని ఒక ఆయన వున్నారు. మంత్రి. చాలా కాలంగా స్నేహితుడు. ఒక రోజు ఆయన ఇక్కడికి వస్తే కలిసి, ఈ ప్రోగ్రాం గురించి చెబితే, ఆయన Do you want me to believe? అన్నాడు. నేను నీకు తప్పెట్లా చెబుతానంటే, లేదు రోశయ్య గారు, I am not able to imagine, I have been looking after the finance for a long time. అసలు ఎట్ల సాధ్యమైంది. ఇన్ని మెడికల్ కాలేజీలు ఒక సంవత్సరం ఎట్లా పెడతారని. కడపలో ఒక మెడికల్ కాలేజి వచ్చి function చేస్తుంది. రెండు ఆదిలాబాద్ జిల్లా వెనుకబడినటువంటి జిల్లా అక్కడ ఒక మెడికల్ కాలేజీ ఇచ్చాం . ప్రకాశం జిల్లాలో ఒక మెడికల్ కాలేజి ఇచ్చాం . శ్రీకాకుళం లో మరొకటి ఇచ్చాం . అంతేకాకుండా latestగా మన చెస్ట్ ఆసుపత్రిలో 750 పడకలు కల్గినటువంటి హస్పిటల్. నిలోఫర్‌లో మరొక 200 పడకలు ఎక్స్‌టెన్షన్, ఇవ్వన్ని కూడా వింటూవుంటే నాకు కూడా అనిపిస్తుంది. ఇవ్వన్ని కూడా మన గవర్నమెంటు చేసిందేనా అని. ఇన్ని ఇచ్చామా, ఎలా సాధ్యమైంది. వైజాగ్‌లో సూపర్ స్పెషాలిటి, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటి, గుంటూరులో సూపర్ స్పెషాలిటి,

కర్నూలు, ఇలా చెప్పాలంటే ఎన్నో చోట్ల మెడికల్ అండ్ హెల్త్ లో పురోగతి జరిగింది. 108 అంటే చాలా మందికి ఇది ప్రవేటుది అని అనుకుంటున్నారు. గవర్నమెంటు fundingలో ప్రతి వంద రూపాయలకు 90 రూపాయలు ఇస్తుంది నికరంగా expenditureలో కూడా. వాహనాలు 95%. వాహనాలు మనమే కంప్లీటుగా మనమే కొనిచ్చాం. మనచేతిలో లేవు. మన చేతిలో వుంటే పాడైపోతాయి అంత కంటే ఇంకేమి లేవు.

(నవ్వులు)

వీరభద్రరావుగారు మీకు కూడా తెలుసు కదా. మేము వచ్చే సరికి...

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రభుత్వం తాలుకూ efficiencyని పెంచి మన చేతుల్లో వుంచుకొని నడపాలి కాని, మనకు efficiency లేదు కాని అని ఎవరికో అప్పజెప్పేస్తుంటే ఎలాగండి?

మ.12.50

శ్రీ కె. రోశయ్య : చాలా రియలిస్టిక్‌గా ఉండాలని ప్రయత్నం చేస్తున్నాం. హైపోతిటికల్‌గా మాట్లాడి మేమేదో ఆకాశంలో విహరిస్తున్నామని అనుకోవడం లేదు. ఉన్నదున్నట్లు మాట్లాడుతున్నాం. మా గవర్నమెంటుకు వచ్చే సరికి రాయలసీమలో కర్నూలులో పెద్ద హాస్పిటల్ ఉంది. మీకు కూడా తెలుసు. 54 వెహికిల్సు రాళ్ల మీద కర్రలు పెట్టుకుని పని చేయడం లేదు. ఏంటయ్యా అంటే అక్కడొక వర్కుషాపు ఉందట. ఏం చేస్తున్నారంటే, వర్కుషాపుంది, జీతాలు తీసుకుంటున్నారు మామూలుగా. పనేం లేదు. డ్రైవర్లు ఎక్కడో ఉంటున్నారు. వారికీ తెలుసు. మనం చాలా అంబులెన్సెస్ పెట్టాం. అన్నీ సక్రమంగా పని చేస్తున్నాయని చెప్పగలమా? నేను అడ్మిట్ చేస్తున్నాను. ఏదైనా కాల్ వస్తే డ్రైవరు టీకి వెళ్లాడని అంటారు. ఒకవేళ డ్రైవరు ఉంటే టైర్లలో గాలి లేదండీ అంటాడు. అదీ కాకపోతే నాలుగు టైర్లలో ఒకటి బాగా లేదండీ, కొత్తది తెచ్చి వెయ్యాలీ అంటాడు. ఈలోగా పేషెంటు ఏమైపోతాడు? అందుకనే పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ ప్రిన్సిపుల్‌తో కలిసి చేస్తున్నాం. గవర్నమెంటు, సత్యం ఫౌండేషను జాయింట్‌గా చేస్తున్నాం. వాళ్ల వద్ద వండర్‌ఫుల్ టెక్నాలజీ ఉంది. మనం ఫైనాన్షియల్ సపోర్టు ఇస్తున్నాం. వెహికిల్సు ఇస్తున్నాం. 108 తరపున ఏవరేజ్ లెక్క వేస్తే రోజుకి 30 వేల కాల్స్‌కి రెస్పాండ్ అవుతున్నారు. కొన్ని వేల మందిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన పరిస్థితి ఉంది. అది చాలదని, 104 సర్వీసులు. మీరు చెప్పారే ప్రైవేటు వారికి అప్పగిస్తున్నామని. అది కాదు. వారి టెక్నికల్ నాలెడ్జిని ఉపయోగించుకుంటున్నాం. మనమే ఆపరేట్ చేస్తున్నాం. మన డాక్టర్సు, మన స్టాఫ్ నర్సులు ఉంటారు. హోల్ డిపార్టుమెంటు ఉంటారు 24 గంటలూ. ఒక రకంగా టెలిమెడిసిన్ అనొచ్చు. 104 టాక్సు లేని ఫ్రీ కాల్. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎవరైనా చెయ్యొచ్చు. తల నొప్పి వచ్చినా, జ్వరం వచ్చినా, డయేరియా వచ్చినా, సాధారణమైన చిన్న జబ్బులకు టెలిఫోనులో చికిత్స చెప్పగలుగుతారు. ఫలానా టాబ్లెట్టు, ఫలానా టానిక్కు తీసుకోమని చెప్పగలరు. అలా పాపులరైజ్ చేయాలని చూస్తున్నాం.

అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ అనేది ఒక వండర్‌ఫుల్ స్కీం. దేశంలో ఏ రాష్ట్రంలో లేదు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రి అంబుమణి రామదాస్ గారు విని, అన్ని రాష్ట్రాలకు కేంద్రం ఉత్తర్వు లిచ్చింది. మీరు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని కాపీ చేయండి అని. అది సరే, ఉత్తర్వులతో బాటు డబ్బు ఏదీ అంటే, అబ్బే అది మా సంగతి కాదన్నారు. మేము సలహా చెబుతాం, డబ్బు అడగబాకండి అన్నారు.

అలాగే గుజరాత్‌లో మోడీగారు గెలిచారు కదా అధ్యక్షా. గెలిచాక ఆయన ఆరోగ్య శాఖా మంత్రిని, అధికారుల్ని ఇక్కడకు పంపించి, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎట్లా వుందో చూచి రమ్మని పంపించారు. వారు వచ్చి చూచి వెడుతూ చెప్పిందేమిటంటే, ఈ స్కీముని in toto మా రాష్ట్రంలో అమలు చేస్తామని. నిజానికి మనకింకా అక్టోబరుకి గాని మొత్తం రాష్ట్రంలో అమలు చేయలేం. మెల్ల మెల్లగా పెంచుకుంటూ పోతున్నాం. 3 జిల్లాలు, 4 జిల్లాలు అలాగ. అక్టోబరు నాటికి మొత్తం రాష్ట్రం అంతా ఈ రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేస్తే రాష్ట్రంలో ఏ నిరుపేదా కూడా డబ్బు లేనందువల్ల తీవ్రమైన రుగ్మత లేకుండా, ఉదాహరణకి హృద్రోగం గాని, కిడ్నీల వ్యాధులు గాని, కేన్సర్ గాని మొత్తం 270 వ్యాధులు కవర్ అవుతాయి. White card is the passport. వేరే ఏమీ అక్కర లేదు. సంవత్సరానికి రూ. 2 లక్షల వరకూ వైద్యం చేసుకునే అవకాశం ఉంటుంది. అధ్యక్షా, ఫైవ్ స్టార్ హాస్పిటల్స్ అంటారే, నిమ్స్ అని, కిమ్స్ అని, కేర్ అని, మెడ్విన్ అని, అపోలో అని, ఇలా చాలా కొత్తగా ఎన్నో వస్తున్నాయి. వాటిలో స్ట్రెయిట్ ఎవే ఒక సంపన్నుడు పడుకునే బెడ్‌కు ఆనుకుని, అసలు మన లాంటి పేదవాడు ఇటువంటి హాస్పిటల్‌లో అడుగు పెట్టగలమా అనుకునే పరిస్థితిలో, అటువంటి బెడ్ మీద పడుకుని వైద్యం చేయించుకోగలిగిన పరిస్థితి పేదవాడికి తీసుకువస్తున్నాం. అయితే ఇది అమలు చేసే విషయంలో కొందరు అంటారు, ఏదో చిన్న సంఘటనలో ఫెయిల్ అయితే దాన్ని చూపించి, ఎక్కడో ఒక చెట్టు కింద పడుకున్న వ్యక్తిని ఫొటో తీసి, ఇతను ఆరోగ్యశ్రీకి నోచుకోలేదు, చెట్టు కింద కూర్చున్నాడు అంటారు.

ఇంత పెద్ద రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ఒక పథకాన్ని తీసుకువస్తున్నపుడు, ఎక్కడైనా చిన్న లోపం ఉంటే దానిని గవర్నమెంటు దృష్టికి తీసుకురండి. సర్దుకుందాం. మేమేమీ మానవాతీతులం అని చెప్పడం లేదు. మానవ తప్పిదాలు ఉంటే ఉండవచ్చు. ఇంకా మెరుగు పరచి, మరింత ఎఫెక్టివ్‌గా ప్రజలకు హెల్తు ప్రొవైడ్ చేయడానికి ప్రయత్నం చేద్దామని మనవి చేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : ఇండియాలో ఇటువంటి స్కీము ఎక్కడైనా వుందా సార్?

శ్రీ కె. రోశయ్య : ఎక్కడా లేదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : ప్రపంచంలో ఎక్కడైనా వుందా సార్?

శ్రీ కె. రోశయ్య : ప్రపంచం సంగతి నాకు తెలియదు.

( సభలో నవ్వులు)
( శ్రీ జూపూడి ప్రభాకర రావు మైకు లేకుండా మాట్లాడేరు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సమయం కాకపోయినా ప్రభాకర్ రావు అదనపు సహాయం చేశాడు. క్యూబా తర్వాత మనదే అన్నాడు. ఇక్కడున్న వారికి క్యూబా అధ్యక్షుడు ఫెడరల్ క్యాస్ట్రోతో కలిసిన అదృష్టం కలిగిందో లేదో నాకు తెలియదు గానీ, నాకు మాత్రం అలా కలిసే అవకాశం కలిగింది. ప్రొఫెసర్ రంగా, ఆయన స్నేహితులుగా ఉండే వారు. ఆనాడు ఆయన ఇక్కడకు వస్తే ఇతడు గవర్నమెంటు గెస్టు కాదు అని అన్నప్పటికీ కూడా రంగా గారు, నేను వారిని కలిశాము. 49 ఏళ్ల అవి

ఘ్నంగా పాలించాడాయన. వయసు వచ్చి తప్పుకున్నాడు గాని లేకపోతే పదవి ఆయనను వదిలేదు కాదు. అటువంటి నాయకుడాయన.

రూరల్ డెవలప్‌మెంటు కింద గతంలో నాలుగేళ్లలో రూ.1346 కోట్లు ఖర్చు చేస్తే, మేము రూ.3196 కోట్లు పెట్టాం. అలాగే వెల్ఫేర్ పెన్షన్స్. ఇది చాలా ఇంపార్టెంటు అధ్యక్షా. వృద్ధాప్యం వచ్చి, ఏ ఆధారమూ లేకుండా, దిక్కూ దివాణము లేకుండా దయనీయమైన పరిస్థితిలో ఉన్న వారిని సమాజం ఆదుకోవడం ధర్మం. తల్లిదండ్రుల్ని చూడని పిల్ల లున్నారు. అటువంటి దయనీయమైన స్థితిలో ఉన్న వారి పట్ల ముఖ్యమంత్రి గారు ఎంతో ఉదారం కలిగినవాడు.

అధ్యక్షా, గతంలో నేను మంత్రిగా ఉన్నాను. ఎవరైనా అర్హత కలిగిన వారి దరఖాస్తు పంపితే, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండు శాంక్షను ఆర్డరు గాని, రిగ్రెట్ లెటర్ గానీ ఏదీ వచ్చేది కాదు. నేను చూస్తూ వున్నాను. ఇపుడు మన ముఖ్యమంత్రి గారు శాసన సభలో తీవ్రమైన చర్చ జరుగుతూ వుంటే కూడా సిఎం రిలీఫ్ ఫండుకి వచ్చిన వాటి మీద సంతకాలు పెడుతూ వుంటారు. మొన్న హౌసులో సిపిఎం గాని, సిపిఐ గాని, బీజేపి గాని, టీడీపి గాని సిఎం రిలీఫ్ ఫండుకు దరఖాస్తు చేస్తే ఇవ్వని సందర్భం ఉందా అంటే, మొత్తం హౌస్ అంతా satisfied.

మిస్టర్ ఛైర్మన్ : నా వద్దకు కూడా ఇద్దరు లెటర్ కావాలని వచ్చారు. లెటర్ అక్కర్లేదు, ఉదయం 9 గంటలకు క్యూలో నిలబడండి అన్నాను. వాళ్లు సాయంత్రం నా వద్దకు వచ్చి ఆ విధంగా లైన్లో నిలబడితే దరఖాస్తులు తీసుకుని, రెండు రోజుల్లో ప్రాసెస్ అవుతుందని చెప్పేరని సంతోషంగా అన్నారు. ఆ విధంగా ముఖ్యమంత్రి గారు చూస్తున్నారు. స్పీడుగా జరుగుతోంది .

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అనంతపురం నుంచి ఎమ్మెల్యే రిఫర్ చేస్తే, ఒక బీదవాడు నా వద్దకు వచ్చాడు. సిఎం క్యాంప్ ఆఫీసుకు పొమ్మని చెప్పాను. అక్కడకు పోతే సిఎం గారు ఒప్పుకున్నారని ఎంతో సంతోషంతో చెప్పాడు. నిజంగా ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : క్వశ్చనవర్ లాగా సిఎంగారిని పొగిడే అవర్ ఒకటి పెట్టండి.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ ఛైర్మన్ : రేవంత్‌రెడ్డీ, ఒక విషయం చెప్పారు. ఇది సర్వత్రా హర్షిస్తున్నారు. నీకు వినే ఓపిక లేదు. మంచి పని జరుగుతోంది. ముఖ్యమంత్రి నిధి నుంచి ఇస్తున్నారంటే సర్వత్రా సభ అంతా హర్షం వ్యక్తం చేస్తూ వుంటే నువ్వు కూడా పాలు పంచుకోవాలి.

మ. 1.00

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి కూర్చోండి. మీరు అన్నిటికి ఒకటే మంత్రం అంటారు. Please take your seat, I don't like some how. ఇది వాస్తవమని అందరూ అంటున్నారు.

(అంతరాయం)

సామాన్య ప్రజలకు అందుతుందన్నప్పుడు a word should go from this House.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు రేవంత్‌రెడ్డి గారు యువకులు, చురుకైన వాడు. ఇంకా చాలా పెరగాల్సిన వాడు. కానీ మంచి మాట ఎవరి గురించైనా అంటుంటే బాధపడే మనస్తత్వం వద్దు. అలాంటిది మీకు పొరపాటున ఏదైనా అవకాశం వస్తే తిట్టుకొంటూ రెండు గంటల పాటు పెట్టు. పొగుడుకోడానికి ఒక గంట కాలం పెట్టు. ఇప్పుడైతే కుదరదు కదా. ఆయన right from beginning Telugu Desam Party అనుకొన్నాను. కొత్తగా చేరాడు, పంగనామాలు పెద్దగా ఉన్నాయని అంటుంటేనూ నేను అట్లా కాదని అనుకొన్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : మీ వారు మా పార్టీలో ఉన్నారు. మా వారు మి పార్టీలో ఉన్నారు.

శ్రీ కే. రోశయ్య : నేను కాదనడం లేదు. నేను ఏమి ఇంప్రెషన్‌లో ఉన్నానంటే. రేవంత్‌రెడ్డి అనే కుర్రవాడు చురుకైన వాడుగా నేను గుర్తు పెట్టుకొన్నాను. ఈ మధ్య ఒకటి, రెండు సార్లు నన్ను శకుని, బొకుని అంటే మరీ గుర్తు పెట్టుకొన్నాను. అందువల్ల చాలా చురకైన వాడు అనుకొన్నాను. ముఖ్యమంత్రి గారే సభలో కూర్చొని ఉంటే, ఒక మంచి మాట అంటే ఆయన తనకు ఎబ్బెట్టుగా తోచి వెళ్లిపోయారు. అది సంస్కారమంటే. అంతేకాని ఒకర్ని గురించి చెడుగా మాట్లాడడం కాదు.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి : నేను కాదనడం లేదు. ఒక గంట సమయం కేటాయిస్తే ముఖ్యమంత్రి గార్ని పొగుడుదాము. నేను ముఖ్యమంత్రి గార్ని ఏమీ అనలేదు.

శ్రీ కె. రోశయ్య : రూరల్ డెవలప్‌మెంట్ కి వారు 1356 కోట్లు కేటాయించగా, మేమేమో 3194కోట్లు కేటాయించాము. Welfare of Pensionsకి గత ప్రభుత్వంలో రూ.75 లు ఇవ్వగా, దాన్ని రూ.200లు చేశాము. వారి కాలంలో ఉన్న 17లక్షల16 వేల మందిని ఈ రోజు 49 లక్షల 87వేలు చేశాము. ప్రతి రోజు సాయంత్రానికి ఈ సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇందిరమ్మ థర్డ్ ఫేజ్‌లో వస్తే రూ.60 లక్షలు అవుతాయని అనుకొంటున్నాము. అది రెండు వందల రూపాయలుగా చేశాము. వారు మొత్తం నాలుగు సంవత్సరాల్లో, నాలుగు వందల 90 కోట్లు ఇచ్చారు. దీంట్లో ఒక గమ్మత్తు ఉంది. 200001 లో రూ.130 కోట్లు, 2001-02లో రూ.84 కోట్లు ఇచ్చారు. అంటే ఓల్డ్ ఏజ్ ఉన్న వారి సంఖ్య తగ్గిందా? లేక కొత్తగా ఎవరికైనా ఇచ్చారో లేదో తెలీదు. 2002-03 లో 159 కోట్లు తరువాత మళ్లీ 2003-04 లో రూ.144 కోట్లు. మా ప్రభుత్వంలో అలా కాదు. మొదటి సంవత్సరం 2004-05 రూ.157 కోట్లు, 2005-06లో రూ.244 కోట్లు, 2006-07లో రూ.674 కోట్లు, 2007-08లో రూ.810 కోట్లు ఈ సంవత్సరం 2008-09లో ఇంకా చాలా హెచ్చుగా పెట్టాల్సిన అవసరం ఉంది. రైస్ సబ్సిడీ గురించి వారి హయంలో మొత్తం రూ. 1887 కోట్లు. దీనికి నాలుగు సంవత్సరాల్లో రూ.24,060 కోట్లు. అంతే కాకుండా, రేపు ఉగాది నుండి కిలో బియ్యం రెండు రూపాయల పథకాన్ని రాష్ట్రంలో మేము మళ్లా పెడుతున్నాము. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ రామారావు గారి హయాంలో కిలో బియ్యం రెండు రూపాయలకు పట్టుదలగా నినాదం ఇచ్చి చేశారు. అంతకు ముందున్న విజయ భాస్కరరెడ్డి ప్రభుత్వం కిలో బియ్యం రూ.1.90 పైసలకు ఇచ్చినా అది అంత పాపులర్‌కాలేదు. రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చినప్పుడు, దానికి ఒక స్థిరీకరణని, ఒక

యంత్రాంగాన్ని, ఒక డిస్ట్రిబ్యూటరీ సెక్షన్ పెట్టిన తరువాత, రామారావు గారు ప్రవేశపెట్టిన పథకంగా ప్రజల్లో గుర్తింపు వచ్చింది. ఆ గుర్తింపుతోనే 1994లో మేము అధికారంలోకి వస్తే, రెండు రూపాయ లకు కిలో బియ్యం ఇస్తామని చెపితే నమ్మి ప్రజలు ఓటు వేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత, వీర భద్రరావు గార్కి తెలుసు నిన్న అన్నారు. మీరు ముందేమి చెప్పారు. ఇప్పుడేమి చెపుతున్నారని అన్నారు. వారు అధికారంలోకి వచ్చిన తరువాత, రూ.3.50 పైసలకి ఇచ్చి దాన్ని రూ.5.50కి చేశారు. ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, మనిషికి కావాల్సిన పోషకాహారంలో రైస్ కాంపోనెంట్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారికి సహాయం చేయాలి, ధరలను ఎట్లా కంట్రోల్ చేయడం అనే ఉద్దే శ్యంతో ధరలను కంట్రోల్ చేసే ఉద్దేశ్యంతో ధరల కంట్రోల్ కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ వంటివి చూసు కొంటూ, మరోవైపు వారికి ఆదాయం పెంచడానికి, ఈ రోజు మార్కెట్‌లో కేజీ బియ్యం రూ. 16లుగా ఉంటే, రెండు రూపాయలకే ఇవ్వాలని నిర్ణయం చేశాము. ఇది ఒక సాహసోపేతమైన నిర్ణయం. మేము ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి, గత నాలుగు సంవత్సరాలుగా రైతులకు నిర్విఘ్నంగా ఇస్తు న్నాము. అలాగే ఎవరికీ ఏ సందేహం అక్కర లేదు. రెండు రూపాయల కిలొ బియ్య పథకం గురించి రజ్వీ గారు కాబోలు అడిగారు, ఇది టెంపరరీగా ఎన్నికల కోసం పెట్టిందా అని అడిగారు. ఇది శాశ్వ తంగా ఉంటుంది. 2009 వరకే కాదు, మళ్లీ మేమే ప్రజల ఆదరాభిమానములతో అధికారంలోకి వస్తా మనే సంపూర్ణ విశ్వాసంతో ఈ స్కీమ్‌ని అమలు పరచడానికి పెట్టిన స్కీమ్.

శ్రీ దాడి వీరభద్రరావు : పదవిలోకి రావడానికి ఈ స్కీమ్ పెడుతున్నారా?

శ్రీ కె. రోశయ్య : పెద్దలైన స్వర్గీయ రామారావు గారు పదవిలోకి రావడానికే ఈ స్కీమ్ పెట్టి ఉంటే, మేము అదే దారిలో వెళుతుంటే తప్పేంలేదుగా అధ్యక్షా. పవర్ సబ్సిడీ రూ.6314 లు మంచి స్కీమ్ ఎవరు పెట్టినా రామారావు గారు పెట్టారు. కాబట్టి, ఇది పనికి రాదని కానీ, లేదా చంద్రబాబు నాయుడు గారు మంచి స్కీమ్ ఏదైన మొదలుపెట్టి ఉంటే, దాన్ని చెడు అనే కుసంస్కారం మాది కాదు. మంచి తీసుకొంటాం. చెడు ఉంటే వదిలి పెడతాము. మేము చేపడుతున్న కార్యక్రమాల్లో ఎక్కడైనా కన్‌స్ట్రక్టివ్ సలహాలు ఇవ్వండి. మీ సలహాలను తీసుకొంటాము. We are amenable to reason. అధ్యక్షా, పవర్ సబ్సిడీ రూ.6314 కోట్లు వారు ఇస్తే, మా పిరియడ్‌లో రూ.7300 కోట్లు ఇచ్చాము. రైతాంగానికి ఏడు గంటల పాటు ఉచిత కరెంటు నిరంతరాయంగా, నాలుగు సంవత్సరాల నుండి ఇస్తూ, ట్యారిఫ్ ఒక్క పైసా కూడా పెంచకుండా ఇండస్ట్రియల్ సెక్టార్‌కి 7.09 శాతం ట్యారిఫ్ తగ్గించి, స్పిన్నింగ్ మిల్స్ వంటి వాటికి రూ. 1.75 పైసలకు పవర్ సప్లై చేస్తూ, ఇలా ఈ సెక్టార్‌ని కాపా డుతూ ఎఫిషియెన్సీని పెంచాము. కాబట్టి చక్కగా నుడుస్తోంది. భారతదేశంలో ఉన్న 34 చిన్న పెద్ద రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ట్రాన్స్‌కో నెంబర్ వన్ గా, గత మూడు సంవత్సరాల నుండి రివార్డులు తెచ్చుకొంది. సామర్ధ్యం పెంచి ఇంకా అడిషనల్‌గా కావాలంటే ఇచ్చాము.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి వారి నాలుగు సంవత్సరాల పిరియడ్‌లో రూ. 2609 కోట్ల రూపా యలు ఇచ్చారు. మా హయాంలో రూ.6562 కోట్లు ఇచ్చాము. రైస్ స్కీమ్ మొట్టమొదటగా ప్రవేశపెట్టి నప్పుడు, మార్కెట్‌లో రూ.2.35 పైసల నుండి రూ.2.40 పైసలుగా ఉంది. 1983-84, ఫస్ట్ ఇయర్ బడ్జెట్‌లో వారు రూ.88 కోట్లు పెట్టారు. ఇప్పుడు 2008-09 బడ్జెటులో మేము రూ. 1980 కోట్లు పెట్టాము. అవసరమైతే ఇంకా ఇవ్వాల్సి వస్తే వస్తుంది. ఉన్నటువంటి దాంట్లో సర్ది పెట్టాము. అది

మనసులో పెట్టుకొనే రెండు వేల పైచిలుకు అవుతుందని అనుకొంటున్నాము. అందువల్ల ఆనాటి స్కీమ్ వేరు. ఈ నాటి స్కీమ్ వేరు. ఆనాటి సబ్సిడీ వేరు. ఈనాటి సబ్సిడీ వేరు.

మ. 1.10

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, పేదరికం మీరు వచ్చిన 4 సంవత్సరాలలో పెరిగిందనే అభిప్రాయంతో ఇప్పుడు ఈ 2 రూపాయల బియ్యం పథకం పెడుతున్నారా?

శ్రీ కె. రోశయ్య : మేం వచ్చే నాటికే మీ దయవల్ల ఇక్కడ కొంచెం సంపద కూడా లేని దౌర్భాగ్య పరిస్థితిలో మేం వచ్చాం, మేం వచ్చాక మళ్లీ ఆ పరిస్థితులను దిద్దుకునే కార్యక్రమాలు మొదలు పెట్టాము. ఈ కార్యక్రమాలూ, ఇంకా అనేక ఇతరత్రా చర్యలూ తీసుకుని ఈ రోజు ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నం చేశాము. అది కూడా మీకు తెలుసు. వీరభద్ర రావు గారు బాగా చదువుకున్నారు. కలెక్టరుకు ఎంత ఇస్తారు జీతం? ఆయన డ్యూటీస్ ఏమిటి? ఒక లెక్చరర్‌కు ఎంత జీతం ? ఆయన డ్యూటీస్ ఏమిటి? యుజిసి స్కేల్సు ఇస్తున్నారా? సీనియర్ లెక్చరర్‌కు జీతం ఎంత? ఆయన డ్యూటీస్ ఏమిటి? ఆయన 10 మంది పిల్లలకు చదువు చెబుతాడు. ఆ తర్వాత వారు పాసయ్యారా? తప్పారా అన్న విషయాల గురించి ఆయనకు అనవసరం కానీ కలెక్టరు గారి పరిస్థితి అలా కాదే. ఎక్కడ వర్షాలు పడినా, ఎవరింట్లో జ్వరం వచ్చినా కలెక్టరును పిలిచి అడుగుతారు? కలెక్టరు గారు ఎక్కడ అంటారు. ఏమయ్యాడు అంటారు?

శ్రీ దాడి వీరభద్ర రావు: ఇప్పుడు ఎవరూ చూడటం లేదు.

శ్రీ కె. రోశయ్య: అంటే బహుశా అంత అవసరం లేనటువంటి పరిస్థితులు వచ్చాయేమో నాకు తెలియదు. ఏమైనా మామూలుగా పేదరికం పెరగడం కాదు. మన జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయి. సాధారణమైన ఖర్చులు పెరుగుతున్నాయి. ఇది వరలో రిక్షాపుల్లర్సు, డైలీ జీతం తెచ్చుకునే వారు తమ కొడుకును గాని, కూతుర్ని గాని కాన్వెంటు స్కూలుకు పంపినట్లైతే అది అరుదైన విషయంగా, వింతగా ఉండేది అందరూ వింతగా చెప్పుకునే వాళ్లం . కానీ ఈ రోజు అల్పాదాయం వాళ్లు తమ పిల్లలను చదివించుకోవడానికి బెస్ట్ కాన్వెంట్సులో చేరుస్తున్నారు. రిక్షా తొక్కేవాడు కూడా తన కొడుకో లేక కూతురో తన లాగా రిక్షాలాగ కూడదనీ, అలాగే రోజు వేతనం పొందే కూలీ కూడా తన బిడ్డ తన లాగా మారకూడదనీ, మట్టిపని చేసే అతను కూడా తన కొడుకు తనలాగా మట్టిపని చేయకూడదన్న ఆశతో వారిని చదివిస్తున్నారు. పైకి తీసుకు రావాలని చూస్తున్నారు.

ఈ రోజు ఐటి రంగంలో చూస్తే యంగ్‌స్టర్స్ అందరూ కూడా చాలా మంది పెళ్లికాని వారే ఉన్నారు. వారంతా నెలకు రూ. 70 వేలు, 80 వేలు జీతాలు పొందుతున్నారు. ఒక వేళ వారు సంపాదించే దానిలో ఓ పది వేలు తలిదండ్రులకు పంపినప్పటికీ ఇంకా మిగిలిన 60 లేక 70 వేల రూపాయలను ఏంచేసుకుంటారు? అందుకుని ఖర్చు చేసుకుంటున్నారు. ఏవో కొనుక్కుని ఖర్చు పెడుతున్నారు. ఆ విధంగా వారు ఖర్చు పెడుతూ ఉంటే దాని మీద గవర్నమెంటుకు ఆదాయం పెరుగుతోంది. మొన్న ఎవరో అడిగారు పన్నులు వేయకపోతే గవర్నమెంటుకు ఆదాయం ఎలా

పెరుగుతుందని? పన్నులు వేయాలి కదా అని అడిగారు. ఎకనమిక్ పాలసీ అంటే డబ్బు ఉంది అనుకుంటున్నారు. ప్రజలు కొంటున్న ప్రతి వస్తువు మీదా పన్ను కడుతున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఇన్‌కం టాక్సు కడితే మనకు కూడా షేర్ వస్తుంది. ఎక్సైజ్ టాక్సు కడితే మనకు కూడా షేర్ వస్తుంది. అలాగే పంచాయత్ రాజ్ రోడ్సు వారి కాలంలో రూ. 1017 కోట్లు ఇచ్చారు. మా కాలంలో రూ. 1444 కోట్లు ఇచ్చాము. మెయిన్టెనెన్సు నాన్ ప్లాన్ కింద రూ. 336 కోట్లు వారు ఇచ్చారు. మేము రూ. 397 కోట్లు ఇచ్చాము. పెద్ద తేడా ఏం లేదు. ఆర్ అండ్ బిలో రూ. 4,190 కోట్లు వారి పీరియడ్‌లో ఉంది. మా పీరియడ్‌లో రూ. 4,730 కోట్లు. మెయిన్టెనెన్సు కింద వారు ఇచ్చింది రూ. 1630 కోట్ల, మేం ఇచ్చింది రూ. 2,371 కోట్లు. ప్లాన్ వర్క్సు కింద రూ. 2560 కోట్లు వారు ఇచ్చారు. మాది రూ. 2354 కోట్లు మాది కొంచెం తగ్గింది. ఇవేకాకుండా మా గవర్నమెంటు వచ్చిన తర్వాత ఫ్రీ పవర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రమాణం చేసినటువంటి మాట. ఎన్నికల ముందు చెప్పకపోయినా రైతాంగం బాకీలతో కృంగి పోతున్నారు అనే భావనతో రూ. 1300 కోట్లు పాత అప్పులన్నింటినీ రద్దు చేసే సాహస వంతమైన నిర్ణయం కూడా ఈ ప్రభుత్వం చేసింది అధ్యక్షా.

అలాగే, ఇండస్ట్రియల్ సెక్టారు, వ్యవసాయ రంగాలలో అద్భుతమైన రీతిలో ప్రగతి సాధించడానికి ప్రభుత్వం పూనిక వహించి పని చేస్తున్నది. రాష్ట్ర వనరులు అభివృద్ధి అవుతున్నాయి. అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు అనేకం చేయడానికి ఆస్కారం ఏర్పడింది. నేను ఇంకా చాలా మేటర్ చెప్పాల్సి ఉంది. నిన్న అక్కడ అసెంబ్లీలో చెప్పాను. మళ్లా మీకు ఇదంత ఎక్కువగా చెప్పనవసరం లేదని అనుకుంటున్నారు. దీనిలో రెండు మూడు ప్రధానమైన అంశాలున్నాయి. పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్సుకు అధికారులను బదిలీ చేయాలనే మాట ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పర్యాయంగా 9 సబ్జెక్ట్సు ఇవ్వడం జరిగింది. Agriculture including agricultural extension, Animal Husbandry Dairying and Poultry, Fisheries, Health and Sanitation including Hospital Primary Health Centres and Dispensary and Family Welfare Education including Primary and Secondary Schools and Adult Non-Formal Education, Drinking water Poverty allied Programme Women and Child Development Programme, Social Welfare including welfare of handicapped and mentally retarded after reviewing operationalisation of G.O."s already issued and action will be taken up for revolving other subjects to Panchayat Raj Institutions. ఇంకా చాలా అవుతుంది అన్న ఉద్దేశ్యంతో చాలా క్లుప్తంగా మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నాను. మామూలుగా మన వద్ద ఉన్న వాటిలో outstanding debt as on 31.3.1995 12,721 Crore 31.3.2004 వచ్చేసరికా రూ. 58,770 కోట్లకు పెరిగింది అంటే net increase ఆ నాడు ఇండస్ట్రీస్ ఆ పీరియడ్‌లో రూ. 46.49 కోట్లు అధ్యక్షా. outstanding debt on 30.3.2004 మేము అధికారంలోకి వచ్చింది 14-5-2004 మార్చి వరకూ లెక్క చూస్తే రూ. 58.778 కోట్లు. అవుట్ స్టాండింగ్ యాజ్ ఆన్ 7-8 రివైజ్డ్ ఎస్టిమేషన్ ప్రకారం రూ. 83,888 కోట్లు. అంటే అధ్యక్షా నేడు ఇన్‌క్రీస్ అండ్ డెట్స్ 2004-05 నుంచి 2007-08 వరకూ మేము తెచ్చిన డెట్స్ రూ. 25.118 కోట్లు.

అలాగే హౌసింగ్ లో కూడా దేశం మొత్తం మీద మనమే, మనరాష్ట్రమే నెంబర్ వన్‌లో నిలిచాము. ఇందిరమ్మ మొదటి దశ కింద 19 లక్షల 74 వేల 749 గృహాలు మంజూరు చేయడం

జరిగింది. నిజంగా 2008 జనవరి నాటికి 11 లక్షల 86 వేల 31 గృహాలు పూర్తి అయ్యాయి. 2008 ఆగస్టు నాటికి మిగిలిన 7 లక్షల 88 వేల718 ఇళ్లను కూడా పూర్తి చేయగలమని ఆశిస్తున్నాము. 25.71 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని, 2008-09 నాటికి వీటన్నింటినీ పెండింగు ఉన్న ఇళ్లతోబాటు పూర్తి చేయాలన్న కృతనిశ్చయంతో పని చేస్తున్నాము.

అలాగే ఇండస్ట్రీస్ రంగంలో, ఐటి రంగంలో కూడా 1994-05 నుంచి 2003-04 వరకూ సగటు పారిశ్రామిక పెట్టుబడి ఈ రాష్ట్రంలో రూ. 2,170 కోట్లు. అంటే 2004-05 నురచి 2007-08 వరకూ సగటు పారిశ్రామిక పెట్టుబడులు రూ. 2170 కోట్ల నుంచి 38070 కు పెరిగింది. ముఖ్యంగా చేనేత రంగానికి సంబంధించిన విషయం మన అందరికీ తెలుసు. ప్రభుత్వ తోడ్పాటు ఉంటే తప్ప ఈ రంగం మనలేదు. వ్యవసాయ కూలీల సంఖ్య తర్వాత చేనేత పారిశ్రామికుల సంఖ్య చాలా హెచ్చు సంఖ్య. సెకండరీ అగ్రికల్చర్ లేబర్ . కానీ వాళ్ల పరిస్థితులు చాలా దయనీయంగా ఉంటోంది. ఎప్పుడూ వారిని పేదరికం వెన్నాడుతూ ఉంటుంది. అధునాతనమైన బట్ట తయారు చేయడానికి వారికి శిక్షణను ఇస్తామన్నా వారు ముందుకు రారు. పురాతనంగా, చిరకాలంగా ఉన్న పరిస్థితులలోనే వారు నడవడం మూలంగా ఆ పరిశ్రమ ఒడిదుడుకులతో, కిందామీదా పడుతూ ఉంటారు. అలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంటుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజశేఖర రెడ్డి గారు ఈ సమస్యలను అధ్యయనం చేయడానికి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసి, అది ఇచ్చే రిపోర్టు ప్రకారంగా అనేకమైనటువంటి సలహాలను ఆమోదించడం జరిగింది.

చేనేత పారిశ్రామికులు ఇదివరకు ఆత్మహత్యలు చేసుకుంటే భగవంతుడు అతనికి అంతవరకే టైం ఇచ్చింది, అని అకునే వారు. ఇప్పుడు అలా కాకుండా ఆ విధంగా ఆత్మహత్యలు చేసుకున్నట్లైతే , సూసైడ్ అని నిర్ధారణ అయితే ఆ కేసుకు రూ. లక్షన్నర రైతులకు ఎలాగైతే ఇస్తున్నారో, అదే విధంగా ఈ చేనేత కార్మికులకు కూడా ఇవ్వాలని నిర్ణయించాము. ఈ దేశంలో ఏ రాష్ట్రం కూడా 50 సంవత్సరాల వయసు దాటిన వారిని వయో వృద్ధుని కింద లెక్క వేయదు. 60 సంవత్సరాల వయసు దాటిన తర్వాతనే ఓల్డేజ్‌గా అంటారు. కాని ఈ చేనేత పరిశ్రలో ఉన్న కార్మికులు వారు వాడేటువంటి కెమికల్స్, డస్ట్ లోపలికి పోవడంతో వారికి టి.బి. లేక ఇతర జబ్బులు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంది. కళ్ల చూపు కూడా మందగించడం జరుగుతుంది. కాబట్టి వారిని 50 సంవత్సరాలు దాటగానే వృద్ధులుగా లెక్క వేసి ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ ఇవ్వాలని నిర్ణయం చేసింది భారత దేశంలో మన రాష్ట్రం మాత్రమే.

మ.1.20

అలాగే నిన్న క్యాబినెట్‌లో నాలుగు నిర్ణయాలను తీసుకున్నాము. ఒకటి, 1 లక్షా, 38 వేల మంది చేనేత కార్మికులు, ఇంకా క్రెడిట్ కార్డులు లేకుండా ఉన్నారు. ఇదివరలో వారు గాని, మేముగాని మొత్తం ఇచ్చింది 35 వేలు ఉన్నాయి. ఇప్పుడు అదనముగా 1 లక్షా 38 వేలు అదనముగా ఇవ్వాలని నిర్ణయించాం. అలాగే, వారి సొసైటీలలో ఉన్న అప్పులను కూడా సవ్యంగా నడుస్తున్న సొసైటీలను చూసి పావలా వడ్డీకే, వారికి ఋణాలివ్వాలని కూడా నిర్ణయించాం. ఇదివరలో కో-ఆపరేటీవ్ రంగంలో అంటే, సొసైటీలలో సభ్యులుగా ఉన్న వారు కొనుగోలు చేసే నూలు

చిలపనూలు, రసాయనాల మీద 10 శాతం సబ్సిడీ ఇవ్వాలనే నిర్ణయించాం. కో-ఆపరేటీవ్ సంఘాలకు బయటున్న వారికి వర్తించడం లేదు. దానిని కూడా నిన్ననే సవరించి, కో-ఆపరేటీవ్ బోర్డులకు బయటున్న వారికి కూడా. అతడు వీవర్ అని ఐడెంటిటీ కార్డు ఉండీ, క్రెడిట్ కార్డు ఉంటే. అతనికి కూడా అతని కొనుగోలు మీద 10 శాతం సబ్సిడీ ఇచ్చేదానికి, ఒక సిస్టంమ్ ద్వారా అది కూడా నిర్ణయించాం. ఇలాగ, చేనేత పరిశ్రమను ఎప్పుడు ఎవరైనా ఆదుకుంటే తప్పా. మనకు రకరకాల చెట్లు ఉంటాయి. ఒకటి దానంతట అదే పెరుగుతుంది, దానికి ఆదరణ అవసరం లేదు. కొన్ని తీగలుగా వచ్చేవి ఉంటాయి. ఉదాహరణ, కాకరకాయ, బీరకాయలు ఇటువంటివి. దానికి ఏదో ఒకవిధమైన ఆధారం, పైన కొమ్మ ఉండాలి, లేకపోతే చెట్టు ఉండాలి. పైకి పెరడానికి, ఒక కర్రో ఏదో ఒకటి, సపోర్టు ఉంటే గాని పెరగదు. అలాగే, ఈ పరిశ్రమకూడా సమాజం, ప్రభుత్వం చేయూతనిస్తే తప్పా, మనగలిగే పరిశ్రమ కాదు.

శ్రీ చేరుల్లి సీతారాములుః కూలి పెంచాలి సార్.

శ్రీ కె.రోశయ్యః శీతారాములుగారు కూలి అంటే, యాక్చువల్‌గా ఇదివరలో ఏమవుతుందంటే. ఆప్కో క్రమక్రమంగా తగ్గిపోయింది. యాప్టెక్స్ ఉంటే దానిని క్లోజ్ చేసేశారు. మళ్లీ మేము వచ్చిన తరువాత ఆప్కోని రెవైవల్ చేసి. ఎక్కడ నుంచి, 29 కోట్లకు యాన్యువల్ టర్న్ ఓవర్ పడిపోతే, అక్కడినుండి మళ్లీ పెట్టుబడి పెట్టి వారిని ఫంక్షన్ చేయిస్తున్నాం. నెలకి 2 లక్షల 17 వేల మీటర్లు లివరీ క్లాత్ తీసుకునే వాళ్లు. అంతకంటే తీసుకునే వాళ్లు కాదు. అంటే, ప్రొడక్షన్ కూడా అట్లాగే ఉంటుంది. ఏ క్లాత్ ప్రొడక్షన్ అయినా, ఏ వస్తువైనా, మార్కెట్ ఉంటే బాగా ఎక్కువ చేస్తారు. మార్కెట్ లేదు కాబట్టి, ఆప్కో పనిచేయడంలేదు కాబట్టి, 2 లక్షల 17 వేలు చేసేవాళు. మేము వచ్చిన తరువాత, 4 లక్షలు చేశాం, 6 లక్షలు చేశాం, 8 లక్షలు చేశాం. మొన్న చూశాను, సుమారుగా 9 లక్షల మీటర్లు నెలకు ఇవాళ్ల లివరీ క్లాత్ తయారవుతుంది. అంటే, గౌరవ సభ్యులు చెప్పినటువంటి మాట హెచ్చుమందికి దానిలో కూలి దొరుకుతుంది, ఉపాధి దొరుకుతుంది. అంతేకాకుండా వారికి కూలి కూడా 30 శాతం పెంచాం. అంతేకాదు, వారికి ఇంకా ట్రైనింగ్ ఇచ్చేదానికి, మా సరితమ్మగారు ఇక్కడే ఉన్నారు. వారు ప్రత్యేకమైన ఇంట్రస్ట్‌తీసుకొని, ఈ సమస్యలను చాలా లోతుగా పరిశీలన చేసి. ఏ చిన్న సమస్య వచ్చినా, ముఖ్యమంత్రిగారితోనో, నాతోనో మాట్లాడి, సాల్వ్ చేద్దామనే ఉద్దేశంతో పనిచేస్తూ ఉన్నాం.

శ్రీ పి.యాదగిరిః ఆత్మహత్యలు కూడా పెరిగాయిసార్.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః అవి వాటి టర్మ్ అయిపోయింది దాని గురించి సపరేట్‌గా మాట్లాడండి. అధ్యక్షా, సిద్ధాంతం ఏమిటంటే, వారిని ఆదుకోవాలి. ఆదుకోవడానికి గతములో చేసింది కొనసాగిస్తూ, ఇంకా ఇతోధికంగా ఎలా ఆదుకోగలుగుతాం అనేది ఒక్కటే తప్పా యాదగిరిగారు ఒక మాట అన్నారు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని. నాకుతెలియదు, వారు ఇదివరలో కూడా అన్నారు. రైతులకు లక్షా యాభైవేలు ఇస్తూ ఉంటే అందువలన ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. డబ్బిస్తున్నాము గనుక పెరుగుతున్నాయని, బహుశా, లక్షా యాభైవేల కోసం ....... (మైక్ కట్ అయినది)

శ్రీ పి.యాదగిరిః తిన్నది అరగక కాదండి, వాస్తవాలు మాట్లాడుతున్నాం. ఒక్క ఆత్మహత్యకూడా జరగకుండా చూస్తామన్నారు. 5 వేల ఆత్మహత్యలు ఎందుకు జరిగాయి.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, యాదగిరి మంచిమిత్రుడు. మధ్యమధ్యలో ఏదోరకమైన జోక్యం చేసుకుంటారు. నేను మామూలుగా ఇంకా తెనాలి నుంచి బయటకు రాలేదు. కాపురం తెనాలిలో ఉంటున్నటువంటి రోజులు అవి. మాకు గాంధీ చౌక్ అని ఒక సెంటర్ ఉండేది తెనాలిలో. అది చాలా పాపులర్ తెనాలిలో. అసలు దేశరాజకీయాలు, ప్రపంచ రాజకీయాలు అంతా అక్కడే చర్చించుకునేవారు. అలాంటి పొలిటికల్ నాలెడ్జ్ ఉన్న సెంటర్. అక్కడికి ఐతానగర్‌పాడని తెనాలి టౌన్‌లో బాగమే. కాని ఒక పల్లె ఉన్నట్లు ఉంటుంది. తెనాలికి ఒక కిలోమీటరు దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి ఆయన పేరుచెప్పడం మర్యాదకాదు. ఒక మంచి సంపన్నమైన రైతు సైకిలేసుకొని వచ్చేవాడు. ప్యూర్ కద్దర్ బట్ట కట్టేవాడు, చొక్కా తొడిగేవాడు కాదు. మహాత్మగాంధీ బట్టలు ఏవిధంగా వేసుకున్నాడో ఆవిధంగా వేసుకునేవాడు. చాలా రెస్పెక్టబుల్ మ్యాన్, పిల్లలు లేరు 21 ఎకరాలు కేవలం సేవచేయడం కోసం, జనానికి ఖర్చుపెట్టినటువంటి వాడు. అతను సైకిలేసుకొని వచ్చి, జనమున్నచోట ఒక మాట అనేవాడు. అబ్బాయి మాట, ప్రొద్దున రాజగోపాలాచారినీ సముద్రపు ఒడ్డున పాడిచేశారు నీకు తెలుసా, అనే వాడు. రాజగోపాలాచారీనీ సముద్రపు ఒడ్డున పాడిచేశారా..... ఏ పేపర్‌లో రాలేదే.. అని అంటే, నాకు తెలియదు మా రేడియే చెప్పింది అని వెళ్లిపోయే వాడు. మరో రోజు వచ్చి ఇలాంటి కబురే చెప్పేవాడు. కబురు చెప్పి, ఎవరైనా తెలుసుకొని, ఏదైనా అడుగుతారు అనుకుంటే వెళ్లిపోయేవాడు. నేనొక రోజు పట్టుకొని అడిగాను. నీవు కబురు తరువాత చెబుదువు. అసలు నీ సంగతేమిటి నాకు అర్థం కావడంలేదు. వస్తావు ఒక కబురు చెబుతావు, పారిపోతావేమిటయ్యా అని అడిగాను. పిచ్చోడా నేను చెప్పిన మాట నిజమైతే కదా. నేను అక్కడే ఉంటే మీరందరూ పట్టుకొనినన్ను నిలేయరా. అందుకనే ఏదో కబురు చెప్పి వెళ్లిపోతుంటాను అన్నాడు. అలాగే, మా యాదగిరి గారికి వారికి సపరేట్ రేడియే ఉంది. అయిదు వేలంటాడు, నాలుగువందల యాభై అంటాడు. కూర్చో కూర్చో నీవు మాట్లాడటం అయిపోయింది.

(సభ్యులు యాదగిరిగారిచే సభకు అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః యాదగిరి చాలా మర్యాదగా, స్నేహితుడిగా మాట్లాడుతున్నాను. దయచేసి అర్థం చేసుకో. చేనేత వాళ్లలో ఆత్మహత్యలు పెరిగాయన్నావు. నేనడుగుతూవున్నా ఇప్పుడు మిమ్ములను. లక్షా యాభైవేల ప్యాకేజీ మీరు పరిపాలన చేసిన కాలంలో నిద్రలోనైనా ఆలోచించారా. రెండు, 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలనే ఆలోచన మీ జీవిత కాలంలో ఎప్పుడైనా వచ్చిందా. ఈ దేశంలో ఎక్కడైనా ఉందా. మేము అమలు చేస్తున్నాం. అయితే, ఇంకా పేదరికం పోలేదనే మాట నేను నూటికి నూరు పాళ్లు అంగీకరిస్తున్నాను. అందుకనే వారికి హౌసింగ్ ప్రోగ్రాం ఇస్తున్నాం, హౌస్ షెడ్స్ ఇస్తున్నాం, వర్క్ షాప్ షెడ్స్, వారికి ప్రత్యేకమైన ఆరోగ్యబీమ పథకం పెట్టాము. అన్నీ చేస్తున్నాం. చేసినా, నీవు ఒక్కటి గుర్తు పెట్టుకో, నేను అందరికీ వింటూ ఉండగా చెప్పాను అధ్యక్షా. దానిని సమాజం పోషిస్తే తప్పా, ప్రభుత్వం ఆదరిస్తే తప్పా, అది మనగలిగే పరిశ్రమ కాదు. కాని పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారు సంతానం ఉన్నారే కాని, సంపద లేనివారు. వారిని సమాజం ఆదుకోవాలి. ఇవ్వాళ, మనలోకూడా ఇక్కడున్నవాళ్లలో, ఎంతమందిమి చేనేత వస్త్రాలు వాడుతున్నాము. టెక్స్‌టైల్ మిల్స్‌లో

తయారయ్యే క్లాత్ బాగుంటుంది. ఎక్కువ కాలం మన్నగలుగుతుంది ఖరీదు రూపంలో దానికంటే తక్కువ ఉంటుంది. కాని, ఖద్దర్ బట్టలు ఇప్పుడు నేను కట్టుకున్న పంచే, ఒకప్పుడు రు.70 నుండి రు.80 ఉండేది. ఇప్పుడు రు.2,180 నుండి రు.2,200 ఉంటుంది ఒక్కో పంచే. దీని మన్నిక ఎంతంటే 6 నేలలు ఉంటుంది. కాని రు.200 పెట్టి, మంచి పాలిస్టర్ పంచే తిసుకుంటే రెండేళ్లు ఉంటుంది. ఖరీదేమే రు.200 రెండు సంవత్సరాలు ఉంటుంది. ఇదేమే రు.2,200 6 నెలలు ఉంటుంది. కనుక ఏదోఒకరకమైన అభిమానం ఉండి, ఈ బట్టి కట్టుకోవాలి. ఖరీదుతో కాదు అని అనుకుంటే ఆ పరిశ్రమ బ్రతుకుతుంది. ఒకసారి పోచంపల్లి వెళ్లాను నేను, నాతోబాటు మిత్రులు చాలామంది వచ్చారు ఆరోజు. మన కంటితో, మీరుగాని, ఇక్కడ ఉన్న ఏ మేధావి కూడా రెండు చీరలు అక్కడ పెడితే. హ్యాండ్లూంతో తయారైన చీరేది, పవర్‌లూంతో తయారైన చీరేది చెప్పమంటే మేము వెళ్లిన పదిమందిలో ఒక్కళ్లము కూడా చెప్పలేకపోయాము. ఊరికే నవ్వుకోవడానికి అన్నట్లుగా రెండుచీరలు పెట్టారు. నేను చూసి ఇది పవర్‌లూమయ్యా, ఇది హ్యాండ్లూం అన్నాను. నా తరువాత రామక్రిష్ణా వచ్చి, నేనన్నది కరెక్టో కాదో అని తిరగేసి ఇది హ్యాండ్లూము, అది పవర్‌లూము అన్నాడు. ఇట్లామేము అందరం చెప్పినా కూడా. చివరికి ఆయన చెప్పింది, సార్ రెండూ పవర్‌లూమే. ఒక్కటికూడా హ్యాండ్లూం కాదు అని హ్యాండ్లూంది లోపలినుండి తీసుకువచ్చి పెట్టాడు. ఏమిటి ఇట్లా వుంది అని అంటే. సార్ మా పొట్ట కొట్టడానికి ఈ పవర్‌లూంస్ వచ్చినాయి. నిజమే, హ్యాండ్లూను పవర్‌లూం పొట్టకొడుతుంది, పవర్‌లూంని జెట్‌లూంలు వచ్చి పొట్టకొడుతున్నాయి. జెట్‌లూంలను టెక్స్‌టైల్ మిల్స్ వచ్చి నాశనం చేస్తున్నాయి. చిన్నచేపను పెద్దచేప మింగినట్లుగా వుంది. ఈ పరిస్థితి ఇవ్వాళ్ల వచ్చిందనో, నిన్న వచ్చిందనో, మీ కారణంగా వచ్చిందనో అనడం కాదు. చారిత్రాత్మకంగా వస్తోంది, బాగుచేసేదానికి, ప్రభుత్వం యొక్క విధి, దాని సంక్షేమం చూడవలసిన కర్తవ్యం ఏప్రభుత్వం, ఎవరున్నా కూడా ఉన్నది. ఆ బాధ్యతను మేము నిర్వహిస్తున్నామనే మాట నేను మనవిచేస్తున్నాను.

మ.1.30

తర్వాత చేనేత రంగమే కాకుండా మనం ఎక్కువ ఉత్పత్తులగురించి, వ్యవసాయ రంగాన్ని గురించి కూడా నేను ప్రస్తావన చేశాను .

విధ్య గురించి కూడా ముఖ్యంగా మీరంతా విద్యావంతులు కాబట్టి విద్య గురించి పెద్దగా చెప్పవలసిన అవసరం లేదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే మీ అందరికీ తెలుసు. ఇక, ఐ.టి లో కూడా గతంలో మన దేశం మొత్తం మీద ఉన్నటువంటి పర్సెంటేజీ చూస్తే గతంలో ఉన్నటువంటి పర్సెంటీజీ కంటే ఈ నాలుగు సంవత్సరాలలో కూడా బాగా పిక్ అప్ చేసి మన పర్సెంటేజ్ రైజ్ అయ్యింది అనే మాట నేను మనవి చేస్తున్నాను . ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఇక్కడ లేరు కానీ, ఒక అంకె ప్రింటర్స్ డెవిల్‌లాగా వచ్చింది . ఎకనామిక్ సర్వే రిపోర్ట్(Page No.2) ఏదైతే ఉందో దాంట్లో contribution towards the GSDP in agriculture sector నుంచి వస్తున్నది 4.5 గా వుండవలసింది 4 పాయింట్‌గా పడింది . 9.5 పడవలసిన చోట 9 శాతం పడింది . 4 పడవలసిన చోట 4.5 పడింది . రెండూ దగ్గర దగ్గరగా లేవు . ఆ పాయింట్ అయిదు అనేది ఒక చోట నుంచి రెండవ చోటికి మిస్‌ప్లేస్ అయింది . అంతకంటే ఏం లేదు . టెక్నికల్‌గా ఆ లాప్స్, ఆ లాప్స్‌ను కూడా సరిదిద్దుకోవలసి వస్తుంది ఎప్పుడైనా ప్రింటర్స్ దగ్గర వుంటుంది, ఆ ప్రింటర్స్ దగ్గర కూడా సరిదిద్దుకోని సరైనటువంటి రీతిలోనే The state had confidently targeted to achieve for

9.5 annual growth rate in its over all economy during Eleventh Plan period i.e. from 2007 – 2012. The sectarian targets are 5% for agriculture and 10% for industrialists వీటిలో విభాగాలు ఉన్నాయి . ఒకటి దీంట్లో పాయింట్ 5 అనేది మాత్రం తప్పు పడింది . ఐ.టిలో కూడా మనమేం వెనుకబడి లేము . బాగానే ఇంప్రూ చేస్తున్నాం, ఇంకా చేయడానికి కేవలం హైదరాబాదు, హైదరాబాదు పరిసర ప్రాంతాలే కాకుండా విశాఖపట్నంలో అక్కడొక ఐ.టి హోద్దుగా తయారు చేస్తున్నాం . ప్రత్యేకంగా విశాఖపట్నం-II, కాకినాడ వరకు కూడ గంగవరం పోర్టు మీదుగా అదొక పెద్ద కారిడార్‌గా డెవలప్ చేయాలని అనుకుంటున్నాం . పెట్రో కెమికల్ ఇండస్ట్రీ పెద్ద పెట్టుబడులతో కేంద్ర ప్రభుత్వం స్థాపించబోతోంది. ప్రయివేట్ రంగంలో కూడా చాలా పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో ప్రాజెక్ట్సు వచ్చేదానికి ఆస్కారం వున్నది . ఎప్పుడైతే ప్రాజెక్ట్సు వస్తాయో ఎంప్లాయ్‌మెంటు అపార్చునిటీ పెరుగుతుంది . అలాగే మనం మామూలుగా ఐ.టి ఇదే కాకుండా వైజాగ్, తిరుపతి వెళ్లాం, విజయవాడ వెల్తున్నాం, ఇలాగ సెంట్రలైజ్ కాకుండా మిగిలినటువంటి ప్రాంతాలలో కూడా ఐ.టి పెట్టే దానికి ఐ.టీ.ఎస్ సబ్జెక్ట్సుని చూసే దానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దాన్ని వదలిపెట్టలేదు, దాన్ని కొనసాగిస్తూనే ఉన్నాం . ఇండస్ట్రియల్ సెక్టార్‌లో పెట్టుబడులు పెట్టడానికి సకల విధాల ప్రయత్నిస్తున్నాం. ఇక్కడ ఒక మంచి ఇండస్ట్రియల్ అట్‌మాస్ఫియర్ ఉంటే తప్ప ఇక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా వుంది . ఈ గవర్నమెంట్ ప్రో ఆక్టివ్‌గా ఉంటుంది . ఇప్పటిదాక ఉన్న సొసైటీ సరైన రీతిలో వుంటుంది . మన ఇండస్ట్రియల్ పాలసీ 2005-2010 అని ఒక డాక్యుమెంటు పబ్లిష్ చేసి దేశ వ్యాప్తంగా మా గీతారెడ్డి గారు బాగా తిరుగుతూ వుంది, పారిశ్రామిక వేత్తలను కలిసి మాట్లాడుతుంది, ఇండస్ట్రియల్ హౌజెస్‌ని మీరు మా దగ్గరికి రండి అని చెబుతున్నాం, ఇలాగ కొన్ని వస్తున్నాయి, కొన్ని గతంలో ప్రయత్నం చేశాం, రానటువంటివి మేం ప్రయత్నం చేసినా రాలేదు . కొన్ని వస్తున్నాయి, కొన్ని రాకుండా ఉన్నాయి .

అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్స్ మా జిల్లాలో ఒక గుంటూరు, ప్రకాశం జిల్లా చూస్తే 70 స్పిన్నింగ్ మిల్స్ వచ్చాయి. un-imaginable. ఇదివరలో ఏం జరిగిందంటే కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్నటువంటి పదకొండు స్పిన్నింగులలో ఏడు మిల్లులను అమ్మేసి కంప్లీట్‌గా దుకాణం ఎత్తేశారు . ఇప్పుడు 70 స్పిన్నింగ్ మిల్స్ వస్తున్నాయి. మిగిలిన నాల్గింటిలో కూడా ఒకటి చీరాలలోఉన్నటువంటి మిల్లు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇనాగ్యురేట్ చేసినటువంటి మిల్లు. దాన్ని అమ్మారు కానీ అది అప్పట్లో తీసుకున్నటువంటాయన డబ్బు కట్టకపోవడమో ఏమో జరిగింది . But anyway ఆ లీగల్ ఫైట్ అంతా జరిగిపోయిన తర్వాత ఇప్పుడ ఒక ప్రయివేటు ఆయన చేతికి వెళ్లింది . అది ఇంకా ప్రొడక్షన్‌లోకి రాలేదు . బహుశా త్వరలో వస్తుందనుకుంటాను. ఇలాగ మనం వెనుకడుగు వేసినా కూడా ప్రయివేటు రంగం అభివృద్ధి చెందుతూ వుంది. మనం అగ్రెసివ్‌గా వెళ్లవలసిన అవసరం వుంటుంది . ఇలాగ ఎన్నో చేస్తున్నాం . పోర్టులు డెవలప్ చేసుకుంటూ పోతున్నాం.

అలాగే విద్యుశ్చక్తిని అధికోత్పత్తి కోసం ఇప్పుడున్నటువంటి విద్యుశ్చక్తి చాలక మనకి తీవ్రమైన ఎద్దడి ఏర్పడినప్పుడు పెద్ద ఎత్తున ఖరీదు పెట్టి 8 రూపాయల పావలా వరకు కూడా 7.50 కి ఈ రోజున యూనిట్‌లు కొని మనం వాడుకునే పరిస్థితి వస్తుంది . ఇది మళ్లీ ప్రొడక్షన్, జెనరేషన్ బాగా పెంచుకుంటే తప్ప, కెపాసిటీ బాగా పెంచుకుంటే తప్ప ప్రయోజనం లేదనే ధ్యేయంతో కెపాసిటీ బిల్డింగు కోసం పెద్ద ఎత్తున చేస్తున్నాం . కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు వస్తుంది, మరి సెంట్రల్ పవర్ సెక్టారు వాళ్లు కూడా క్రిష్ణపట్నం లాంటి చోట 1000 మెగావాట్ పవర్ జెనరేట్ చేయడానికి మనం

రెండు యూనిట్లు ఆలోచన చేస్తే మరొక ప్రయివేట్ సెక్టార్‌లో కూడా మరొక రెండు వచ్చేటట్లుగా ఉన్నాయి, వైజాగ్‌లో వచ్చేటట్లుగా ఉన్నాయి . అనేకమైనటువంటి చోట్ల అడీషనల్ పవర్ జనరేషన్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాం . నేను మనవి చేసేది ఒకటే ఈ ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీఠం వేసింది. రాష్ట్రాన్ని దీర్ఘకాలికమైనటువంటి ప్రయోజనాలు పొందే రాష్ట్రంగా, ఒక మంచి సంపన్న రాష్ట్రంగా రూపు దిద్దుకునేట్లుగా మనం కృషి చేయాలి. ప్రజలు మాకు ఇచ్చినటువంటి అవకాశం ఈ అయిదు సంవత్సరాలు పనిచేయమని, రాష్ట్రాన్ని బాగుపర్చేందుకు . అది ప్రతి క్షణం జ్ఞప్తి చేసుకుంటూ వివిధ రంగాలలో కూడా మేం ముందుడుగు వేస్తూనే ఉన్నాం .

ఇక్కడ మన హౌజ్‌లో ఎడ్యుకేషనిస్టులు చాలా మంది ఉన్నారు . టీచర్స్ సమస్యలు, ఎడ్యుకేషనిస్టుల సమస్యలు చాలా ఉన్నాయి, అయితే వాటికి ప్రాపర్‌గా రిప్లై చెప్పగలిగేది ఎడ్యుకేషన్ మినిస్టర్సు ఇద్దరు కూడా . అయితే మీరు మీ ఎదుట్లోనే మన వారందరూ కూర్చోని ఒక ప్రోగ్రాం ఇచ్చాం . నాలుగు సబ్జెక్ట్సు తీసుకుంటే ఫస్ట్ సబ్జెక్టు ఎడ్యుకేషన్. In detail మేం ఆ రోజున ఎవరూ మాట్లాడం . ఎడ్యుకేషనిస్టులు మీరే మాట్లాడుదురు. మీరు మాట్లాడితే సంబంధిత మంత్రులు ఇద్దరూ కూడా సి. దామోదర్ రాజనరసింహ్మా, డి శ్రీనివాస్ వారిద్దరు కూడా వస్తారు, డీప్‌గా మీకు సమాధానం చెబుతారు . నేనిప్పుడు జనరల్ ఎడ్యుకేషన్‌కి దానికి పెట్టిన ప్రావిజన్సే చెప్పగలను కాని మీరు లేవనెత్తేటటువంటి ఇండివిజువల్ వాటికి సమాధానం చెప్పలేను . కాని ఒక్కటి నేను ఇందాకే మనవి చేశాను మీరందరూ మాట్లాడినటువంటి ప్రతి ప్రధానమైన మాటను నోట్ చేసుకున్నాం . వాటికి రిటన్‌గా నేను వీలైనంత త్వరలో రిప్లైస్ పంపిస్తానని మనవి చేస్తూ మీ అందరూ సావధానంగా విన్నందుకు మీకు, ఛైర్మన్‌గారు చాలా ప్రశాంతంగా సమయం ఇచ్చినందుకు వారికీ మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావు:- ప్రభుత్వం మూడు అంశాలను క్లారిఫై చేయవలసిందిగా గౌరవ సభాధ్యక్షుల అనుమతితో కోరుతున్నాను. మొదటిది:-ఆర్థిక శాఖ మంత్రిగారు చాలా సుధీర్ఘంగా అందులోనే కొంచెం బ్రీఫ్‌గా కూడా ప్రివిటీ చూపిస్తూ సమాధానం చెప్పారు . ఇందులో మేమడిగేది నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ఏ విధమైన చర్యలు తీసుకుంటారు అన్నది చెప్పుంటే బాగుండేది. ధరల స్థిరీకరణ నిధికి 500 కోట్ల రూపాయలు కేటాయిస్తామని గతంలో ప్రభుత్వం చెప్పింది, అది ఎందుకు విఫలం అయ్యారు, దాన్ని ఏమైనా కేటాయించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా? రెండవది:-విమానాల మీద సేల్స్‌టాక్స్ ఇవ్వాళ 33 శాతం, పెట్రోల్ మీద, డీజిల్ మీద 25 శాతం ఉంది. కొన్ని రాష్ట్రాలు ఈ టాక్సెస్‌ని రాష్ట్ర స్థాయిలో తగ్గించడం జరిగింది . ఇక్కడ విమానాల మీద సేల్స్ టాక్స్‌ని, పెట్రోల్ మీద 29 శాతం తగ్గించినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది అంటే 4 శాతమే ఇప్పుడు ఉండటం జరిగింది . So, ఏవియేషన్ క్రింద తగ్గించారు కాబట్టి అటువంటి ప్రతిపాదనలు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కొంత టాక్సెస్‌ని తగ్గించి ప్రజల మీద ఉన్నటువంటి భారాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తుందా? చివరిది:-ప్రాజెక్ట్స్‌లో చాలా డ్యామేజెస్ అవుతున్నాయి, నిన్న కూడా నేను చెప్పడం జరిగింది . ఈ డ్యామేజెస్ రోజూ వస్తూనే వున్నాయి, దానికేదో సమాధానం ఇచ్చేటటువంటి పరిస్థితి కాకూడదు, కాగ్ తెలియ పర్చింది, లోకాయుక్త తెలియ పర్చింది. వీటన్నింటినీ కొట్టిపారేసే విధానం కాకుండా వీటన్నిటి మీద కూడా విచారణ జరిపించి వాటి తాలూకు అందులో ఎంతైతే అవినీతి

ఉందో, ఎంతైతే డ్యామేజెస్ జరిగినాయో ఆ డ్యామేజెస్ మీద కన్‌సర్డ్న్ కాంట్రాక్టర్స్ మీద కానీ తర్వాత ఇంజనీర్స్ మీద కానీ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది , ఆ చర్యలు మీకు తీసుకుంటారా?

మ.1.40

శ్రీ కె . రోశయ్య: వీరభద్రరావు గారు ఒక్కొక్కరు ఒక మాట అడుగుతే చెప్పేస్తే సరిపోతుంది. లేకపోతే వారు కొన్ని ప్రధానమైనటువంటి మాటలు అడిగారు. price control మీద మీరు ఏమి చర్యలు తీసుకుంటారని. ధరలు పెరిగినపుడు market intervention scheme వుంటుంది. ఉదాహరణకి MSP రేట్లు వున్నటువంటి varieties మార్కెటులో MSP కంటే తక్కువ వస్తే, immediateగా Government of Indiaతో మాట్లాడి, MSP వున్నటువంటి సరుకును కొనుగోలు చేయడానికి, ఒక ఏజెన్సీని పెట్టి కొనుగోలు చేయించి, ధర స్థిరీకరణ కోసం ప్రయత్నం చేస్తాం . MSP లేనటువంటి సరుకులు ఏవైతే వున్నాయో, దానిలో కూడా market intervention లాగా వుంటే ధర మరి తగ్గిపోతుంది. ఉదాహరణకు మొన్న బాగా అకాల వర్షాలు పడి శనగలు బాగా damage అయ్యాయి. ముఖ్యమంత్రి గారు, నేను, రెవిన్యూ శాఖ మంత్రి గారు, రామకృష్ణ గారు అందరం కూర్చొని అధికారులతో మాట్లాడాము. ఆ చెడిపోయినటువంటి variety ఏదైతే వుందో దెబ్బతిన్నటువంటిది, standard తగ్గినటువంటి ఆ శనగలు క్వింటాలు ఒక్కింటికి 1100/- రూపాయలకే కొంటున్నారండి. ఇది చాలా అన్యాయం. ముఖ్యమంత్రి గారు అధికారులతో స్పందించి మీరు శనగలు క్వింటాలు ఒక్కింటికి 1700/- రూపాయల చొప్పున కొనుగోలు చేయమని ఆదేశించారు. మన వాళ్లు మార్కెటులోకి వెళ్లి మేము 1700/- రూపాయల చొప్పున కొనుగోలు చేస్తామని ఉదయం చెబితే, సాయంకాలానికి అప్పటి వరకు 1400/- రూపాయలు అంటున్నటి వాళ్లు 1700/-, 1800/- రూపాయలు కూడా కొంటువున్నారు. అలాగా మార్కెటులో మనం intervene అయి, మార్కెటులో కొంచెం సరైన ధర రావటం, రాబట్టడం. అధిక ధరలు వున్నాయి. గతంలో కూడా ఉల్లిపాయల ధర పెరిగితే, ఉల్లిపాయలను ఎక్కడెక్కడి నుండో అప్పట్లో తెప్పించడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు వాటిని మార్కెట్లో విడుదల చేయలేక పోయాం . దాని ఒక్క దాంట్లోనే పది కోట్ల రూపాయల వరకు ఆ ఎండిపోయిన ఉల్లిపాయలమీద పాడుచేసుకున్నాము. అయినా కూడా మార్కెటును కంట్రోలు చేయాలనే ఉద్దేశంతో తెప్పించడం జరుగుతుంది. అలాగే ఇప్పుడు కూడా ఏఏ వస్తువులకు, సరుకులకు ఆకాశనంటే ధరలు వుంటున్నాయో, ఈ మధ్య కూడా మన రాష్ట్రంలో పప్పుల ధరలు పెరిగితే మనకు చట్ట ప్రకారంగా, Essential Commodities Act లో వాళ్లు నిల్వ చేసుకోవడానికి, unlimited stocks పెట్టుకోవడానికి వుంది. pulsesలో స్టాకు లేకుండా ట్రేడింగు. ఒకడు నాకు 500 క్వింటాళ్ల కందులు కావాలంటాడు, అమ్ముకునేవాడి దగ్గర వాడు అడిగినంత సరుకు వుండదు. నేను ఫలాన ధరకు సరుకు ఇస్తానంటాడు. సరుకు లేకున్నా, ఫలానా ఒకటవ తేదికి సరుకును ఫలానా రేటుకు ఇస్తానంటాడు. సరుకు లేకుండానే సరుకు గురించి మాట్లాడేవారు వుంటారు. వెనుకటికి ఆయాల్ వుండేది. ఆయాల్‌లో చాలా మంది మునిగిపోయిన వాళ్లు వున్నారు. అలాగే ఇప్పుడు pulsesలో కూడా onward trading వస్తే దాన్ని ఆపి, మనం రైడ్స్ కండక్టు చేసి రేషన్‌ను కంట్రోలు చేయగలిగాం, ధరలను స్థిరీకరించగలిగాం . అది కొంచెం చట్టానికి అనుకూలంగా వుందా లేదా అంటే, ప్రజల ఇబ్బందులు చూసి, కొంచెం ఒక అడుగు excessiveగా నైనా వెళ్లి కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేశాము. ఇప్పుడు కూడా నేను ఇందాక మనవి చేశాము. రెండు రూపాయలకు కిలో బియ్యం అంటే ఎందుకు అంటే ధరలు పెరుగుతున్నప్పుడు నెలసరి ఖర్చులో

బియ్యం కాంపోనెంటుకు ఎక్కువ పెట్టాల్సివస్తుంది. అలా కాకుండా దీని మీద ఇంకా తగ్గిస్తే ఉపయోగమునేటువంటి ఉద్దేశం . ఇలాగా చేతనైనటువంటి ప్రోగ్రామ్స్ చేస్తున్నాం . ఇంకా ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఏదైనా వుంటే తప్పకుండా మార్కెటు ఇంట్రవెన్షన్‌కు వెళ్లతాం . లేదు MSP క్రింద అయితే గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో మాట్లాడి MSP మార్కెటుకు ప్రత్తికి గాని, లేకపోతే పోగాకుకు గాని, ఇప్పుడు విచిత్రంగా పోగాకుకు మొన్న పొగాకు రెప్రెజెంటేటీవ్స్ చాలా మంది వచ్చి మార్కెటు లేదన్నారు, ఇప్పుడు అసలు వాళ్లు అనుకున్నదానికి రెట్టింపు వచ్చింది. అది internationalలో వచ్చినటువంటి చేంజస్ వల్ల కానివ్వండి, చైనా కూడా కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చింది అన్నారు. ఏదో రకరకాల కారణాలు చెబుతున్నారు. ఏది ఏమైనా గాని tobacco కు మంచి ధర వచ్చింది. అలాగే కొన్ని సందర్భాలలో ధరలు పడిపోయినప్పుడు, మనం ఏమి చె బుతున్నాం, tobacco particular రేటు తగ్గితే కే.జి. Tobacco Board purchase చేయాలి. Board పెట్టుకోయింది ఊరికే అలంకారప్రాయం కాదు. intervene అయి రైతులకు న్యాయం చేయడం కోసం . మేము బోర్డుని 20 కోట్లు పెట్టి purchase చేయించి ఏదో ఒప్పించాం . కాని Board purchase operations మొదలుపెట్టకుండానే మార్కెటు automatic గా పెరిగింది. అలాగే ఒడిదుడుకులు వస్తున్నప్పుడు, ప్రభుత్వం జాగ్రత్తగా వాచ్ చేస్తూ చర్యలు తీసుకోవల్సి వుంటుంది. రెండవ మాట, tax తగ్గించమన్నారు . అది Aviation Turbine Fuelకు తగ్గించినమాట వాస్తవం . ఒకటి, ఇక్కడ International Airport వస్తున్నప్పుడు దానికి ధర తగ్గించక పోతే మన దగ్గర పెట్రోలు కూడా వేసుకోకుండా ఇతర స్టేషన్స్‌కు వెళ్లి low rate ఎక్కడ వుంటే అక్కడ వేసుకునే అవకాశం వుంది. మనం International flights ను ఎక్కువ నెంబరును ఇప్పుడు రఫ్‌గా వింటున్నా, 139 or 140 దేశాలు డైరెక్టుగా హైదరాబాదు International Airport నుండి వెళ్లడానికి ఆస్కారం వుంది. అందువల్ల ఎక్కువ మంది ఇక్కడకు రావడానికి, అలాగే మన దేశం నుండి ఎక్కువగా మనవాళ్లు ఇతర దేశాలకు వెళ్లడానికి అనువుగా వుంటుదనే ఉద్దేశంతో అది not for petrol, Aviation Turbine Fuelకు మాత్రమే. regular పెట్రోలు కు మామూలుగా వున్నాయి. వారికి తెలుసు. last year ఒక శాతం తగ్గించారు. ఇప్పుడు రేటు పెరిగినపుడు మరి గోల గా వుంటే మన చేతిలో వుండే ఒక శాతం రేటు తగ్గిద్దాం అని తగ్గించారు. ఇప్పుడు వీటి మీద వున్నటువంటి percentage ఏదో rationalize చేశాం . మామూలుగా VAT వచ్చిన తరువాత చాలా commodities మీద different rates of taxation లేకుండా slabs పెట్టాం . చేశాం . బాగా నడుస్తుంది. ఇంకా తగ్గించాలి అంటే కొంచెం కష్టం . డబ్బు వస్తేనే కదా, ఖర్చు పెట్టుకోవడానికి, చాలా పెద్ద ప్రోగ్రామ్స్ పెట్టుకున్నాం . వీటికే ఏలా వస్తుంది అని అంచనాలు వేసుకునేందుకు తలకాయలు బద్దలు కొట్టుకునే పరిస్థితి వస్తుంది. ఇంకా త గ్గించేందుకు ప్రయత్నం చేస్తే, మరల deficit కు వెళ్లె అవకాశంవుంటుంది. అది ఇప్పుడు ఆలోచించడం మంచిది కాదు. ఇంకా better days వస్తే తప్పకుండా ఆలోచిద్దాం . వారు మూడవ మాట అడిగారు. ప్రాజెక్ట్సులో అక్కడక్కడ leakages అవి వున్నాయన్నారు. ప్రాజెక్ట్సులో ఎక్కడన్న లీకేజిలు వున్నా immediateగా ఎంక్వయిరీ చేయించి సంబంధితమైనటువంటి అధికారి, నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి వారు, లోపానికి కారకుడైనవారు ఎవ్వరైనా సరే వెంటనే merciless గా చర్య తీసుకుని rectify చేసి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చేవల్సిన ప్రాజెక్టులను కాపాడుకుందాం .

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రి గారు కొన్ని, కొన్ని చెప్పమన్నారు. మరి కంటిన్యూ చేయమన్నారు. అట్లాగే ఇప్పుడు సంక్షేమము వుంది. సంక్షేమము చూసినట్లయితే, గతంలో నాలుగు

సంవత్సరాల నుంచి కూడా SC,ST,BC , Minorities వీటన్నింటికి కూడా సంక్షేమానికి చాలా తక్కువగా కేటాయిస్తున్నారు. .5 శాతం నుంచి అక్కడ 3.5 వరకు కూడా, 3% వరకు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇప్పుడు కూడా బి.సి. సంక్షేమాన్ని చూసినట్లయితే .5 దాటి వెళ్లినట్టి పరిస్థితి లేదు.మీకు ఎప్పుడైతే income పెరిగిందో ఆ incomeను బేస్ చేసుకుని దానికి తగినట్టుగా దీనికి కేటాయింపులు పెరుగలేదు. గత సంవత్సరంలో కంటే ఈ సంవత్సరం పెంచామని చెప్పారు తప్ప, పెరిగిన incomeను దృష్టిలో పెట్టుకుని పర్సెంటేజి ప్రకారం మీరు తయారుచేసి దాని ప్రకారంగా పెంచడం, చేయలేదు. 52% BCలు వున్నారు . దానికి తగినట్టుగా కేటాయింపు చేయకపోయినా సరే కొంచెమైన మెరుగు కనిపించే విధంగా పరిస్థితి వుండాలి. ఆ విధంగా కేటాయింపులు చేయడంలో విఫలమయ్యారు . దాన్ని ఏమైనా పెంచడానికి ప్రయత్నం చేస్తారా, తరువాత ఈ భూములు అమ్మి వచ్చిన డబ్బు ను సేకరిస్తామని చెప్పడం జరిగింది. ఇది మన సంపదను పెంచడానికి వీలు కాదు. రోశయ్య గారు సంపదను సంపాధించడానికి ప్రయత్నం చేయాలి గాని, మన సంపదను అమ్మేందుకు ప్రయత్నం చేయ్యాడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం . దాన్ని మీరేమన్నా withdraw చేసుకుంటారా . తరువాత మరి SEZలకు ....

శ్రీ కె. రోశయ్య : మళ్లీ తరువాత, ఒకదాని తర్వాత ఒకటి అయితేనే బెటరు, అన్ని గుర్తు పెట్టుకోవడం నావల్ల కాదు. అధ్యక్షా, మొదటిది, బి.సి. యస్.సి. యస్.టి. సంక్షేమము గురించి చెప్పారు. ఒకటి గుర్తు పెట్టుకోవాలి వీరభద్రరావు గారు. వెల్ఫేర్‌కు గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ ఇచ్చాము అనీ చెప్పడమే కాకుండా, రాజీవ్ ఆరోగ్య శ్రీ పెట్టాము. 450 కోట్ల రూపాయలు పెట్టబోతున్నాం . దీనివల్ల బెనిఫిట్ పొందే వాళ్లు ఎవరు, సంపన్న వర్గాల వారా? భలేవారే! what is meant by welfare? పెన్షన్లు saturation పెట్టి ఇస్తున్నాం . ఇండ్ల విషయములో ప్రతి పేద వాని ఇంటికి వెళ్లి తలుపు తట్టి నీకు ఇల్లు వుందా లేదా అని ఇస్తున్నాం . This is part of welfare. స్థలాలు ఇస్తున్నాం . ఇండ్లు కూడా కట్టి ఇస్తున్నాం . ఎంప్లాయ్‌మెంటు ఇస్తున్నాం . NREGP క్రింద, ప్రతి ఒక్కరికి పనిచేసేదానికి పని చూపినా, చూపలేకపోయినా తను కార్డు తీసుకుని ముందుకు వస్తే, వంద రోజులు వేజస్ అతనికి ఇస్తున్నాం . ఇవన్ని కూడా వెల్ఫేర్‌లోని మెజర్సు ఇవి. మీరు డైరెక్టుగా వెల్ఫేర్‌లో చెప్పింది గూడా మీరు ఇదివరలో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాము. ఇందులో ఎవరికి వస్తాయి. కార్డు వున్నవారికి. కార్డు వున్న వారు ఎవరు? నూటికి ఎంతమంది వున్నారు? కనుక దయచేసి వీరభద్రరావు గారు వెల్ఫేర్ విషయములో జాగ్రత్తగా ఆలోచించండి. వెల్ఫేర్ మీన్స్ డైరెక్టుగా మనం ఇచ్చేదే కాదు. అలాగే మెస్ చార్జీలు మేము పెంచాం . స్టుడెంట్స్ హాస్టళ్లలో, గతంలో తొమ్మిదేళ్లల్లో ఎంత పెంచారు? పర్సంటేజి వైజ్ మీరు చెప్పండి. నేను అలా అడగడం లేదు. మీరు పెంచారా లేదా అని, మేము పెంచలేదని మొండిగా వాదించడం కాదు. మామూలుగా 40% 2008-09లో మూడు నుండి ఏడు వరకు వున్న వాళ్లకు 40% పెరుగుతుంది. అంటే 338 నుండి 473రూపాయలకు పెరుగుతుంది. అలాగే పర్సంటేజి మీరు అడిగారు అది 40%.

శ్రీ దాడి వీరభద్రరావు: అలా కాదుసార్, గవర్నమెంటు బడ్జెటులో పర్సంటేజి గురించి.

శ్రీ కె. రోశయ్య : నో నేను దీంట్లో పర్సంటేజి చెబుతున్నాను. ఇప్పుడు మీరు మొత్తం అంటే మళ్లీ కూర్చొని కూడి పర్సంటేజి లెక్కకట్టాలి. నేను ఏమన్నానంటే, ఇవన్ని కూడా లెక్కవేసుకోండి. రైస్

కాని, ఆరోగ్యంకాని, విద్య కాని, స్కాలర్‌షిప్పులు కాని ఇవ్వన్నీ కూడా, వీటిలో saturationకు వెళ్లాం . 8th to 10th Class గతంలో 412 వుండేది. ఇప్పుడు 536కు ఇచ్చాం. అది 30% decrease over last year. అలాగే cosmetics for boys 50% increase, for girls 75% increase. uniform 100% increase, stitching charges 40/- per pair.

మ.1.50

హాస్టల్సులో కనీస అవసరాలైన టాయిలెట్సు, బాత్రూమ్సు వాటి రిపేర్సు కోసం రూ.341 కోట్లు కేటాయించాం. ఇది ఒక పెద్ద ప్రోగ్రాము.

ముఖ్యమంత్రి గారు మా అందరికీ చెప్పారు, ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు. శాసన సభ్యులకు, శాసన మండలిలో అందరికీ అపీల్ చేశారు, పార్టీల ఎఫిలియేషన్‌తో సంబంధం లేదు. ఇదొక వెల్ఫేర్ యాక్టివిటీ. మీ ప్రాంతంలో హాస్టల్సుకు టాయిలెట్సు ఉన్నాయా లేవా? స్కూల్సుకి కాంపౌండు వాల్సు ఉన్నాయా లేవా? లేకపోతే ఎస్టిమేట్సు తయారు చేయించి గవర్నమెంటుకు పంపించండి. వీటన్నిటినీ యుద్ధ ప్రాతిపదిక మీద బాగు చేయాలి. రాబోయే 5-6 నెలల్లో ఏ హాస్టల్‌లోనూ టాయిలెట్ లేదని గాని, ఏ స్కూలు లోను కాంపౌండువాల్ లేదని గాని మాట రాకూడదు. హాస్టల్సు గరల్స్ గాని, బాయిస్ గాని నరక కూపాలుగా ఉన్నాయని వింటున్నాను. అవి నరక కూపాలుగా ఇప్పుడు కాదు, గత 3 ఏళ్ల నుంచి కాదు, చాలా కాలంగా ఉంటున్నాయి. స్టాండర్డ్సు లేవు, పట్టించుకోలేదు. ఇప్పుడు దాని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టి అడిషనల్‌గా ఫండ్సు ఇచ్చి, డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అధ్యక్షా, సభ్యులు రేపు, ఎల్లుండి హైదరాబాదులో ఉండవచ్చు. తర్వాత వారు వారి నియోజకవర్గాలకు వెళ్లి, హాస్టల్సు చూసి, వాళ్లకు అవకాశం లేకపోతే, ఎవరినైనా డెప్యూట్ చేస్తే, ఆ మనిషి చూసి వచ్చి, వారం రోజులలో రిపోర్ట్సు అందించాలని వారు ఆదేశించారు. నేను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, మీరు మీ నియోజక వర్గాలకు వెళ్లి, స్కూల్సు, హాస్టల్సు విజిట్ చేసి, అక్కడ ఏమి కావాలన్నది ప్రాపర్‌గా ఎస్టిమేట్ వేసి పంపిస్తే, డూప్లికేషన్ లేకుండా చేసేదానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ బి. మోహనరెడ్డి : సార్, పిఆర్‌సి గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మోహనరెడ్డి గారు, సుబ్బారెడ్డి గారు, సుధాకర రెడ్డి గారు మీరందరూ కూడా యాక్చ్యువల్‌గా ప్రభుత్వోద్యోగుల సంక్షేమం గురించి, అధ్యాపకుల, ఉపాధ్యాయుల గురించి మీరు, రామయ్య గారు నిరంతరం పోరాడుతున్నారు. వారికి కావలసిన వాటి గురించి కోరుతూనే ఉన్నారు. అధ్యక్షా, ఉన్నటువంటి వనరులను చూసుకుని, వారినెపుడూ నిరాస పరచడం గాని, వారు నిరాస పడటం గాని ఎప్పుడూ జరగలేదు. ప్రతి సందర్భంలో వారు కోరినవి అన్నీ కాకపోయినా, వారితో మాట్లాడి వారు తృప్తితో అంగీకరించేటట్లు చూస్తున్నాం. ఇప్పుడు పిఆర్‌సి అడుగుతున్నారు. మీరు శాసన మండలిలో అక్కడ నుంచి ప్రశ్న వేస్తే, నేనిక్కడ నుంచి జవాబు చెప్పేది కాదు. నేను ముఖ్యమంత్రి గారితో క్యాబినెట్‌లో ప్రస్తావించి, మోహనరెడ్డి గారు, మిగిలిన సభ్యులు, మాట్లాడినా మాట్లాడకపోయినా, కౌన్సిల్‌లో ఉండే సభ్యులు మీరందరూ ముక్త కంఠంతో పిఆర్‌సి కావాలని కోరా

రని, దాని మీద ఎట్లా నిర్ణయం తీసుకుంటారని వారి నోటీసుకు తీసుకువెడతా. I will take it to Cabinet.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఎక్కువ ప్రశ్నలు అడగవద్దన్నారు. ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమయింది. కనీసం ఆర్టీసీ బస్సులకు డీజిల్, పెట్రోలు మీద సేల్సు టాక్సు తగ్గిస్తే బాగుండేది. ప్రభుత్వం అందుకు ముందుకు రాలేదు. ప్రాజెక్ట్సు డ్యామేజి అయ్యాయి. వాటి మీద విచారణ చేస్తామన్నారు. కాని చేసిన వ్యవహారం లేదు. బిసి, ఎస్సి, ఎస్టి లకు మెరిట్‌లో ముందు చేస్తాము. మెరిట్‌లో వారు కవర్ అవుతారు. మెరిట్ అయిపోయాక స్పెష ల్‌గా ఫండ్సు కేటాయించాలి. కాని జనరల్ ఫండులో ఎస్సిలు, బిసిలు, ఎస్టిలు ఇంత మంది ఎన్ జాయ్ చేస్తున్నారనే విధంగా మినిస్టరు గారు మాట్లాడుతున్నారు. అది సరైన విధానం కాదు. అది హౌసింగ్ గాని, ఏదైనా గాని జనరల్ ఫండులో సెపరేట్‌గా ఉంచాలి. అది అందరూ ఎంజాయ్ చేస్తారు. అది గాక ప్రత్యేకంగా ఇచ్చేది సంక్షేమం. దానికి ప్రాధాన్యత నిచ్చేది సంక్షేమం. అలా కాకుండా జనరల్ ఫండులో హౌసింగ్ చేశాము, రోడ్లు వేశాము, కాబట్టి రోడ్లు మీద ఎంతమంది బీసీలు, ఎస్సిలు నడు స్తున్నారు అలా లెక్కబెడుతున్నాం. అది మేము వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారూ, నాకు అర్థమైంది. మీరు వ్యతిరేకించి ప్రొటెస్టు చేయడా నికి సిద్ధంగా ఉన్నారు. నేను కోరేది, రీజనబుల్‌గా ఉండండి. అందరికీ ఇళ్లు వస్తాయా? మీకూ నాకు వస్తాయా? ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి మీరు నేను అర్హత కలిగి ఉన్నామా?

శ్రీ దాడి వీరభద్ర రావు : వెల్ఫేర్ అనేది డిఫరెంట్ ఎకౌంట్. అందులో కలపడానికి వీలు లేదు.

శ్రీ కె. రోశయ్య : వివరాల్లోకి వెళ్లకుండా గవర్నమెంటు చేసేది అసంతృప్తిగా ఉంది కాబట్టి, వాకవుట్ చేస్తున్నాము అంటే నేను కాదనను. రియలిస్టిక్‌గా మాట్లాడండి.

శ్రీ దాడి వీరభద్రరావు : జనరల్ ఫండులో బిసి,ఎస్సి,ఎస్టిలకు కలపడం సరైనది కాదు. అలాగే భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారొక మాట అన్నారు. నేను మొదట్లో కూడా చెబుతానన్నాను. భూములు అమ్మి ఖజానాకు డబ్బు తెచ్చుకుంటున్నారన్నారు, ఇది సరైన విధానం కాదన్నారు. గత 2007-08 బడ్జెటు శాసన సభలో పెట్టేనాటికి రూ.8,700 కోట్లు భూముల అమ్మకం ద్వారా వస్తుందని చెప్పేము. అది శాసన సభ ఆమోదం కూడా పొందింది. ఇందులో దాచిపెట్టడం లేదు. రహస్యం లేదు. అక్కడక్కడ చాలా గవర్నమెంటు ల్యాండ్సు అనాధరైజుడుగా ఆక్యుపై అవుతున్నాయి. వాటిని రక్షించుకోలేకపోతున్నాము. కలెక్టర్సుని డ్రైవ్ తీసుకుని గవర్నమెంటు భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో ఐడెంటిఫై చేయమంటే ప్రతి కలెక్టరు కోటి రూపాయలివ్వండి, రూ.2 కోట్లు ఇవ్వండంటు న్నారు. అలాకాక డైరెక్టుగా ప్రజల మీద పన్ను వేసి, ఇబ్బంది పెట్టడం మంచిది కాదు. పన్నులు వేస్తే భరించలేకపోతారు. అందువల్ల పన్నులు 4 ఏళ్ల నుంచి వెయ్యకుండా, భారం వెయ్యకుండా, తగ్గిస్తూ, వారి ఆదాయాలు పెరుగుతున్నా ఇబ్బంది పెట్టకుండా, అది కూడా ప్రజల సొమ్మే, అక్కడక్కడ ఉన్న

బిట్సుని అమ్మి కొంత ఖజానాకు తీసుకుంటున్న మాట వాస్తవం. ఇది దాపరికం గాని, దొంగతనం గాని కాదు.

ఇదే సందర్భంలో వీరభద్రరావు గారికి ఒక మాట మనవి చేస్తున్నాను. గతంలో ఈ రాష్ట్రంలోనే స్పోర్ట్సుమెన్‌ని తయారు చేయడానికి, మంచి పనే, నేను కాదనడం లేదు, అంతకు ముందు గేమ్సు జరిగితే, మంచి స్పోర్ట్సుమెన్ లేకపోతే, ఆ రాష్ట్రం నుంచి, ఈ రాష్ట్రం నుంచి డబ్బు ఇచ్చి కొన్నాం. కనుక కొనకూడదు మన వాళ్లనే తయారు చేసుకుందాం అనుకోవడం మంచిదే.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : వేరే రాష్ట్రాల నుంచి ఎమ్మెల్సీలను తెచ్చుకోవడం లేదా?

శ్రీ కె. రోశయ్య : రాజ్యసభకే, విజయవాడలో హరీంద్రనాథ్ చటోపాధ్యాయ వచ్చాడు. గెలిచాడు, కమ్యూనిస్టు నాయకుడిగా. నూటికి నూరు పాళ్లూ అది యదార్థమే. నాయకులను తెచ్చుకోవడం కొనుక్కోవడం కాదు. ఓట్ల కోసం వచ్చారు. ప్రజలు వారికి ఓటు వేశారు కాబట్టి గెలిచారు. కాని స్పోర్ట్సుమన్ అలాక్కాదు. మనం డబ్బిచ్చి కొనుక్కొచ్చాం. గుర్తు పెట్టుకోండి. వాడు బెంగాలీ అయితే, ఆంధ్రప్రదేశ్ బొమ్మ పెట్టుకుని ఆడటానికి ఎంతిస్తారని అడిగేడు. మ్యాచ్ ఫిక్సింగ్.

శ్రీ దాడి వీరభద్రరావు : శరద్‌పవార్ వ్యవసాయాన్నీ, దేశాన్ని వదిలేసి క్రికెట్ ఆడుకుంటున్నాడు.

శ్రీ కె. రోశయ్య : మంత్రిగా పని చేస్తూ. ఆయనకు క్రికెట్ మీద కొంత హాబీ ఉంది. ఇప్పుడు మంత్రులుగాను, శాసన సభ్యులుగానూ పని చేసే వాళ్లు వాళ్ల వృత్తుల మీద సాయంత్రం పనులకు వెడతారు. కొంతమంది క్లబ్బులకు వెడతారు. కొంతమంది హరికథా కాలక్షేపం కొరకు, కొంతమంది సంగీతం వినడానికి వెడతారు. అవి ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్. అది మనల్ని ఎడ్యుకేట్ చేసే వాటిల్లో భాగం. కొంతమంది ముసలి వాళ్లు, నాలాటి వాళ్లు ఎక్కడికీ వెళ్లకుండా కూర్చుంటారు. అది ఒక్కొక్కళ్ల ప్రవృత్తి. నేను మనవి చేసేది, భూముల అమ్మకం అనేది ప్రజల మీద భారం వేయకుండా ఉండటానికి చేసింది. నేను మనవి చేసేది, నలుగురు స్పోర్ట్సుమెన్‌ను తయారు చేయడానికి వారు చేసింది మీరు సమర్థిస్తారా చెప్పండి, ఓపిగ్గా విని, సమాధానం మీ మనసులో ఆలోచించండి.

మ. 2.00

అధ్యక్షా, గచ్చిబౌలిలో నాలుగు వందల ఎకరాల భూమిని ఎకరం రూ.50 వేలరూపాయల చొప్పున, దాదపు 20 కోట్ల రూపాయల వరకు ధర ఉన్న ఎకరం భూమిని రూ. 50వేల చొప్పున ఇచ్చారు. వారు గవర్నమెంట్‌లో లేరు. శాసనసభ డిజాల్వైపోయింది. వారు కేర్ టేకర్ గవర్నమెంట్‌లో ఉండి, కేర్ టేకర్ గవర్నమెంట్ మన రాజ్యాంగంలో ప్రత్యేకంగా లేకపోయినా, రొటీన్ వర్క్ జరగడానికి తప్ప ప్రత్యేకమైన పాలసీ డెసిషన్స్ తీసుకోరాదు. అటువంటి సమయంలో ఉదయం 11 గంటలకు క్యాబినెట్‌లో తీర్మానం చేసి సాయంత్రం మూడు గంటలకు రిజిస్ట్రేషన్, నాలగున్నర గంటలకు హ్యాండోవర్ చేయడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత చూస్తే, ఎంత తెలివికలవారంటే మన

వాళ్లు, రాష్ట్రం మీద ఎంత అభిమానం ఉందో చూడండి. ఏదైనా వివాదం వస్తే లండన్ కోర్టుకి వెళ్లా లంట.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : ఒక్క రూపాయికి ఫ్యాబ్‌సిటీ ల్యాండ్...

శ్రీ కె. రోశయ్య : ఇదిగో రేవంత్‌రెడ్డి ఊరికే దూకబాకవయ్యా. దూకితే కాళ్లు విరుగుతాయి. మరీ అంత వేగం వద్దు. మీకు కావాల్సినది ఏదంటే అదే చెపుతాను.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : ఎల్లంపల్లి గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : ఎల్లంపల్లి, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ గురించి చెపుతాను. రూ. 418 కోట్లు అయ్యేది, మీ పుణ్యామా అంటూ రూ.3440 కోట్లు అయింది. అధ్యక్షా, మాటకు మాట అనవ సరం. కొంచెం సవ్యంగా నడుపుకొందాము. గచ్చిబౌలీనే కాకుండా మామిళ్ల పల్లి అనే చోట ఐదు వందల ఎకరాలు ఇచ్చారు. ఎకరం పాతిక వేల చొప్పున ఇచ్చారు. ఇక్కడ ఏడు స్టేడియంలు ఉన్నాయి. లాల్ బహదూర్ స్టేడియం ఉంది. దాని నుండి గచ్చిబౌలీ పెద్ద స్టేడియం ఉంది. వీటన్నిటిని నువ్వు ఫ్రీగా మెయింటేన్ చెయ్యి మహానుభావా. నీకు మెయింటెనెన్స్ బాగా కుదురుతుంది. వాటర్ ఫ్రీ, పవర్ ఫ్రీ,దానికి వచ్చే ఆదాయం నువ్వు తీసుకో, నువ్వు దాన్ని చూస్తున్నావు కాబట్టి. ఏడు స్టేడి యంలకు ఇచ్చి సంవత్సరానికి రూ. 235 కోట్లు మెయింటెనెన్స్‌కి ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ఏమి చేయడానికి ? అల్టిమేట్‌గా ఏమిటి అంటే నలుగురు స్పోర్ట్స్‌మెన్స్ తయారు కావాలి. స్పోర్ట్స్‌మెన్ వద్దని అనను. రాష్ట్రాన్ని అమ్మేసి కాదు. అమ్మడమే కాకుండా ఎంత దుర్మార్గమంటే... వివాదం వస్తే లండన్ కోర్టుకు వెళ్లి తేల్చుకోవాలా. ఆ షరతుతో ఇక్కడ ఇస్తారా. మేముఅలా కాదు. ముందు ప్రకటన ఇచ్చి, బహి రంగంగా ఆక్షన్ పెట్టి ఎంత ధర వస్తే అంత రాబట్టి ఖజానాలో కలుపుతామని అన్నాము. ఇది విధానపర మైన నిర్ణయం. మా నిర్ణయాన్ని మీరు విభేధిస్తే విభేదించండి. కానీ, ఇది తప్పుపట్టడానికి వీల్లేదు. గతంలో మీరు చేసింది విధానపరమైన నిర్ణయం కాదు. క్యాబినెట్‌కి అధికారం లేని రోజున, క్యాబినెట్‌కి ఎలక్టెడ్ గవర్నమెంట్ లేని రోజున శాసనసభ రద్దు అయిన తరువాత మీరు చేసిన పొరపాట్లు ఉన్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : గత పొరపాట్లనే మీరు చేస్తారన్నమాట. మీరు అక్కడ తప్పు చేశారు కాబట్టి మేము వెయ్యి తప్పులు చేస్తామన్న రీతిలో మీరు ఉన్నారు.

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారు, మీరు ఒక తప్పు చేస్తే వెయ్యి తప్పులు చేస్తామనే చవ టలం కాదు. మేము అలాంటి చవటలం కాదు. మీరు లండన్‌లో కేసు పెట్టుకోమని అంటే, మేము అమెరికాలో కేసులు పెట్టమనే వారం కాదు.

(అంతరాయం)

శ్రీ పి. సుధాకరరెడ్డి : అధ్యక్షా, 23 సంవత్సరాల తరువాత ఈ శాసనమండలి....

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ 'సెజ్'ల వల్ల రైతులకు నష్టం వచ్చే పరిస్థితి ఉంది. రైతులు మా భూములు ఎప్పుడు పోతాయో అనే ఆందోళనలో ఉన్నారు. యు.పి.లో మాయావతి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏ పరిశ్రమ పెట్టినా రైతులతో బార్గేన్ చేసి, కావాల్సిన రేటు ఇచ్చుకొని మీరు కావాల్సిన పరిశ్రమలు పెట్టుకోవాలనే పాలసీ ఇచ్చారు. అక్కడి రైతులు acceptable decision క్రింద టేకప్ చేశారు. ఆ రకంగా కాకుండా మీరు కేవలం మీడియేటర్‌గా ఉండి, వీటన్నిటిని అక్వైర్ చేస్తామనే విధానాన్ని మీరు అమలు పరుస్తున్నారు. రైతులు అప్పుల పాలైపోయారు. సహకార సంఘాల ఋణాలు రద్దు చేస్తామని మీరు ఏ విధమైన హామీ ఇవ్వలేదు. ఈ విధంగా రైతులకు ఎస్.సి. ఎస్.టి. లకు, బలహీన వర్గాల వారికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తోంది కాబట్టి ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మా తెలుగుదేశం పార్టీ సభ నుండి వాకౌట్ చేస్తోంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె. రోశయ్య : కేంద్ర ప్రభుత్వం ఈ రోజు బడ్జెట్‌లో రైతాంగానికి ఋణ విముక్తికి గాను రూ.60 వేల కోట్లు కేటాయించింది. దీంట్లో మన రాష్ట్రం, ప్రముఖ పాత్ర వహించి, కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో మన ముఖ్యమంత్రి గారు, మన పార్లమెంట్ సభ్యులు, మన రైతు ప్రతినిధులు, పదే పదే చెప్పి ఇక్కడ జరుగుతున్న వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు చూసి మన్‌మోహన్ సింగ్ గారు, పెద్ద మనస్సు చేసుకొని రూ. 60 వేల కోట్లు దేశం మొత్తం మీద వెసలుబాటు కల్పించారు. మనందరం మనస్సు కలిగిన వారమైతే యునానిమస్‌గా మన్మోహన్ సింగ్ గార్ని అభినందించాలి.

శ్రీ పి. సుధాకరరెడ్డి : అధ్యక్షా, 23 సంవత్సరాల తరువాత, ఈ పెద్దల సభకి ముఖ్యంగా పెద్దలు రోశయ్య గారు, ముఖ్యమంత్రి గారి సారధ్యంలో, సోనియాగాంధీ గారి పుణ్యాన, ఎవరి కారణంగా సభ రద్దు అయిందో వారికి అవకాశం కూడా ఈ పరిస్థితి వల్లే వచ్చింది. పెద్దలను నేను కోరేది, ఎమ్.ఎల్.సి.లకు కూడా బడ్జెటులో డెవలప్‌మెంట్ ఫండ్ ఇచ్చే విధంగా పెద్దలు రోశయ్య గారు ఆలోచించి, ఎమ్.ఎల్.సి.లకు ప్రొవైడ్ చేయాలి. ఇప్పటికే మీరు అభినందనీయులు. ఇంకా ఎమ్ఎల్‌సిల తరపున కూడా అభినందనీయులు. బడ్జెటులో అన్నీ ఉన్నాయి. కన్నులు ఉండి కూడా చూడలేని వారికి, చెవులు ఉండి కూడా వినలేని వారికి వినపడదు. వారి క్యాసెట్ వారు వేస్తూనే ఉంటారనుకోండి. పాపం చంద్రబాబునాయుడు, పైన ఉన్న ఆయనా ఈ సభ రద్దు కావడానికి గతంలో పుణ్యం కట్టుకొన్నారు. పెద్దల సభ, శాసనపరిషత్ వచ్చిన తరువాత 13వ బడ్జెటు ప్రవేశ పెట్టారు. మీరు సహృదయంతో ఆలోచించి ఎమ్.ఎల్.సి. లకు కూడా డెవలప్‌మెంట్ ఫండ్ నిమిత్తం ప్రొవిజన్ పెట్టి ఇస్తారని అనుకొంటున్నాను.

శ్రీ పాలడుగు వెంకటరావు : అధ్యక్షా, ప్రవేశపెట్టిన బడ్జెటు కాంగ్రెస్ పార్టీకే కాదు, నాకు కూడా చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వం ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని అనుకొంటున్నాను. గతంలో జరిగిన ఆర్థిక తప్పులను మనం రెక్టిఫై చేసి ఆ విషయాలను వెనక్కు రాబట్టి దాని వల్ల మనం కొంత ఆదాయాన్ని రాబట్టే ప్రయత్నం మీరు చేస్తారా అని అడుగుతున్నాను. షుగర్ ఫ్యాక్టరీలను, స్పిన్నింగ్ మిల్స్‌ని అమ్మేశారు. వీటికి రియల్ వ్యాల్యూ కుట్టకోకుండా వంద కోట్లు ఉంటే పది కోట్లకు అమ్మారు. వీటన్నిటిని తిరిగి మీరు తీసుకొంటారా? భూమిని తీసుకొనే హక్కు మనకు ఉన్నప్పుడు, ఏ

ఫ్యాక్టరీ నైనా మనం తీసుకొనే హక్కు ఉంటుంది. కానీ ఆ ధర వారు బాగుచేసిందో, లేక మరొకటో మనం కట్టాల్సి ఉంటుంది.

మ. 2.10

రూ. 1000 తేడా వారు చేశారు. ఆ విషయాలన్నీ మనం రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో తీసుకోకపోతే, తిన్నవాడు తిని పోతున్నాడు అనుకుంటే మాత్రం ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. స్పిన్నింగ్ మిల్సు గురించి చెప్పారు. వాటిని రివైవ్ చేస్తారా? దానిని ఈ రాష్ట్రాన్ని, దృ ష్టిలో పెట్టుకుని ఒక 5 సంవత్సరాలో, 10 సంవత్సరాలో లీజుకు ఇచ్చారంటే బాగుంటుంది. షుగర్ ఫ్యాక్టరీలను తీసుకుని బాగుచేసి వాటిని అప్పగించండి అంటే అదీ చేయలేదు. అలా చేయకుండా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో లైఫ్ లాంగ్ ఇచ్చారు. కాబట్టి మీరు ఆ విధంగా మనం ఎఫెక్టివ్‌గా పుంజుకోవడానికి అవకాశం ఉంది. అవి వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. తిన్న వాడు తినిపోయాడు అనే పద్ధతిగా ఉండకూడదు. కాబట్టి ఆ విషయాన్ని పరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వెంకట రావు గారి సలహా బాగుంది. అంతకంటే సంతోషకరం వేరే ఏముంటుంది? డబ్బు వచ్చే మార్గం ఉంటే అంతకంటే నాకేం కావాలి. చాలా సంతోషం . అధ్యక్షా, వారికి ఒక మాట మనవి చేస్తున్నాను. భారత్‌కు 900 ఎకరాల భూమి ఏదైతే ఉందో మామిళ్లపల్లి భూమి, మరో 500 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. గచ్చి బౌలీలో 400 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ అయిపోయింది. దానిపై ఒక సబ్ కమిటీ కూడా వేయడం జరిగింది. ఆ సబ్‌కమిటీ వేసి ఈ రాష్ట్రంలోనే కాదు దేశంలోకల్లా ఉన్నతమైన న్యాయమూర్తులను అంటే మంచి లీగల్ అడ్వైజర్సును వేసి , ఎజిని కూడా కనుక్కొని వారిని పంపించి చేసినా కూడా ఏ మార్గమూ కనపడటం లేదు. అవి హ్యాండోవర్ అయిపోయాయి. రిజిస్ట్రేషన్స్ అయిపోయాయి. మళ్లీ గవర్నమెంటుకు ఆ భూములు కావాలంటే ఈ రోజు మార్కెటు ధర ఏదైతే ఉందో అది ఇస్తే తప్ప మనం ఎక్వైర్ చేసుకోవడానికి వీలు లేదు. You cannot take it back అందువల్ల హ్యాండోవర్ చేసుకోకుండా, రిజిస్ట్రేషన్ కాకుండా ఉచితంగా హ్యాండోవర్ చేశారు. మామిడిపల్లిలో దాన్ని మాత్రమే తీసుకుంటే రిజిస్ట్రేషన్ కాలేదు. వారికి పొసెషన్ ఇచ్చారు. దానిని విత్‌డ్రా చేశాము. అది సరిపోయింది కాని, 400 ఎకరాల భూమిలో ఒక్క సెంటు భూమిని కూడా మం వెనుకకు తీసుకోలేకపోయాము. వెంకట రావు గారికీ ఈ పరిస్థితి తెలిసే ఉండాలి.

స్పిన్నింగ్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీలూ అన్నీ కలిసి చూసినట్లైతే, నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ ఏషియాలోకెల్లా చాలా పెద్ద ఫ్యాక్టరీ కొన్ని వేల ఎకరాల భూమి ఉన్నటువంటిది. ఆ కథంతా చెప్పక్కరలేదు. దానిని అమ్మివేయడం జరిగింది . మన గవర్నమెంటు వచ్చిన తర్వాత దీనిపై హౌస్ కమిటీని వేయడమే కాకుండా, గవర్నమెంటు కూడా పరిశీలన చేసి దానిని వెనుకకు తీసుకోవాలని ప్రయత్నం చేశాము. Some how కోర్టుకు వెళ్లాము. కోర్టు మన వాదనను అంగీకరించలేదు. హౌస్ కమిటీ వేయడం జరిగింది. వారు కూడా దానిని తీసుకోవాలనే భావనను వ్యక్తం చేశారు. కానీ మధ్యలో లీగల్ ప్రాబ్లెమ్స్ వున్నాయి.

ఎక్కడైతే మన ప్రాపర్టీస్ ఉన్నాయో, వాటిని అమ్మి డాక్యుమెంటేషన్స్ పూర్తి చేసి కొన్న వాళ్ల స్వాధీనం అయ్యాయో, అటువంటి వాటిని మళ్లీ తీసుకోవాలంటే ఇప్పుడు ఉన్న మార్కెటు రేటు ప్రకారం మనం తీసుకోవాలి. అప్పుడు గాని అది మనకు రాదు. లేదూ మనం ఎడిషినల్‌గా రూ. 10 కోట్లు ఖర్చు పెట్టినా కూడా అది మన స్వాధీనంలోకి రానటువంటి పరిస్థితి. మార్కెటు రేటు ప్రకారం మనం దానిని తీసుకుని మళ్లీ నడిపించడం అంటే మనకు అది భారం అవుతుంది. ఈ గవర్నమెంటు చేసిన మహత్తర కార్యక్రమం ఏమంటే వారు అమ్ముకున్నవి అమ్ముకోగా, ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి ఇంకా 7 షుగర్ ఫ్యాక్టరీలు మిగిలి ఉన్నాయి. వాటికి కూడా వారు అమ్మాలనే అనుకున్నారు. కాని అవి పోలేదు. వాటిని మనం కాపాడుకున్నాం . మోడ్రనైజ్ చేశాము. అవి పనికి వచ్చే విధంగా చేసుకోగలిగాము. అలాగే స్పిన్నింగ్ మిల్సు కూడా ఒకటో అరో మిగిలి ఉన్నాయి. మిగిలిన వాటిని రియల్ ఎస్టేట్ చేశారు. వారి చేతుల్లోకి పోయిన తర్వాత వారు మిల్స్ తీసి వేసి రియల్ ఎస్టేట్ చేశారు. అలాంటి వాటిని మనం ఏమీ చేయలేము. వెంకట రావు గారి ఆలోచన, ఆత్రుత నాకు కూడా ఉంది. దానికి మోస్ట్ వెల్‌కం . కానీ ఇప్పుడు మనం చేయగలిగింది ఏమీ లేదు.

మిత్రులు సుధాకర రెడ్డి గారు నియోజకవర్గాల డెవెలప్‌మెంట్సు గురించి చెప్పారు. గత సంవత్సరం బడ్జెటులోనే దీనిని మనం పెట్టలేకపోయాము. వారు అడిగారు. మీ అందరి ఆలోచనే మా ఆలోచన. అందులో తేడా ఏమీ లేదు. 2008-09 సంవత్సరం మన పెట్టిన బడ్జెటులో అసెంబ్లీ కాన్‌స్టెన్సీ డెవెలప్‌మెంట్ ఫండు లేకుండా చేశాము. ఈ ఏడాది శాసన సభ్యులు తిడుతున్నారు. ఈ విషయంలో పేచీ ఏమీ లేదు. కాబట్టి మరలా ఎప్పుడైనా దానిని పెట్టాలి అనుకుంటే తప్పకుండా మీకు కూడా చూడటం జరుగుతుంది. మార్పులు ఎక్కడా లేవు.

శ్రీ బి. రాధా కృష్ణయ్య : అధ్యక్షా, సమానంగా లేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మామూలుగా మనం చేసింది ఏమిటంటే మండలానికి సుమారుగా ఒక 90 లక్షల రూపాయలు వచ్చేట్లుగా, మండల డెవెలప్‌మెంటు కోసం ప్రత్యేకంగా గ్రామాలలో ఇంటర్నల్ రోడ్సు డెవెలప్‌మెంటు కోసం రాష్ట్రం మొత్తం మీద ఒక పెద్ద స్కీం టేకప్ చేశాం . ఎమ్మెల్యేలు, ఎంపీలూ, ఎమ్మెల్సీలూ అందరూ కలిపి దానిలోనే ఉంటారు. అందరూ కూడా అక్కడ డబ్బు దుర్వినియోగం కాకుండా, వర్క్సు స్టాండర్డ్సు తగ్గకుండా , మన అందరం నలుగురం నాలుగు కళ్లు వేసి చూసి బాగు చేయించుకుంటే అదే మన పేరుతో జరిగినటువంటి అభివృద్ధి అవుతుంది. భవిష్యత్తులో ఎప్పుడైనా ఎమ్మెల్యేలకు మళ్లా ఆ విధంగా డబ్బు సెపరేటుగా ఇచ్చే ఆలోచన వచ్చిన రోజున తప్పకుండా ఎమ్మెల్సీలను కూడా దృష్టిలో పెట్టుకుంటాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, గౌరవనీయులు రోశయ్య గారు టిడిపి ప్రభుత్వంలో ఉన్న అంకెలను, ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న అంకెలను చెప్పారు. ఆ అంకెలను పోల్చి చూస్తే సమాధానం చెప్పడం కష్టమే. పేదలకు ఉపయోగపడే భూములను అమ్మడం ద్వారా కాకుండా ఈ ఓబులాపురం, ఇతర మైనింగు గనుల ద్వారా అదనపు లాభాలను రాబట్టడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయడం లేదు? పేదలకు సంబంధించిన భూములే కదా వాటిని వదిలేసి అలాంటి

గనులను ఇచ్చి వాటి ద్వారా అదనంగా లాభాలను ఆర్జించే విధంగా వ్యవహరించడం మంచిది అని నాకున్న అభిప్రాయం . అదే విధంగా వెల్ఫేరుకు సంబంధించి ప్రతి పైసా లెక్క కడుతున్నాం , ఇళ్లు, బాటలూ అవీ. కానీ పరిశ్రమల అధిపతులకు ఇస్తున్నటువంటి రాయితీలు , కాంట్రాక్టర్సుకు ఇస్తున్నటువంటి రాయితీలు , అంటే పెద్దలకు సంబంధించిన రాయితీలను మనం ఏ విధంగానూ లెక్క కట్టడం లేదు. నాకున్న అభిప్రాయం మనం పరిశ్రమాధిపతులకు భూములిస్తున్నాం, విద్యుత్తు ఇస్తున్నాం, మౌలిక వసతులను ఇస్తున్నాం . అన్ని రకాల వసతులను ఇస్తున్నాం . వాటిని కూడా లెక్క కట్టి , వారికి మనం ఎంత, ఎన్ని రకాల పెట్టుబడిని ప్రభుత్వం తరపున ఇస్తున్నాము అనే విషయాన్ని కూడా తెలియజేస్తే ్రజలకు అర్థంకావడానికి ఉపయోగపడుతుంది. అలాగే, వెల్ఫేరుకు సంబంధించిన సంఖ్య కూడా రూ. 892 కోట్లు అని చెప్పారు. జనాభా ప్రాతిపదికన చూస్తే ఇది ఏమూలకూ సరిపోదు. సహజంగా పట్టణాలలో భవనాలను కడితే దానికి ఒక దిష్టి బొమ్మను కడతారు. అంటే దృష్టి భవనం మీద పడకుండా, దిష్టి బొమ్మ మీద పడాలని. అలాగే సంక్షేమ పథకాలు కూడా పెద్దలకు ఇచ్చినటువంటి రాయితీల దృష్టి అటు పడకుండా , పేద వారి మీద పడటం కోసం ఈ పథకాలు అమలు చేస్తున్నారా అనేవిధంగా ఉంది. మరొక విషయం నల్గొండ జిల్లాలో ఉదయ సముద్రం కోసం రూ. 700 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఈ బడ్జెటులో పావులా పైసలు దానికి కూడా పెట్టలేదు. ఆ విషయంలో కూడా నేను నిరసన తెలియజేస్తున్నాను.

అవినీతికి సంబంధించిన విషయాలు, వాటి లోపాలను సవరించే విధంగా , చాలా రకాల అవినీతి ఇతరత్రా ఆరోపణలు వచ్చాయి. కాని లోపాలుంటే వాటిని సవరించుకుంటామనే మాట కూడా తమరి ద్వారా రాలేదు. ం అది కూడా బాధ కలిగించే విషయం . ఇంకొక విషయం ఏమంటే అడ్మినిస్ట్రేషన్ మాత్రం చాలా లోపంగా ఉంది. సమన్వయం లేదు. చాలా రకాల లోపాలున్నాయి కాబట్టి ఈ విషయంలో కూడా నేను నిరశన తెలియజేస్తున్నాను. తమరు చెప్పిన దానిలో ఈ అంశం రాలేదు. కాబట్టి నేను నిరశన తెలియజేస్తూ, వాకౌట్ చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, రోశయ్య గారు విద్యను గురించి చర్చకు వచ్చిన తర్వాత సమాధానం వస్తుందన్నారు. కాబట్టి నేను విద్యను గురించి మాట్లాడటం లేదు. అది 3 వ తేదీ అన్నారు. కాబట్టి , నేను జనరల్‌గా రెండు ప్రశ్నలు వేస్తున్నాను. ఇప్పుడు అలోపతి వైద్యం మీద బాగా భ్రమలున్నాయి. సర్జరీ తప్ప ఇతర విషయాలలో దేశీయ వైద్యంలో దానికి దీటైన వైద్యం కూడా ఉంది. కానీ హోమియోపతిని గురించి గాని, ఆయుర్వేదాన్ని గురించి గాని , కేరళ ఇతం రాష్ట్రాలతో మనం వైద్యం చేయించుకోవడం తప్ప , మన రాష్ట్రంలో ప్రాచుర్యం రావడం లేదు. యోగా కూడా బాగా ప్రాచుర్యం వచ్చింది. అటువంటి హోమియోపతి, ఆయుర్వేదం వంటి దేశీయ వైద్యాన్ని, యోగాని బాగా విస్తృతం చేయడానికి ఏమైనా డబ్బులు కేటాయించి ఏర్పాటు చేస్తారా? బెంగాల్‌లో హోమియోపతీ ప్రతి గ్రామంలో కూడా ప్రాచుర్యం పొందింది.

లోకల్ బాడీస్ మేము వెళ్లినప్పుడు సివరేజ్‌కి సంబంధించిన డబ్బులు సక్రమంగా ఇవ్వడం లేదని, అందువల్ల ఆ జిల్లాలలో మేం పని చేయడం లేదని అంటున్నారు. మీరు పోయిన సారి ఇచ్చామన్నారు. పంచాయతీరాజ్ వారు మాకు తెలియదు అంటున్నారు. కాబట్టి ఇప్పుడైనా సరే

ఎవరి వాటా వారికి, పంచాయత్ రాజ్ వాటా, మండలానికి, గ్రామానికి సంబంధించిన వాటా ఎవరికి సంబంధించిన సివరేజ్ వాటా వారికి ఇస్తారా అని అడుగుతున్నాను.

ము.2.20

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సీవరేజ్‌కి సంబధించి, మాకు వచ్చే మొత్తాన్ని ఆయా డిపార్ట్‌మెంట్స్‌కి ఎవరికైతే ఇవ్వాలో, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి ఇవ్వాలి, ఆ పర్సెంటేజ్ లెక్కగట్టి ఇస్తాము. పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కి ఇవ్వాలి, ఇస్తాము. ఇది మేము రిలీజ్ చేసిన తరువాత బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ వచ్చిన తరువాత, ఆ కన్సరన్ డిపార్టుమెంట్ డిజ్‌బర్స్‌మెంట్‌లో ఏదైన డిలేస్ ఉంటే వాటిని మాడిపార్ట్‌మెంట్ వైపునుంచి మా సెక్రట్రీసు ఆ డిపార్ట్‌మెంట్‌కు, మీ దగ్గర డిలే లేకుండా చూడండని చెప్పగలుగుతాము. మేము డైరెక్ట్‌గా ఏ పంచాయితీకి ఆ పంచాయితీకి ఇవ్వాలంటే సాధ్యమయ్యేది కాదు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా మునిసిపాలిటీస్‌కి ఇవ్వాలంటే సాధ్యమయ్యేది కాదు. ఇవన్నీ వేల సంఖ్యలో ఉన్నటువంటి పంచాయితీలు. రెండవది, గౌరవ సభ్యులు మరో మాట అడిగారు హోమియే పతి గురించి. మనకు ఆయుష్ అనే ఒక డిపార్ట్‌మెంట్ ఉంది. ఆయుష్ ఏమిటంటే, దేశీయ వైద్యానికి ప్రాధాన్యతనిచ్చే విభాగమంతా కూడా కలిపి. దానిలో ఆయుర్వేదం వుంది, హోమియోపతి వుంది, న్యాచిరోపతి వుంది, యున్యాని వున్నది, వీటన్నింటిని కలిపింది ఆయుష్ అంటారు. ఒకప్పుడు ఈ దేశీయ వైద్యానికి చాలా ప్రాముఖ్యత వుండేది. ఈ మధ్యలో మస్కబారిన మాట నిజం. మనకున్నటువంటి, నేచర్ క్యూర్ హాస్పటల్స్ భారతదేశంలో most standard గా ఉండేటువంటి రోజులున్నాయి. దేశంలో ఎన్నో రాష్ట్రాలనుండి వచ్చి ఇక్కడ చికిత్స చేయించుకున్న వాళ్లు ఉన్నారు. కాని, మన కర్మ అనండి, దురదృష్టం అనండి. కొంతకాలం క్రితం అది మస్కపడిపోయి, తలుపులు తీసేసి, మనుషులు లేకుండా, ఏమిటో అన్నట్లు వున్నది. మేము వచ్చినతరువాత మళ్లా పునరుద్ధరించేందుకు ఈ నాలుగేళ్లుగా విశ్వ ప్రయత్నం చేస్తున్నాం. ఒకటి నేచురోపతి హాస్పటల్స్‌ని మళ్లా మెడర్నైజ్ చేసి, స్టాఫ్‌ను అడిషనల్‌గా రిక్రూట్ చేసుకునేదానికి పర్మిషన్ ఇచ్చి. దానికి కావలసిన ఫండ్స్ ఇచ్చి, దానికి న్యూ లైఫ్ ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాం. హోమియోపతి, ఆయుర్వేద ఈ రెండు కూడా డిస్పెన్సరీసు ఇదివరకు ఊరులో ఎక్కడెక్కడో వుండేవి, చాలామందికి ప్రభుత్వ హోమియోపతి డిస్పెన్సరీ ఎక్కడున్నది కూడా తెలియదు. ఒకసారి చాలా కాలం క్రితం నేను నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌వరకు కారులో వచ్చాను. అప్పుడు కూడా నేను మెడికల్ అండ్ హెల్త్ చూస్తూవుండేవాడిని. అది దాదాపు 1992 అనుకుంటాను. 14 డిస్పెన్సరీస్‌కి వెళ్లాను. 11 డిస్పెన్సరీస్‌లో డాక్టర్ లేడు. 3 చోట్ల మాత్రం ఉన్నారు. నేను ఆ డిస్పెన్సరీస్‌కి వెళ్లి కూర్చొని, నేను మంత్రినని చెప్పకుండా బాబు మీ డాక్టర్‌గారు ఎక్కడుంటారు, ఎప్పుడు వస్తారు అని అడిగితే. మామూలుగా ఆయన హైదరాబాద్‌లో ఉంటారని ఒకరు, ఆయన సంగారెడ్డిలో ఉంటారని ఒకరూ ఇట్లాచెప్పి. మామూలుగా 1వ తారీకున వచ్చి మాజీతం మాకిచ్చి, వారి జీతం తీసుకుపోతారండి, అన్నారు. చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నరోజులవి. నేను ఇక్కడికి వచ్చి, ఆ డిపార్ట్‌మెంట్ వాళ్లను పిలిచి కేకలు వేసి ఇది ఏమి పద్ధతి అంటే, మాకు ఇన్స్‌పెక్షన్‌కి స్టాఫ్ లేదండి, కార్లు లేవండి, మేము ఇక్కడనుండి వెళ్లాలంటే కష్టమని అన్నారు. ఏమైనా కూడా దీనికి రామిరెడ్డిగారు చెప్పినట్లుగ ఒకనాడు ఈ దేశంలో భారతీయ వైద్యానికి చాలా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. ఆ ప్రాముఖ్యతను పునరుద్ధరించే కృషిలో భారత ప్రధానిగా పి.వి.నరసింహారావుగారు ఉన్న రోజుల్లో. మనకి అడవులలో ఉన్నటువంటి అపారమైన విలువకలిగిన ఓషధాలున్నాయి. వాటిమీద దేశీయ స్థాయిలో అంతర్జాతీయ

స్థాయిలో సమావేశాలు జరిపి ప్రత్యేకమైన ఇంట్రస్ట్ తీసుకొని రాష్ట్రాలకు డబ్బిచ్చి. మీరు ఓషధ మొక్కల్ని పెంచండి , వాటిని ఉపయోగించుకొండని చెప్పడం జరిగింది. ఈ అలోపతి వైద్యం మీద విశ్వాసం ఉండి వెళితే, వేలు లక్షలు తప్పా, తక్కువ ఉండదు. వెళ్లేటప్పుడు మధ్యతరగతి కుటుంబీకుడిగా వెళ్లినా వైద్యం చేపించుకొని బయటకువచ్చేటప్పుడు వైట్ కార్డు కోసం రావాల్సిందే. లోపలి నుండి బయటకు రావడానికే బి.పి.యస్ ఫ్యామిలీ అయిపోతాడు. కొన్ని సందర్భాలలో మనిషిపోయిన తరువాత కూడా, మనకు బి.పి.యల్ కార్డు దొరుకుతుంది. అందువల్ల దేశీయ వైద్యం పట్ల ప్రజలలో విశ్వాసం కలిగేటట్లు ప్రయత్నం చేస్తున్నాం. హోమియోపతి ఓల్డ్ యం.ఎల్.ఏ క్వాటర్స్‌లో హోమియోపతి డిస్పెన్సరీ ఉందని మనవాళ్లకు ఎంతమందికి తెలుసు. రామిరెడ్డిగారికి ఒక్కళ్లకి తెలుసు ఆయనకు నమ్మకం ఉంది కాబట్టి. జనరల్‌గా ఏవైద్యమైనాసరే రోగికి విశ్వాసం ఉండాలి. విశ్వాసం లేకపోతే ఆ వైద్యం పెద్దగా పనిచేయదు. అందువల్ల మనం కృషిచేస్తున్నాం, కేంద్రప్రభుత్వం పట్టుదలగా వుంది. మనం కూడా ఆయుష్ డిపార్ట్‌మెంట్‌ని స్ట్రెంతెన్ చేసేదానికి, నేను ఫైనాన్స్ చూస్తు కూడా నంబర్ ఆఫ్ పోస్ట్స్ వారడిగినవన్నీ ఇవ్వలేకపోయినా, కొన్ని పోస్టులకి శాంక్షన్ ఇచ్చాము. వాళ్లు రిక్రూట్‌మెంట్ చేస్తున్నారు. కనుక మీరు చెప్పినటువంటి మాటకు నూటికి నూరుశాతం ఏకీభవిస్తూ, హోమియోపతి లాగా ఇంత తక్కువగా, చౌకగా దొరికే వైద్యం ఇంకొకటి లేదు. కాని, డోస్‌ప్రాపర్‌గా కుదిరితే, prescription బ్రంహాండంగా పనిచేస్తుంది. దాని ఎఫెక్ట్‌బాగా ఉంటుంది. అయితే, అది వాడేటువంటి మనిషికి నమ్మకం ఉండాలి. నమ్మకం లేకపోతే, కష్టం. అందువల్ల, మీరు అన్నమాట కరెక్ట్ మళ్లా మన దేశంలో దేశీయ వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చేవిధంగా మనమందరం చేతనైనంత కృషి చేద్దాం.

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, ఇళ్ల నిర్మాణానికి సంబంధించి, మొదటి దశలో మిగిలిపోయినవి. రెండవ దశలో శంక్షనైనవి, మూడవ దశలో లక్ష్యంగా పెట్టుకున్నవి దాదాపు 64 లక్షలు ఉన్నాయి. కాని కేటాయించినవి మాత్రం 5850 కోట్లు మాత్రమే కేటాయించారు. దీనికి ఇంకా నిధులు పెంచాల్సిన అవసరం వుంది. అలాగే, ఎన్.ఆర్.ఐ.జికి సంబంధించి, 80 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని ఒక లక్ష్యంగా పెట్టుకున్నాం. కాని, మన ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపించింది రు.3 వేల కోట్లు అవసరం అవుతాయని. ఇది గనుక పెంచుకుంటే దాదాపు రూ.6,400 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టడానికి, అందులో 90 శాతం వారు భరించడానికి వీలవుతుంది. అలాగే, ఈ రోజు భూ భారతి అనేది చాలా అవసరం. ఎందుకంటే, రైతుకు రైతుకు మధ్య తగవు. రెవెన్యూ శాఖకు ఫారెస్ట్‌కి మధ్య తగవులున్నాయి. ఈ భూభారతిని మరింత విస్తృతపరచి చేయాల్సిన అవసరం వుంది. దాని ద్వారా మన ప్రభుత్వ భూములన్నీ మనకు దక్కుతాయి. పేదవాళ్లకు ఇళ్లస్థాలలు ఇవ్వవచ్చు, సాగుభూములివ్వవచ్చు. అలాగే చివరిగా ఒక రెక్వెస్ట్. విజయవాడలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రతిపాదన వుంది. దానిని దయతో ఆర్థికమంత్రిగారు పరిశీలించి, ఎందుకంటే అన్ని రాజకీయపార్టీలు, ఆ ప్రాంత ప్రజలు విజయవాడలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పెట్టాలని కోరుతున్నారు. అలాగే ఈ పెన్షలకు సంబంధించి ప్రస్తుతం 48 లక్షల ఇస్తున్నారు. రేపు రెండవ దశలో మళ్లీ 24 లక్షలు ఇస్తామని చెపుతున్నారు. మీరు కేటాయించిన 14 వందల కోట్ల ఎటూ చాలవు. దాదాపు 2 వేల కోట్లు దానికి అవసరం అవుతాయి. దీనికి సంబంధించి చర్యతీసుకోవాలని కోరుతున్నాను. ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్వాసితుల సమస్య అనేది, మానవతా దృక్పథంతో వారియొక్క సమస్యలు పరిష్కరించాలి. ఆ ప్రాంతంలో ప్రాజెక్టులన్నీ వాటిపై వచ్చినటువంటి అభియోగాలను,

ఫిర్యాదులను సవరించుకొని. అవినీతిగాని ఏదైనా సరె సవరించుకొని, ఆ ప్రాజెక్టుల నిర్మాణం సక్రమంగా సాగేటట్లు చేయాలని కోరుతున్నాను. అలాగే రైతుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూన్నాను. అలాగే నోడల్ ఏజన్సీకి సంబంధించి దానికి అపెక్స్ బోడీ వేశారు, దాంటో శాసనసభ్యులతో వేశారు. కాని, ఇందులోభాగంగా వున్న మన శాసన మండలి సభ్యులను కూడా ఆ అపెక్స్ బోడీలో వేసి దానిని సంపూర్ణంగా ప్రజాస్వామ్య పద్ధతిలో దానిని నడిచేటట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, నేను ప్రసంగం ఏమి చేయడంలేదు. ఇన్‌కం ట్యాక్స్ పెట్టినప్పుడు దాంట్లో 3 శాతం ఎడ్యుకేషన్ సెస్ ఉంది. ఇది ఎన్నివేల కోట్ల ఆదాయం వస్తుంది. కేంద్రం ఎంత తీసుకుంటుంది, మనకెంత ఇస్తున్నారు. దానిని ఇప్పుడు దీంట్లో ఇంక్లూడ్ చేశారా? ఎందుకంటే, గతములో ముఖ్యమంత్రిగారు కూడా ఒక ప్రకటన చేశారు. ఆ సెస్ ద్వారా వచ్చే మొత్తం త్రూ సర్వశిక్షా అభియాన్ ద్వారా మధ్యహ్న భోజనానికి ఖర్చు పెడతామని చెప్పడం జరిగింది. ఆ నేపథ్యంలోనే 10 క్లాస్ వరకు ఇంప్లిమెంట్ చేస్తామనే చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు. అందుకు చాలా సంతోషించాల్సిన అవసరం వుంది. డ్రాప్ అవుట్స్ అరికట్టేదాంట్లో ఇది మంచి చర్యే, కాని ఎంత అమౌంట్ సెస్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వస్తోంది 3 శాతం, దాంట్లో మన రాష్ట్ర వాటా ఎంత? అది ఇప్పుడు ఆదాయంలో దానిని చూపించారా?

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, కేంద్రం నుంచి వచ్చే ఆదాయాన్ని ఎస్టిమేట్ వేసి చెప్పాను. స్పెసిఫిక్‌గా ఏ పద్దు క్రింద ఎంత వస్తుందనే వివరాలు నా దగ్గర లేవు. ఓవరాల్‌గా మన రాష్ట్రానికి, సెంట్రల్ నుంచి డిస్‌బర్స్ చేసే అమౌంట్‌లో ఎక్సైజ్ డ్యూటీ నుంచి కానివ్వండి, ఇన్‌కంట్ ట్యాక్స్ నుండి కానివ్వండి, ఇతరత్రా గ్రాంట్సు కానివ్వండి టోటల్ అమౌంట్ ఇంత రావచ్చని అంచానాయే అది, అది వేశాం. అందువల్ల స్పెసిఫిక్ గా, ఇది రూ.12,597 కోట్లు మనకు వస్తోందని అని చెప్పాను. ఇవి అన్నింటిలో కూడా డిఫరెంట్ విభాగాలు ఉండవచ్చు. అయితే మనం ఖర్చు పెట్టేదానికి, మనవైపు నుంచి మనం ప్రొవిజన్ పెడతాము. రెండవ మాట, విల్సన్ గారు ఒక మాట చెప్పారు. ఎన్.ఆర్.ఐ.జి.పిలో రు.3 వేల కోట్లే పెట్టారని. మనము మామూలుగా ఇదివరలో మన పెర్ఫార్మెన్స్ చూసుకొని, ఎన్.ఆర్.ఐ.జి.పిని ఏ మేరకు వాడుకున్నామే చూచి. అంచనా వేసి మనం రియలిస్టిక్‌గా అప్రోచ్ కావాలి, గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియాను. There is no bar, నా మాట వినండి. మనం పెట్టేటువంటి, 10 శాతం క్రితం మనం చూపిస్తాం. బడ్జెట్‌లో ఉన్నది ఒక అంచనా, హౌసింగ్‌కి ఇది చాలదు. ఇంకా కొన్ని వేలు కావాలన్నారు, త్రూ, మనకు ఈ సంవత్సరం ఉన్నటువంటి ఆదాయంతో ఇది, అంచనా ఇది. దీనిలో, ఎక్కడ అవసరం ఉంటుందో అక్కడ పెంచుకుంటూ, ఎక్కడ ఖర్చుని కొంచెం అవసరాన్ని బట్టి కుదించుకోవలసి వస్తుందో, కుదిస్తుంది.

మ.2.30

బడ్జెట్ అనేది ఇది వేదాంతం కాదు, వేదం కాదు, ఒక ఎస్టిమేటు. ఆదాయం ఎస్టిమేటే, ఎక్స్‌పెండీచర్ కూడా ప్రపోజ్ చేసే ఎక్స్‌పెండీచర్. మనం సర్దుబాటు చేసుకునేదానికి మరలా శాసన సభ ముందుకు వచ్చి రీ అప్రాప్రియేషన్ ఒక హెడ్ క్రింద ఇచ్చి, ఒక హెడ్ క్రింద మరొక హెడ్‌ను తీసుకువెళ్లి సర్దుకోవడానికి ఆస్కారం ఉంటుంది . తర్వాత బడ్జెట్‌లో భూభారతి దానికి డబ్బు ప్రొవైడ్

చేశాం . భూభారతి క్రింద మీరన్నటువంటి ప్రోగ్రాంను ఇంకా ఎఫెక్టివ్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తాం. నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను బడ్జెట్‌లో ఉండేటటువంటి ఫిగరు చాలదు అనే మాట అనిపిస్తుంది, కాని మన రిక్వైర్‌మెంట్స్ ఎక్కువగా ఉన్నాయి, ఉన్నటువంటి ఆదాయం అది, ఆ ఉన్నటువంటి ఆదాయాన్ని how best we can make use of it and get the results. అయితే సర్దుబాటుకు కూడా అవకాశం ఉంది అన్న మాట దయచేసి గుర్తు పెట్టుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. విజయవాడ హస్పటల్‌ను డెఫినెట్‌గా సూపర్ స్పెషాలిటీ హస్పటల్‌గా డెవలప్ చేయడానికి ఈ సంవత్సరం నిర్ణయం తీసుకున్నాం, బడ్జెట్‌లో కూడా కొంత ప్రొవిజన్ పెట్టాం .

MR. CHAIRMAN : The House is adjourned to meet again at 10.00 A.M on 3rd March, 2008.

(The House then adjourned at 2-31P.M to meet again at 10.00 A.M on Monday, the 3rd March, 2008.)